epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-5-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 96 పేజీలు: 12 వెల: 6.50

: fb.com/vaartha Digital


## సమర 'సిందూర'ం..






'సిందూర్'కు హనుమంతుడే స్ఫూర్తి 2లో

రక్షణమంత్రి రాజ్‌నాథ్




## ఆ 9 టార్గెట్లు ఇవే..

**ముజఫరాబాద్, మే 7:** పహల్గామ్ దాడి జరిగి సరిగ్గా 15 రోజులు గడిచిన తర్వాత భారతదేశం ప్రతీకారం తీర్చుకుంది. నేడు తెల్లవారు జామున 1:44 గంటల ప్రాంతంలో భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్, ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. బహావల్‌పూర్‌లోని మసూద్ అజార్ రహస్య స్థావరంసహా తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారతదేశం బాంబు దాడి చేసింది. ఈ క్షిపణి దాడిలో ఇంటర్‌సర్వీసెస్ ఇంటెలిజెన్స్ మద్దతు ఉన్న లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి భారత వ్యతిరేక ఉగ్రవాద >>2

**పహల్గాంలో 26 మందిని బలిగొన్న ఘటనకు 2 వారాల్లోనే దీటైన జవాబిచ్చింది భారత్. అర్ధరాత్రి దాయాది దేశంలోని ఉగ్ర స్థావరాలపై అత్యాధునిక క్షిపణులతో జరిపిన దాడిలో 100 మంది పైగా ఉగ్రవాదులు హతమైనట్లు సమాచారం. ఆడబిడ్డ సిందూరాన్ని చెరిపేసిన ముష్కరులను అరగంట వ్యవధిలో 'ఆపరేషన్ సిందూర్' పేరుతో అంతమొందించడం అపూర్వమే అని చెప్పాలి.**

# ఉగ్రమూకలపై అగ్నివర్షం



### పాక్‌లోని స్థావరాలపై విరుచుకుపడిన భారత్

- అర్ధరాత్రి 23 నిముషాలు సాగిన 'ఆపరేషన్ సిందూర్'
- మొత్తం 9 ఉగ్ర క్యాంపులు ఏకకాలంలో ధ్వంసం
- క్షిపణులు, బాంబులు, ఆత్మాహుతి డ్రోన్లతో సర్జికల్ స్ట్రైక్
- భారీ సంఖ్యలో ఉగ్రవాదులు హతం
- పహల్గాం ఘటనకు జవాబిచ్చిన భారత్ సైనికులు

## 100 మంది ఉగ్రవాదులు హతం

### ఎమర్జెన్సీ ప్రకటించిన పాక్



**ఇస్లామాబాద్, మే 7:** ఆపరేషన్ సింధూర్‌పేరుతో పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలపై భారత్‌ఆర్మీ ఎయిర్ ఫోర్స్ నేవీలు సంయుక్తంగా మెరుపు దాడులు చేసింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటూ పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేశాయి. బహావల్‌పూర్, కోట్లీ, ముజఫరాబాద్‌పై క్షిపణి దాడులు జరిగాయి. ఈ దాడుల్లో సుమారు 100 మంది ఉగ్రవాదులు మృతి చెందినట్లు సమాచారం. మరికొంతమంది తీవ్రంగా గాయపడినట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో ఏం చేయాలో తెలియని పరిస్థితిలో పాకిస్తాన్ ఎమర్జెనీ ప్రకటించింది.ఎమర్జెన్సీలో ఏమేమి చేయాలో కార్యక్రమాలను చేపడుతోంది. కొద్ది సేపటి క్రితమే ఎమర్జెన్సీని ప్రకటించింది. అలాగే సరిహద్దు ప్రాంతాల్లో భారత్ సైనికులపై పాక్ సేనలు తిరగబడుతున్నాయి. ఈ ఘటనలో ఇరువైపులా ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం. రాత్రి జరిగిన ఆపరేషన్ సింధూర్‌కు ప్రతీకారంగా పాకిస్తాన్ ఇప్పుడు స్పందిస్తోంది. సరిహద్దులో ఉద్రిక్తత నెలకొంది. కాగా భారత్ సేనలు పాకిస్తాన్‌లోని 9 ఉగ్రవాద శిబిరాల్లో దాడులు చేసి వాటిని ధ్వంసం చేశారు. అయితే పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదులను పాక్ ప్రభుత్వం వేరే శిబిరాలకు తరలించింది. మదర్సాలలో పెట్టారు. దీంతో పాకిస్తాన్ ప్రభుత్వం తమ మదర్సాలు, మసీదులు, ప్రార్థనా మందిలపై భారత్ దాడి చేసిందని పాకిస్తాన్ ప్రజలను రెచ్చగొడుతూ.. అక్కడ జరిగిన నష్టాన్ని ప్రపంచం ముందుకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తోంది. మెడికల్ ఎమర్జెన్సీని కూడా ప్రకటించింది. ఆపరేషన్ సింధూర్ పేరుతో >>2



ఆపరేషన్ సిందూర్ వివరాలను బుధవారం న్యూఢిల్లీలో మీడియాకి వెల్లడిస్తున్న భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ చిత్రంలో కల్నల్ సోఫియా ఖురేషి, ఐఎఎఫ్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్

**న్యూఢిల్లీ, మే 7:** పహల్గాంలో భారత మహిళల సింధూరాన్ని చెరిపేసిన ముష్కరులను అంతంచేసి భారత్ తన ఆయుధ సత్తాను ప్రపంచానికి చాటిచెప్పింది. కేవలం 25 నిమిషాల్లోనే 24 అత్యాధునిక క్షిపణులను ప్రయోగించి పొరుగుదేశం, శత్రుదేశం అయినా సాధారణ పౌరులకు ఏమాత్రం నష్టంలేని విధంగా భారత్ తన ఆపరేషన్ సింధూర్ ముగించింది. రాత్రి పొద్దుపోయాక 1.05 నిమిషాలకు ఒక్కసారిగా జరిగిన ఈప్రయోగాల్లో మొత్తం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయి. లెక్కలు చెప్పేందుకు సైతం పాక్ వణుకుతున్న వేళ సుమారు 100 మందికిపైగా ఉగ్రవాదులు ఈ దాడిలో హతం అయ్యారు. ఆడబిడ్డ సింధూరాన్ని చెరిపేసిన ముష్కరులకు మహిళా శక్తి ఎలాంటిదో భారత త్రివిధ దళాలు సంయుక్తకార్యాచరణలో చూపించాయి. ప్రధాని మోడీ >>2



## మోడీ అంతుచూస్తాం..

### ప్రతీకారం తీర్చుకుంటాం.. లష్కరే అధినేత మసూద్ అజహార్ బహిరంగ లేఖ

**భావల్పూర్(పాకిస్తాన్), మే 7:** పాక్‌ఆక్రమిత కాశ్మీర్‌తోపాటు పాకిస్థాన్‌లోని పంజాబ్‌ప్రావిన్స్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను ఏకకాలంలో ద్వంసంచేసిన భారత్, పాకిస్తాన్‌కు కంటిమీద కునుకులేకుండాచేసింది. దీనికితోడు లష్కరే అధినేత మౌలానా మసూద్ అజహర్ >>2

## మసూద్ అజహార్ కుటుంబ సభ్యులు హతం 2



బుధవారం విశాఖలో మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక, ఎస్‌డిఆర్‌ఎఫ్., ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది

## ఉగ్రదాడులపై అప్రమత్తం

### విశాఖలో మాక్‌డ్రిల్ పర్యవేక్షించిన కలెక్టర్, అధికారులు

**విశాఖపట్టణం, మే 7, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా అధికార యంత్రాంగం విశాఖపట్టణం నగరంలో బుధవారం పలు చోట్ల సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించింది. అనుకోని రీతిలో ఉగ్రదాడులు జరిగినా, బాంబులు పేలినా, అగ్ని ప్రమాదాలు వాటిల్లినా ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ రక్షణ దళాలు ప్రదర్శనలు ఇచ్చాయి. బుధవారం సాయంత్రం వన్ టౌన్ పరిధిలోని రాణీబొమ్మ సెంటర్, క్వీన్ మేరీ బాలికోన్నత పాఠశాలలో వేర్వేరుగా నిర్వహించిన ఆపరేషన్లలో సివిల్ డిఫెన్స్, అగ్నిమాపక, ఎస్‌డిఆర్‌ఎఫ్., ఎన్‌డిఆర్‌ఎఫ్., పోలీసు, జీవీఎంసీ, రెవెన్యూ, సివిల్ సప్లైస్, వైద్య శాఖ, పలువురు వాలంటీర్లు భాగస్వామ్యమయ్యారు. ముందుగా రాణీబొమ్మ సెంటర్లో రెండు భవనాల్లో ఉగ్రమూకలు పొగ బాంబులతో దాడులు చేయగా స్పందించిన అగ్నిమాపకశాఖ సిబ్బంది మంటలను అదుపు చేశాయి. వెనువెంటనే సంఘటనా స్థలానికి మాస్కులు ధరించి చేరుకున్న ఎన్‌డిఆర్‌ఎఫ్., ఎస్‌డిఆర్‌ఎఫ్. సహాయక సిబ్బంది ప్రమాదంలో చిక్కుకున్న ప్రజలను కాపాడారు. నిచ్చెన సాయంతో కొందరిని కిందకు దించగా, మరికొందరిని భద్రతా సిబ్బంది మెట్ల మార్గంద్వారా కిందకుదించారు. ప్రమాదంలో గాయపడిన వారిని హుటాహుటిన ప్రమాద స్థలానికి సమీపంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక వైద్య శిబిరాలకు తరలించి ప్రథమ చికిత్స అందజేశారు. వన్ టౌన్ పరిధిలోని క్వీన్ >>2

## ప్రతి ఉద్యోగికి సామర్థ్య శిక్షణ

### ముఖ్యమంత్రి చైర్మన్‌గా పి-4 ఫౌండేషన్

### 'ఆపరేషన్ సిందూర్'పై సమీక్ష జరిపిన చంద్రబాబు

**విజయవాడ, మే 7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కెపాసిటీ బిల్డింగ్‌పై దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మారుతున్న పరిస్థితులు,వివిధరంగాల్లో ఆధునీక ఆవిష్కరణలు, సాంకేతికంశాలను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులు నిరంతరం తమ సమర్థతను పెంచుకోవాలన్నారు. గ్రామస్థాయి ఉద్యోగి నుంచి సెక్రటరీ వరకు ప్రతి ఒక్కరికీ కెపాసిటీ బల్డింగ్ కోసం శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో శిక్షణతో సామర్థం పెంచడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని సిఎం స్పష్టంచేశారు. సచివాలయంలో ప్లానింగ్, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షచేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారి నుంచి సెక్రటరీ వరకు., కానిస్టేబుల్ నుంచి డిజిపి వరకు కెపాసిటీ బిల్డింగ్ జరగాలి అన్నారు. నేను కూడా నిత్యం కెపాసిటీ బిల్డింగ్‌పై దృష్టిపెడతానన్నారు.కొత్త విషయాలు నేర్చుకుంటా..టెక్నాలజీ గురించి తెలుసుకుంటా..సాంకేతిక ద్వారా పాలనలో ఎటువంటి మార్పులు తేవచ్చు అనేది




తెలుసుకుంటా. ప్రతి ఉద్యోగి శిక్షణ పొందడం ద్వారా నైపుణ్యాలను పొందవచ్చు. ఇది పాలనలో ఫలితాలకు ఎంతో ఉపయోపడుతుంది. సేవల్లో నాణ్యత పెరుగుతుంది అని సిఎం అన్నారు.

**వచ్చే నెల కల్లా నియోజకవర్గాల విజన్ ప్లాన్**

స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం చేరుకోవడం కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కాగా... నియోజకవర్గాల వారీగా విజన్ ప్లాన్ వచ్చే నెల నాటికి రూపొందించనున్నామని సిఎం తెలిపారు. అలాగే థీమాటిక్ రిపోర్ట్స్ జూన్‌కు, సెక్టోరల్ రోడ్ మ్యాప్ సెప్టెంబర్ >>2

## దేశాన్ని తల ఎత్తుకునేలా చేసిన ప్రధానికి సెల్యూట్

### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా భారత బలగాలకు పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకున్న చర్యలను పవన్ >>2

## ఐఎఎస్ అధికారి శ్రీలక్ష్మికి 'సుప్రీం'లో చుక్కెదురు

### ఓబుళాపురం కంపెనీ కేసు మరో మలుపు

### మళ్లీ విచారణ జరపాలని 'సుప్రీం' ఆదేశం



**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసులో కీలకమలుపు చోటు చేసుకుంది. ఐఎఎస్ ఆఫీసర్ శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా 3 నెలల్లో మరోసారి విచారించాలంటూ దిగువ కోర్టుకు సుప్రీంకోర్టు ఆదేశించింది. హైకోర్టు తీర్పును దేశ సర్వోన్నత న్యాయస్థానం పూర్తిగా పక్కన పెట్టేసింది. మూడు నెలల్లో మరోసారి దీనిపై విచారణ జరపాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించింది. హైకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా మరోసారి విచారణ చేపట్టాలని సుప్రీం స్పష్టం చేసింది. 2022వ సంవత్సరంలో ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మిని తెలంగాణ హైకోర్టు ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేసిన విషయం తెలిసిందే. ఆ డిశ్చార్జ్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు >>2

08-05pg2exHMNWJQE.qxd:08-05pg2exHMNWJQE.qxd 08/05/25 12:18 AM Page 1



# ఉగ్రమూకలపై అగ్ని వర్షం

>> ఉక్కుసంకల్పంముందు ఉగ్రవాదం విచ్ఛిన్నం అయింది. గడచిన తొమ్మిదిరోజులుగా ప్రధాని త్రివిధ దళాధిపతులతోపాటు, రక్షణ,హోం, భద్రతా సలహాదారులతో జరిపిన ఎడతెగని సమావేశాలు కార్యరూపంలోకి వచ్చాయి. కేవలం అర్ధగంట సమయంకూడా పట్టకుండానే తమ మొత్తం ఆపరేషన్ పూర్తిచేసి భారత త్రివిధ దళాలు తమ సత్తాఏంటో కేవలం దాయాదికే కాదు కయ్యానికి కాలు దువ్వుతున్న ఇతర ప్రపంచదేశాలకు కూడా చూపించాయి. నవవధువు హిమాంశు నర్వాల్ సింధూరాన్ని చెరిపేసిన ఉగ్రవాదులను వెంటాడి హతమారుస్తామనిచెప్పినట్లే భారత్ తన శక్తిని చాటిచెప్పింది. అందుకే ఈ దాడులకు 'ఆపరేషన్ సింధూర్' అని ప్రధాని స్వయంగాపేరుపెట్టారు. పేలుడు సమీపించిన ప్రాంతంలో ఉగ్రవాదులు భయంతో పరుగులుతీసారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్, పంజాబ్‌ప్రావిన్స్‌ల్లో ఉన్న ఉగ్రస్థావరాలను ఏకకాలంలో ధ్వంసంచేసాయి. కేవలం ఉగ్రాదుల స్థావరాలు, ఉగ్రవాదులే లక్ష్యంగా జరిగిన ఈ దాడుల్లో జైషేముహ్మద్, లష్కరే తాయిబా, హిజ్‌బుల్ ముజాహిదీన్ వంటి సంస్థల స్థావరాలన్నీ కుప్పకూలిపోయాయి. పివోకేలోని ముజఫరాబాద్, కోట్లి, బహవల్పూర్, రావల్‌కోట; చక్స్వారీ, బీంబర్, నీలం వ్యాలీ, జీలం చక్వాలలోని ఉగ్రవాద కాంప్లెక్స్‌లపైనే ఈ దాడులునిర్వహించింది. భారత కాశ్మీర్‌ప్రాంతంలోకి చొరబాట్లను ప్రోత్సహించేందుకు రవాణా లాజిస్టిక్స్ పాయింట్లుగా ముజఫరాబాద్, భీంబర్‌లను గుర్తించిన భద్రతా దళాలు ఆపరేషన్ సింధూర్‌లో ధ్వంసంచేసాయి. శిక్షణా శిబిరాలు, గోదాములు, శిక్షణ ఇచ్చే వేదికలు, మొత్తం కూల్చివేసాయి. అయితే పాకిస్థాన్ సైనిక స్థావరాలు టార్గెట్ చేయగలిగే సత్తా ఉన్నా కూడా భారత్ వాటిజోలికి వెళ్లకుండా కేవలం ఉగ్రసంస్థలనే టార్గెట్‌గా ఎంచుకుంది. గుల్పూర్ ఉగ్రక్యాంప్ అంతర్జాతీయ సరిహద్దుకు 30 కిలోమీటర్లదూరంలో ఉంది. లష్కరేతాయిబాకు చెందినదని తేల్చారు. ఇక్కడినుంచే రాజౌరి పూంచ్‌ప్రాంతాల్లోకి చొరబడుతున్నట్లు తేలింది. ఈస్థావరంలోనే 2023, 2024 పూంచ్‌దాడుల్లో పాల్గొన్న ఉగ్రవాదులు శిక్షణపొందారని కూడా భారత్ గుర్తించింది. దాడిచేసిన తొమ్మిది కేంద్రాలు కూడా ఉగ్రవాదులకు స్వర్గధామాలుగా ఉన్నాయి. మర్కజ్ సుభాన్ అల్లాహ్ కేంద్రం భావల్‌పూర్‌లో జైషేముహ్మద్ కేంద్ర కార్యాలయం, మర్కజ్ తైబా మురిడ్కే లష్కరే తాయిబాకు స్థావరం కాగా సర్జాల్, తెహ్రా కలాన్ జైషేముహ్మద్‌కు కేంద్రంగా ఉంది. హిజ్‌బుల్ ముజాహిదీన్ సంస్థ మెహమూనా జోయా సియాల్కోట్ కేంద్రంగా పనిచేస్తోంది. అలాగే లష్కరేకకు మస్జిద్ అహ్లా హదిత్ బామాలా, కోట్లిలోని మస్జిద్ అబ్బాస్‌జైషేముహమ్మద్, అక్కడే ఉన్న మస్కర్ రహీల్ షహీద్ హిజ్‌బుల్ ముజాహిదీన్‌లు పనిచేస్తున్నాయి. ఇక పీవోకేలోని ముజఫరాబాద్‌లో లష్కరేకు భారీ ఉగ్రశిక్షణా కేంద్రంఉంది. షావైయి నల్లా శిబిరంగా పేరుపొందింది. అక్కడే జైషే సంస్థకు కూడా సైద్‌నా బిలాల్ శిబిరం కూడా నడుస్తోందనిభారత్ నిర్దిష్టమైన నివేదికలు అధ్యయనంచేసిన తర్వాతనే దాడులుచేసి సమూలంగా మట్టుబెట్టింది. ప్రధానిమోడీ ఈ ఆపరేషన్ పూర్తయ్యేంతవరకూ నిరంతరం పర్యవేక్షణచేసారు. మరోపక్క రక్షణ మంత్రి రాజ్‌నాథ్,హోంమంత్రి అమిత్‌షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌ధోభాల్‌లు సైతం దాడుల అనంతర పరిణామాలను నిత్యం పర్యవేక్షిస్తూ రాష్ట్రాలను అప్రమత్తంచేసారు. ఓపక్క నిత్యం సమీక్షలు నిర్వహిస్తూ తెల్లవారితే యుద్ధసమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్‌డ్రిల్స్‌ను దేశంలోని 244 జిల్లాల్లో నిర్వహించే క్రమంలో ఈ దాడులు జరిగాయి. గడచిన పదిరోజులుగా భయపడుతూనే ఉన్న పాకిస్థాన్‌కు అంతుచిక్కని విధంగా దాడులు నిర్వహించి భారత్ తన సింధూర శక్తిని నిరూపించింది. దాడుల వివరాలను విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీతోపాటు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, లెఫ్టినెంట్ కల్నల్ సోఫియా ఖురేషిలు సమగ్రంగా వివరించారు. దాడుల వివరాలను కూడా విడియోలు, చిత్రాలతో సరిహద్దుకుఎంతెంతదూరంలోఉన్నాయో వివరించారు.




భారత సైన్యం జరిపిన 'ఆపరేషన్ సిందూర్' పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ధ్వంసమైన ఉగ్రవాదుల స్థావరాలు

## ఆ 9 టార్గెట్లు ఇవే..

>> సంస్థల స్థావరాలన్నీ ధ్వంసమయ్యాయని సమాచారం. ఈ ఉగ్రవాద సంస్థలకు చెందిన అనేక శిక్షణ శిబిరాలు (మర్కజ్) లాంచ్ ప్యాడ్‌లు ప్రస్తుతం పాక్ సైనిక స్థావరాలకు సమీపంలో నడుస్తున్నాయి. భారతదేశంకు వ్యతిరేకంగా ఉగ్రవాద నెట్‌వర్క్‌ను నడుపుతున్న 9 స్థావరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని నిఘా వర్గాలు నిర్ధారించాయి.

**మర్కజ్ సుభాన్ అల్లా, బహవల్పూర్:** ఈ ఉగ్రవాద స్థావరం 2015 నుండి చురుకుగా ఉంది. ఇది జైష్‌ఎమొహమ్మద్ ప్రధాన కార్యాలయం అని కూడా చెబుతారు. ఈ రహస్య స్థావరం 2019 పుల్వామా దాడితో సహా జెఎం ఉగ్రవాద ప్రణాళికలతో ముడిపడి ఉంది. జెఎం చీఫ్ మౌలానా మసూద్ అజార్, ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమ్మార్, మసూద్ అజార్ కుటుంబ సభ్యులు మర్కజ్‌లో నివసించారు. ఇక్కడి నుండే మసూద్ అజార్ భారతదేశ వ్యతిరేకంగా ప్రచారాలు చేస్తూ, యువత ఇస్లామిక్ జిహాద్‌లో చేరాలని ప్రసంగాలు చేసేవాడు. మర్కజ్ సుభాన్ అల్లాహ్ వద్ద తన కార్యకర్తలకు జెఎం క్రమం తప్పకుండా ఆయుధాలు, శారీరక, మతపరమైన శిక్షణను అందించింది.

**మర్కజ్ తైబా, మురిడ్కే:** 2000లో స్థాపించబడిన మర్కజ్ తైబా, పాకిస్తాన్‌లోని పంజాబ్‌లోని నంగల్ సహదాన్ మురిడ్కేలో ఉన్న అల్లా మేటర్, ఎల్‌ఇటి అతిపెద్ద శిక్షణా కేంద్రం. దీనిలో ఆయుధాలు, శారీరక శిక్షణా సౌకర్యాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం 1000 మంది విద్యార్థులు ఈ మర్కజ్‌లో చేరుతారని తెలుస్తోంది. ప్రతి సంవత్సరం లష్కర్ కోసం ఉగ్రవాద సంస్థలను సిద్ధం చేస్తుంది. మర్కజ్ తైబా కాంప్లెక్స్ లోపల మసీదు, అతిథి గృహం నిర్మాణానికి ఒసామా బిన్ లాడెన్ రూ. 10 మిలియన్ డాలర్లు ఆర్థిక సహాయం చేశాడు.

**సర్జల్ /తెహ్రా కలాన్:** పాకిస్తాన్‌లోని పంజాబ్‌లో నరోవాల్ జిల్లాలోని షకర్‌గఢ్ తహసీల్‌లో ఉన్న ఈ స్థావరం, జమ్మూ కాశ్మీర్‌లోకి ఉగ్రవాదుల చొరబాటుకు జైష్‌ఎమొహమ్మద్ (జెఎం) ప్రధాన కేంద్రం. జెఎం ఉగ్రవాదులు మహ్మద్ అద్నాన్ అలీ అలియాస్ డాక్టర్, కాషిఫ్ జాన్ ఆ ప్రదేశాన్ని క్రమం తప్పకుండా సందర్శించేవారు.

**మహ్మూనా జోయా సెంటర్, సియాల్‌కోట్:** హిజ్బుల్ ముజాహిదీన్ మహ్మూనా జోయా ఉగ్రవాద స్థావరం భుట్ట కోట్లి ప్రభుత్వ కేంద్రంలో ఉంది. దీనిని హిజ్బుల్ ముజాహిదీన్ క్యాడర్లను జమ్మూ ప్రాంతంలోకి చొరబడటానికి ఉపయోగిస్తారు.

**మర్కజ్ అహ్లే హదీత్ బర్నాలా:** బర్నాలా నగర శివార్లలో కోటే జమీల్ రోడ్డులో ఉన్న భీంబర్, జమ్మూ కాశ్మీర్‌లోని ఎల్‌ఇటి ప్రధాన శిక్షణ కేంద్రం. పూంచ్ రాజౌరి రియాసి సెక్టార్లకు ఎల్ఇటి ఉగ్రవాదులను ఆయుధాలను పంపడానికి ఉపయోగించేవారు.

**మర్కజ్ అబ్బాస్, కోట్లి:** ఇది పాకిస్తాన్‌లోని కోట్లిలో ఉన్న జెఇఎం ముఖ్యమైన ఉగ్రవాద స్థావరం. జేఈఎం టాప్ కమాండర్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్ సన్నిహితుడు హఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్ ఖారీ జర్రార్ ఈ మర్కజ్‌కి నాయకత్వం వహిస్తున్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడులకు ప్రణాళికలు వేయడంలో, అమలు చేయడంలో ఖారీ జర్రార్ ప్రత్యక్షంగా పాల్గొన్నాడు.

**మస్కర్ రహీల్ షాహిద్, కోట్లి:** ఇది హిజ్బుల్ ముజాహిదీన్ పురాతన శిక్షణ కేంద్రం. ఇది దాదాపు 150-200 మంది హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తుంది.

**షావై నల్లా క్యాంప్, ముజఫరాబాద్:** ఆక్రమిత కశ్మీర్‌లోని చెలబంది వంతెన సమీపంలో ఉన్న ఈ ఉగ్రవాద స్థావరం లష్కర్ అత్యంత ముఖ్యమైన శిబిరాలలో ఒకటి. అజ్మల్ కసబ్ సహా 26/11 ముంబైలో దాడి చేసిన ఉగ్రవాదులు ఈ శిబిరంలోనే ఉగ్రవాద శిక్షణ పొందారు. ఈ శిబిరం ఎల్ఇటి కార్యకర్తల నియామకం, నమోదు, శిక్షణ కోసం ఉపయోగిస్తారు. ఇది 2000ల సంవత్సరం నుండి నడుస్తోంది.

**మర్కజ్ సయ్యద్నా బిలాల్:** ముజఫరాబాద్‌లోని ఎర్రకోట ఎదురుగా ఉన్న ఇది ఆక్రమిత కాశ్మీర్‌లోని జైష్ ప్రధాన కేంద్రం. ఈ స్థావరాన్ని ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్‌లోకి ప్రవేశించేముందు వారికి రవాణాశిబిరంగా ఉపయోగిస్తారు. భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళం నిర్వహించాయి. అదే సమయంలో ప్రధాని మోడీ ఆపరేషన్ సిందూర్‌ను నిరంతరం పర్యవేక్షించారు. ఈ దాడిలో 9 ఉగ్రవాద స్థావరాలు పూర్తిగా నాశనం అయ్యాయని సమాచారం

## ఉగ్రవాదులు హతం

>> ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కలిసి మెరుపు దాడులు చేశాయి. ఈ దాడుల్లో సుమారు 100 మంది కిపైగా ఉగ్రవాదులు హతమైనట్లు సమాచారం. భారత్ దాడితో పాకిస్థాన్‌లో అలజడి రేగింది. లాహోర్, సియాల్ కోట్ ఎయిర్ పోర్టులను మూసివేసింది. ఇస్లామాబాద్, రావల్పిండిలో మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించింది. పాక్ అధికారులు వైద్య సిబ్బందికి సెలవులు రద్దు చేసి.. వెంటనే విధుల్లో చేరాలని ఆదేశాలు జారీ చేశారు. పాకిస్థాన్ లోని ప్రధానఎయిర్ పోర్టుల్లోనూ ఎమర్జెన్సీ ప్రకటించారు.

## మసూద్ అజహార్ కుటుంబసభ్యులు హతం

**ఇస్లామాబాద్, మే 7:** భారత్ చేపట్టిన దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబసభ్యులు హతమయ్యారు. 10 మంది కుటుంబసభ్యులు, మరో నలుగురు అనుచరులు మరణించినట్లు మసూద్ అజార్ వెల్లడించాడు. భారత్ దాడుల్లో మసూద్ అజార్ అక్క, బావ, మేనల్లుడు, అతని భార్యతో పాటు మరో ఐదుగురు మరణించినట్లు చెప్పాడు. జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం బహావల్‌పూర్‌లోని జామియా మస్జిద్ సుబాన్ అల్లాహ్ ప్రాంతంలో జరిగిన దాడిలో మరణించినట్లు తెలిపాడు. భారత్ చేపట్టిన దాడుల్లో జైషే ప్రధాన కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహావల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్ అల్లాహ్‌పై భారత సైన్యం దాడి చేసింది. దీన్ని జైషే మహ్మద్‌కు ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా గుర్తిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలకు ఇక్కడే ప్రణాళిక రచించారు. దీనినే మసూద్ తన ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జేషే నెంబర్2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మోలానా అమర్ ఇతరుల కుటుంబ సభ్యులు కూడా ఇక్కడే ఉంటున్నట్లు తెలుస్తోంది. సుమారు 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు సమాచారం.

## అంతుచూస్తాం..

>> కుటుంబంలోని సుమారు 14 మంది చనిపోయారు. వారిలో సోదరి, బావ, మేనల్లుడు వంటి వారితో మొత్తం 10 మంది ఉండగా మరో నలుగురు సహాయకులు కూడా మృతిచెందారని స్వయంగా మసూద్‌ప్రకటించాడు. ఈ క్రమంలోనే ఆతడు విషంకక్కుతూ లేఖ విడుదల చేసాడు. అందులో తానుకూడా చనిపోయి ఉంటే బాగుండేదని మసూద్ అజర్‌ప్రస్తావించాడు. ప్రధాని మోడీ కాశ్మీర్ అంశంలో అన్ని నియమ నిబంధనలు ఉల్లంఘించారని ఆక్రోశించాడు. భారత్‌పై తప్పక ప్రతీకారం తీర్చుకుంటామని తీవ్రస్థాయిలోహెచ్చరికలు చేసాడు. ప్రధానిమోడీ పైనా, భారత్‌పైనా ప్రతీకారం తీర్చుకుంటావంటూ లేఖలో హెచ్చరించాడు. భారత్‌పై ఇక ఎంతమాత్రం జాలిచూపించ బోమని బీరాలు పలికాడు.

## ఉగ్రదాడులపై అప్రమత్తం

>> మేరీ బాలికోన్నత పాఠశాలలో ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ప్రత్యేకంగా మాక్ డ్రిల్ నిర్వహించాయి. ఉగ్రమూకల దాడుల నేపథ్యంలో తరగతి గదుల్లో చిక్కుకున్న విద్యార్థులను, ఉపాధ్యాయులను ఎలా రక్షించాలో, వారు ఎలా వ్యవహరించాలో ప్రదర్శనలు ఇస్తూ అప్రమత్తం చేశాయి. అలారం మోగినప్పుడు ఏ విధంగా స్పందించాలో.. సేఫ్ జోన్ కు ఎలా చేరుకోవాలో తెలిపాయి. రోప్ ల సాయంతో భవనాలపై నుంచి కిందకు ఎలా దిగాలో చేసి చూపించాయి. ఈ క్రమంలో ఎస్.డి.ఆర్.ఎఫ్. ప్రత్యేక వాహనంలో ఉండే పరికరాల వినియోగం, వాటితో ప్రమాదంనుంచి ఎలా తప్పించుకోవచ్చో ఎస్‌డిఆర్‌ఎఫ్. అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్‌డిఆర్‌ఎఫ్ ఐజీ రాజకుమారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ ప్రక్రియను దగ్గరుంచి పర్యవేక్షించారు.

## 'ఆపరేషన్ సిందూర్'కు హనుమంతుడే స్ఫూర్తి

### రక్షణమంత్రి రాజ్‌నాథ్

**న్యూఢిల్లీ, మే 7:** ఆపరేషన్ సిందూర్‌లో లంకా దహనం చేసిన హనుమంతుడే తమకు ఆదర్శమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్(పీవోకే)లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినందుకు భారత సైన్యాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్ఒ) మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన ఆపరేషన్ సిందూర్‌కు ఆర్మీకి పూర్తి స్వేచ్ఛనిచ్చిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో భారత సాయుధ దళాలు అందరినీ గర్వపడేలా చేశాయని రక్షణ మంత్రి అన్నారు. నిన్న రాత్రి భారత సాయుధ దళాలు తమ శౌర్యం, ధైర్యాన్ని ప్రదర్శించి కొత్త చరిత్రను సృష్టించాయన్నారు. భారత సాయుధ దళాలు కచ్చితత్వం, అప్రమత్తతతో వ్యవహరించాయని నిర్దేశించిన లక్ష్యాలను సరైన సమయంలో కచ్చితత్వంతో నాశనం చేశాయన్నారు. అంతేకాకుండా, సైన్యం మానవత్వంతో వ్యవహరించిందని, పౌరులకు ఎలాంటి నష్టం జరగకుండా చూసుకోవడంలో భారత సాయుధ దళాలు జాగ్రత్తలు తీసుకున్నాయన్నార. యావత్ దేశం తరపున సైనికులు, అధికారులను అభినందిస్తున్నట్లు చెప్పారు. సాయుధ దళాలకు మద్దతు ఇచ్చినందుకు ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అశోక వనానికి వెళ్ళేటప్పుడు హనుమంతుడు అనుసరించిన సూత్రాన్ని ఈ దాడిలో తాము అనుసరించినట్లు రాజ్‌నాథ్ చెప్పారు. తమ అమాయక ప్రజలను చంపిన వారిని మాత్రమే తాము లక్ష్యంగా చేసుకున్నట్లు రక్షణ మంత్రి అన్నారు. తన గడ్డపై జరిగిన దాడికి ప్రతిస్పందించే హక్కును భారత్‌కు ఉందని రాజ్‌నాథ్ చెప్పారు. ఈసారి కూడా, మునుపటిలాగే తగిన సమాధానం భారత్ ఇచ్చినట్లు వివరించారు. మౌలిక వసతులకు ప్రాధాన్యత సరిహద్దుల్లో మౌలికవసతులు మెరుగు పరిచేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

## ప్రధాని, సైన్యానికి అండగా నిలుద్దాం!

### -మంత్రి నారా లోకేష్



**సత్యవేడు, మే 7 ప్రభాతవార్త:** ఈరోజు మనందరం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాం, అయితే మనవద్ద నమో (నరేంద్ర మోడీ) మిసైల్ ఉంది. ప్రధాని మోడీ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు, భారత సైనికులు పాకిస్థాన్ పైకి వెళ్లి స్ట్రయిక్స్ చేస్తున్నారు, ఉగ్రవాదులపై ఆపరేషన్ సింధూర్ పేరిట యుద్ధం ప్రకటించారు, రాష్ట్రమంతా ప్రధాన మంత్రి, భారత సైన్యానికి అండగా నిలబడాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా సత్యవేడులో ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... మనందరం తొలుత భారతీయులం, మనకోసం సరిహద్దుల్లో యుద్ధం చేస్తున్న సైనికులకు సంఘీభావం తెలపాలని అన్నారు. పాదయాత్రలో మీ అందరికీ హామీ ఇచ్చా, సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తా, పనిచేసే వారిని ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చాను, ఎప్పుడు మీ ప్రాంతానికి వచ్చినా మిమ్మల్నే ముందుగా కలుస్తానని చెప్పా. ఇచ్చిన మాట ప్రకారమే ఈరోజు ఉత్తమ కార్యకర్తలను కలిశాను. కార్యకర్తలు పార్టీ నాయకుల చుట్టూ కాదు, ప్రజల చుట్టూ తిరగాలి. మన పార్టీ కేడర్‌లో ఉన్న మరో జబ్బు పేరు అలక. ఇది మనపార్టీ, పార్టీలో సంస్కరణల కోసం జగన్ కంటే ఎక్కువగా నేను పార్టీలో పోరాడా. ఇది మనపార్టీ, సమస్యలు ఏవైనా ఉంటే మనం మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి. నిర్ణయాలు తీసుకునే క్రమంలో కొన్నిసార్లు సమయం పట్టవచ్చు కానీ, కార్యకర్తల మనోభీష్టానికి వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకోంఅన్నారు.

## ప్రతి ఉద్యోగికి సామర్థ్య శిక్షణ

>> నాటికి రూపొందుతాయని అధికారులు వివరించారు. కీలక పాలసీలైన జీరో పావర్టీ పీ4, పాపులేషన్ మేనేజ్మెంట్ అంశాలను విజన్‌లో పొందుపరుస్తారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు నెలకొల్పేందుకు 143 నియోజకవర్గాల్లో స్థలాలు గుర్తించారు. జీరోపావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రంలో 15,315 బంగారు కుటుంబాలను 1,118 మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా 25 మందితో కూడిన జనరల్ బాడీ... దీనికి అనుబంధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఎంపవర్డ్ టీమ్స్‌తో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు జనాభా నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ తీసుకురానుందని సిఎం తెలిపారు., జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకు ఇప్పటికే ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంది. మహిళా ఉద్యోగులకు ఇద్దరు పిల్లల వరకు ఇచ్చే ప్రసూతి సెలవుల పరిమితిని ఎత్తివేసింది. అలాగే ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలున్నా స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా మినహాయింపు ఇచ్చింది. జనాభా పెరుగుదలకు ఉన్న అవకాశాలు, అడ్డంకులపై ప్రత్యేకంగా సర్వే నిర్వహించి... వాటి ఆధారంగా పాలసీ తీసుకురానుంది.

## ప్రధానికి సెల్యూట్

>> కల్యాణ్ ప్రశంసించారు. పాకిస్తాన్‌పై ప్రధాని మోడీ చర్యలు అభినందనీయమని పవన్ కల్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా చేసినందుకు ప్రధానికి పవన్ కల్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా ప్రధాని మోడీ చేశారని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ఆనందంగా ఉందంటూ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు. కాశ్మీర్ అనేది దేశంలో భాగం.1990 లో కాశ్మీర్ పండిట్ లను చంపారు. అంత్యక్రియలను చేయడానికి వచ్చిన వారిని చంపారు.సరైన సమయంలో ఆర్మీ సరైన నిర్ణయం తీసుకుందన్నారు.

## టిటిడి, పర్యాటకశాఖల మధ్య భూ బదలాయింపు

### తిరుపతి అర్బన్‌లో 35 ఎకరాలు భూ కేటాయింపు

### ప్రైవేట్ సంస్థలకు భూకేటాయింపులు ఉండవు

### టిటిడి బోర్డు అత్యవసర సమావేశంలో కీలక నిర్ణయం

**తిరుమల, మే 7ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ఏడుకొండలను కాపాడుకోవడంలో భాగంగా కొండక్రిందిభాగంలో ఎక్కడా ఎవరికీ స్థలాలు కేటాయింపులు చేయబోమని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు స్పష్టం చేశారు. ఈ విషయంగా ఇప్పటికే సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. గత బోర్డులో తిరుపతి అలిపిరి ప్రాంతంలో రాష్ట్రపర్యాటక శాఖకు కేటాయించిన స్థలాలను రద్దుచేసి, వాటిని టిటిడి తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా పరస్పరం భూ బదలాయింపుల్లో తిరుపతి అర్బన్ పరిధిలో 35ఎకరాలు భూములను పర్యాటకశాఖకు కేటాయించేందుకు టిటిడి బోర్డు ఆమోదించింది. ఇందుకు అవసరమైన ప్రక్రియ వేగవంతం చేయాలని ఛైర్మన్ అధికారులను ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఏడుకొండల క్రింద,పరిసరాల్లో ప్రైవేటు సంస్థలకు టిటిడి భూ కేటాయింపులు ఉండకూడదని తీర్మానం చేశారు. బుధవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. ప్రపంచప్రఖ్యాత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రతను కాపాడేందుకు టిటిడి బోర్డు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. తదనుగుణంగా ఏడుకొండలకు ఆనుకుని ఉన్న భూములను ప్రైవేటు వ్యక్తులకు కేటాయించ రాదని నిర్ణయం తీసుకున్నట్లు ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. ఇప్పటికే తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలో సర్వేనంబర్ 604లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థకు (ఎపిటిఎ) చెందిన 24.68ఎకరాల భూమిని టిటిడికి బదలాయించాలని గతంలో బోర్డు నిర్ణయం తీసుకుంది. ఆస్థలానికి బదులుగా తిరుపతి అర్బన్‌లో సర్వేనంబర్ 588ఏ లో ఉన్న టిటిడికి చెందిన 24.68ఎకరాల స్థలాన్ని పర్యాటక సంస్థకు బదలాయింపులకు బోర్డు ఆమోదం తెలిపింది. అలాగే తిరుపతి రూరల్‌లోని సర్వేనంబర్ 604లో పర్యాటకసంస్థకు చెందిన మరో 10.32 ఎకరాల స్థలాన్ని టిటిడికి బదలాయించడం, దానికి బదులుగా తిరుపతి అర్బన్‌లో సర్వేనంబర్ 588ఏ లో టిటిడికి చెందిన 10.32 ఎకరాల స్థలాన్ని పర్యాటకసంస్థకు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

## వారం - వర్జ్యం

తేది : 08-05-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
ఏకాదశి మ.12.31
ఉత్తరఫల్గుణి రా.9.07
వర్జ్యం ఉ.6.35 - ఉ.8.23
దు.మ.3.04-3.55
శుభసమయం: ఉ..5.15-5.55
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. వాహనాలు, గృహం కొనుగోలు చేస్తారు.

**వృషభం :** వ్యాపారాలలో ఒడిదుడుకులు తొలుగుతాయి. ఉద్యోగాలలో హోదాలు, పదోన్నతులు పొందుతారు.

**మిథునం:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**కర్కాటకం :** సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**సింహం:** ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**కన్య :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకొంటారు. ఆరోగ్యం పట్ల జాగత్త అవసరం.

**తుల :** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో కొంత సామాన్యంగా ఉంటాయి. వస్తులాభం.

**వృశ్చికం:** ఉద్యోగాలలో సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. కొత్త మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మకరం:** కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వాహన సౌఖ్యం.

**కుంభం:** వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో ప్రోత్సాహం లభిస్తుంది. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం:** పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వాహన యోగం. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 'సుప్రీం'లో చుక్కెదురు

>> నిర్ణయాన్ని తాజాగా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అనంతపురం జిల్లా ఓబుళాపురం మైనింగ్ కేసులో మంగళవారం హైదరాబాద్ లోని సిబిఐ కోర్టు తుది తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులకు సిబిఐ కోర్టు శిక్ష విధించింది. ప్రధాన నిందితులైన గాలి జనార్ధనరెడ్డితో పాటు బివి శ్రీనివాసరెడ్డి, విడి రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన విడి రాజగోపాల్‌కు అవినీతి నిరోధక చట్టం కింద అదనంగా మరో 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది.

నిందితులు జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 6 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని కోర్టు పేర్కొంది. ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్‌కు 2 లక్షల రూపాయల జరిమానా విధించింది. వేర్వేరు సెక్షన్ల కింద వేర్వేరుగా ఏడు సంవత్సరాలు శిక్షలు పడినప్పటికీ ఏకకాలంలో వీటిని అనుభవించాలని తీర్పులో తెలిపింది. ఇప్పటికే జైలులో అనుభవించిన శిక్ష సమయాన్ని మినహాయింపునిచ్చింది. ఇది ఇలా ఉండగా ఇదే కేసులో 2004-09 మధ్య గనులశాఖ మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా తేల్చుతూ కోర్టు తీర్పు ఇచ్చింది. సబితతో పాటు విశ్రాంత ఐఎఎస్ కృపానందంను నిర్దోషిగా సిబిఐ కోర్టు తేల్చింది. కేసు విచారణ దశలోనే ఏ5గా ఉన్న లింగారెడ్డి మృతి చెందారు. అదేవిధంగా ఏ6గా ఉన్న శ్రీలక్ష్మిని 2022లో తెలంగాణ హైకోర్టు ఈ కేసునుంచి డిశ్చార్జి చేసింది. తాజాగా డిశ్చార్జ్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ, మరోసారి విచారణ జరపాలంటూ దిగువ కోర్టుకు ఆదేశించింది.

## రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బుధవారం పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి.మరో వైపు పలు ప్రాంతాల్లో సగటు ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల వరకు నమోదయ్యాయి.భిన్న వాతావరణ పరిస్థితుల్లో గురువారం రాష్ట్రంలో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు 40-50కిమీ వేగంతో ఈదురుగాలులు.. వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. మరోవైపు రేపు గరిష్ట ఉష్ణోగ్రతలు $40-42^0$ మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందని, ..శుక్రవారం నుంచి ఉష్ణోగ్రతల తీవ్రత పెరిగే అవకాశం.. ఉందని తెలిపారు. శుక్రవారం15 మండలాల్లో తీవ్ర వడగాలులు, 28 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. బుధవారం సాయంత్రం 6 గంటల నాటికి అంబేద్కర్ కోనసీమ జిల్లా మధ్యకొంపలులో 86మిమీ, రామచంద్రపురంలో 73.5మిమీ, కొత్తపేటలో 64.5మిమీ, శ్రీకాకుళం జిల్లా నివగాంలో 52మిమీ, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 48.7మిమీ, కాకినాడ జిల్లా పెద్దాపురంలో 44 మిమీ, తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరంలో 42.5మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు. బుధవారం వైఎస్సార్ జిల్లా సింహాద్రిపురంలో 40.7 ది, నంద్యాల జిల్లా గుల్లదుర్తి, కర్నూలు జిల్లా నేమకల్లులో 40.6 ది, పల్నాడు జిల్లా కాకానిలో 40.2 ది చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. ఈదురుగాలులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు.

## శ్రీహరికోట తీరప్రాంతం చుట్టూ రక్షణ కవచం

**శ్రీహరికోట (తడ), మే 7 ప్రభాతవార్త :** ఇండియా, పాకిస్థాన్ మధ్య యుద్ధమేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటకు రక్షణ పెంచారు. ఇందుకు సంబంధించి తిరుపతి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, సిఐఎస్‌ఎఫ్ అధికారులతో సమావేశమయ్యారు. మరోవైపు షార్ తీరప్రాంత రక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. సముద్ర తీరంలో నిఘా పెంచి కాపు కాస్తున్నారు. షార్ లోపలికి అపరిచిత వ్యక్తులు ప్రవేశించకుండా నిఘా పెంచారు. ఇదిలావుంటే ఈ నెల 18న శ్రీహరికోట నుంచి కీలకమైన రీశాట్ ఉపగ్రహం ప్రయోగానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కారణంగా కూడా శ్రీహరికోటలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

## కృష్ణాజిల్లాలోని సముద్ర తీరంలో హై అలర్ట్

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లాలోని సముద్ర తీరంలో హై అలర్ట్ చేస్తూ కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.పాక్ భారత్ మధ్య పరస్పర దాడుల నేపథ్యంలో కేంద్రం హై అలర్ట్ ప్రకటించింది. సముద్ర మార్గం గుండా ఉగ్రవాదులు జిల్లాలోకి రాకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జిల్లాలో 110 కిలో మీటర్ల సముద్ర తీరం ఉంది. జిల్లా పరిధిలో మూడు మెరైన్ పోలీస్ స్టేషన్లు. పాలకాయతిప్ప (కోడూరు మండలం), గిలకలదిండి (మచిలీపట్నం), ఒర్లగొందితిప్ప (కృత్తివెన్ను మండలం) మెరైన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 150 మంది సిబ్బంది ఉన్నారు. ప్రతి సముద్ర తీర గ్రామంలో మెరైన్ పోలీసులతో పాటు రెండు డ్రోన్ కెమెరాలతో పహారా కాస్తున్నారు. తీర గ్రామాల ప్రజలను మెరైన్ పోలీసులు అప్రమత్తం చేస్తున్నారు. మచిలీపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వినియోగంలో లేని మెరైన్ బోట్లును సంసిద్ధం చేస్తున్నారు.

VJA 08-05Pg3exHMNWJQETCLP.qxd:08-05Pg3exHMNWJQETCLP.qxd 08/05/25 1:24 AM Page 1



# వైద్య విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్



## ఎపిఎంసి ఛైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ పట్టాలతో వైద్య వృత్తిలో ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ వైద్య మండలిదగ్గుమాటి శ్రీహరిరావు అన్నారు. మూడు దశాబ్ధాలుగా వైద్య వృత్తిలో సేవలు అందిస్తున్నాను. అందుకు ప్రతిగా ప్రభుత్వం నాకు ఏపీఎంసీ ఛైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైద్యఆరోగ్య శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ లకు ఈ సందర్భంగా ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు కృతజ్ఞతలు తెలిపారు. ఏపీఎంసీ ఛైర్మన్ గా డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు బుధవారం డాక్టర్ ఎన్టీయార్ వైద్య విశ్వ విద్యాలయం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు మాట్లాడుతూ వైద్యులకు, రోగులకు మధ్య వారధిలా పనిచేస్తానని, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళతానని తెలిపారు. రెగ్యూలేటరీ అథారిటీగా మెడికల్ కౌన్సిల్ ఉంటుందన్నారు. హ్యూమన్ రైట్స్, మహిళా కమిషన్ దృష్టికి వచ్చిన సమస్యలపై తక్షణమే స్పందిస్తామని హామి ఇచ్చారు. వారు ఫిర్యాదు చేసిన వారిపై ముందుగా హెచ్చరికలు చేస్తామని, అయినా తీరుమార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు విదేశాల్లో వైద్య విద్యనభ్యసించిన వారు మన రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు.

అయితే ఇతర రాష్ట్రాల్లో కొన్ని వెసులుబాట్లు కల్పించారని, మన రాష్ట్రంలో కూడా ఆ మేరకు నిర్ణయం తీసుకోవాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. అలాగే 70 సంవత్సరాలు దాటిన వైద్యులకు క్రెడిట్ అవర్స్ లో సడలింపులు ఉండేలా నిబంధనలు సడలించనున్నామన్నారు.

రిజిస్ట్రేషన్లు ఇకపై ఆన్ లైన్ విధానంలో స్లాట్ బుకింగ్ పద్దతిలో కొనసాగించనున్నామన్నారు.

# ఉగ్రవాదాన్ని నిరంతరం క్రియాశీలకంగా ఎదుర్కోవాలి



# అల్లూరి మనకు ఆదర్శం

## అల్లూరి చిత్రపటానికి సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ సమగ్రతను దెబ్బకొట్టాలనుకునే ఉగ్రవాదాన్ని నిరంతరం క్రియాశీలకంగా ఎదుర్కోవాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు.మన జాతి ఆత్మగౌరవం దెబ్బతిన్నప్పుడు ఎంతటి త్యాగానికైనా ఉప క్రమించాలన్నారు.స్వాతంత్ర్యం కోసం,మన్యం జనం మాన ప్రాణాల పరిరక్షణకు అమరజీవి అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగం మరువలేనిదన్నారు.బుధవారం తన వ్యక్తిగత కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపూలమాల వేసి నివాళులర్పించారు.దేశం కంటే ఎదీ ముఖ్యం కాదన్నారు.దేశ సమగ్రత భద్రతకు మనం అంతా సంఘటితంగా నిలవాలన్నారు.భారత్ అన్ని విధాలుగా అఖండ శక్తిగా అవతరించిందన్నారు.ఈ శక్తి ఎదుర్కోవడం ఎవ్వరి వలన కాదన్నారు.పాకిస్తాన్ మన సహనానికి పరీక్షపెట్టిందన్నారు.ప్రధాని నరేంద్రమోడీ ఆలోచనకు అనుగుణంగా ఆపరేషన్ సింధూర విజయవంతం కావడం హర్షణీయమన్నారు.దేశ సమగ్రత పరిరక్షణలో ప్రధానికి తామంతా అండగా ఉంటామన్నారు.

## అల్లూరి సీతారామరాజు పోరాట చరిత్రను భావి తరాలకు తెలియచెప్పాలి :పవన్ కల్యాణ్

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట చరిత్రను భావి తరాలకు తెలియచెప్పాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.ఆ మేరకు ఆయన తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు.మన చుట్టూ ఉన్న సమాజంలో నిరుపేదలు, అణగారిన వర్గాలు, పీడిత జనంపట్ల ఎంత బాధ్యతగా నిలిచి అండగా ఉండాలో "మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారి జీవితాన్ని గురించి తెలుసుకొంటే అర్థం అవుతుంది. తాను విశ్వసించిన పంథాలో బ్రిటిష్ పాలకులపై సాయుధ పోరాటం చేసిన ఆ వీరుడి వర్ధంతి నేడు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారికి హృదయపూర్వకంగా అంజలి ఘటిస్తున్నాను. మన్యంలోని గిరిజనులలో చైతన్యం నింపి, అన్యాయాలను ఎదిరించే ధైర్యాన్ని ఇచ్చిన యోధుడాయన. నేను మన్యం ప్రాంతంలో పర్యటనలకు వెళ్ళిన ప్రతి సందర్భంలో అల్లూరి సీతారామరాజు గారు గురించి వివరించే పోరాట గాధలు స్ఫురణకు వస్తాయి. మన్యం వీరుడి పోరాట పటిమను, అందుకుగల నేపథ్యాన్ని, ఆ చరిత్రను భావి తరాలకు తెలియయాలన్నారు.

# అకాల వర్షాలకు ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలో భారీ నష్టం

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** అకాల వర్షాలకు ఏపీలో ఎన్టీఆర్,కృష్ణా జిల్లాలు వణికాయి.అనుహ్యంగా మాగాణి,వాణిజ్య,ఉద్యానపంటలు దెబ్బతిన్నాయి.ఈ వానలు ఈ ప్రాంత రైతాంగానికి ఆశనిపాతం లాంటివి.పిడుగులు, భీకర గాలులతో భారీ చెట్లు, విద్యుత్తు స్తంభాలు, రేకుల షెడ్లు, బోర్డులు విరిగిపడ్డాయి. గెలల మీద ఉన్న అరటి, అరకొరగా మిగిలిన మామిడి, కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న, వరి పంటలు నేలపాలయ్యాయి. ఆరబోసుకున్న వరి, మొక్కజొన్న, పసుపు తడసిపోయాయి. ఆయిల్‌పామ్,మామిడి,డ్రాగన్ ఫ్రూట్స్,జామ తోటలు దెబ్బతిన్నాయి.గత రాత్రి వర్షం బీభత్సాన్ని ఎన్టీఆర్,కృష్ణా జిల్లాలు చవి చూసాయి. విజయవాడతో పాటు తిరువూరు, చందర్లపాడు, గంపలగూడెం, ఎ.కొండూరు తదితర మండలాల్లో ఈదురుగాలులు, పిడుగులతో వాన కురిసింది. విద్యుత్ వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పొలాల్లో పిడుగులు పడి చెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. రోడ్లకు అడ్డంగా చెట్లు, విద్యుత్తు స్తంభాలు విరిగిపడడంతో ట్రాఫిక్, విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది. పాకలు, రేకుల షెడ్లలో ఉండే ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడిపారు. ఎ.కొండూరు మండలం గోపాలపురంలో ఈదురుగాలలకు ఇబ్రహీంపట్నంజగదల్పూర్ జాతీయ రహదారిపై భారీ వృక్షం విరిగిపడడంతో ఇరువైపులా వాహనాలు బారులు తీరాయి. చందర్లపాడు మండలం తోటరావులపాడులోని ఓ ఆలయంలో ధ్వజ స్తంభం విరిగిపడింది. ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలం ఈలప్రోలు గ్రామంలోని కొత్తూరు మస్తానరావు పొలాల్లో మంగళవారం రాత్రి పిడుగు పడి ఓ తాటి చెట్టు దగ్ధమైంది. ఆ సమయంలో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. పరిసరాల్లో గడ్డివాములు ఉండటంతో రైతులు ఆందోళన చెందారు. అయితే వాటికి ఎటువంటి మంటలు వ్యాపించకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకొన్నారు. ఈ క్రమంలో మంటలు ఉవ్వెత్తున లేచి పడటాన్ని స్థానికులు తమ చరవాణిల్లో చిత్రీకరించి వైరల్ చేశారు. భారీ గాలులకు ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లచందర్లపాడు, చందర్లపాడుకొడవటికల్లు గ్రామాల మధ్య రహదారిపై భారీ చెట్లు విరిగి పడిపోయాయి. ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం పోలీసుల దృష్టికి వెళ్లటంతో వారు సకాలంలో స్పందించారు. పొక్లెయిన్‌తో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను తొలగించారు,

# న్యాయస్థానం మాట వినకపోతే జైలుకు వెళ్లాలి

- గుంటూరులో పేదల గుడిసెలు కూల్చేసిన కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు
- డిప్యూటీ కలెక్టర్ తాతా మోహనరావుపై ఆగ్రహం

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా గుంటూరు జిల్లా లోని అడవితక్కెళ్ళపాడు గ్రామంలో గుడిసెలు కూల్చివేసిన కేసులో కోర్టు ధిక ్కరణ కేసు ఎదుర్కొంటున్న ప్రస్తుత డిప్యూటీ కలెక్టర్ తాతా మోహనరావుపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కరణ కేసులో హైకోర్టు విధించిన రెండు నెలల జైలు శిక్షకు బదులు స్థాయి తగ్గించుకొని తహసీల్దార్‌గా పనిచేయడానికి అండర్‌టేకింగ్ ఇవ్వాలని ధర్మాసనం చేసిన సూచనకు మొగ్గు చూపకపోవడం పట్ల జస్టిస్ బిఆర్ గవాయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ మోహనరావు దాఖలు చేసిన ఎస్ఎల్‌పీపై నిన్న జస్టిస్ ఏజీ మసీహ్‌తో కలిసి విచారించిన ఆయన...పిటీషనర్ తమ మాట వినకపోతే శిక్షించకుండా వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. తహసీల్దార్ స్థాయిలో పనిచేయడానికి అంగీకరిస్తూ అండర్‌టేకింగ్ లెటర్ సమర్పించాలన్న కోర్టు సూచనను పరిగణనలోకి తీసుకోకపోవడం, కోర్టు ఉత్తర్వుల పట్ల ఆయన వైఖరిని స్పష్టం చేస్తోంది. మేం ఆయన కెరీర్‌ను కాపాడాలనుకున్నాం. ఆయన దాన్ని తిరస్కరిస్తే మేమేం చేయలేం. దీన్ని బట్టి ఇదివరకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు విషయంలో ఆయన ఎలా వ్యవహరించి ఉంటారో స్పష్టమవుతోంది.

అని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు.తమపై ఉదారత చూపాలని పిర్యాది సుప్రీంకోర్టుకు విన్నవించారు.దీనిపై జస్టిస్ గవాయ్ స్పందిస్తూ మీరు 80 మంది పోలీసులను తీసుకెళ్ళి ఇళ్ళను కూల్చినపుడు దేవుడు గుర్తుకురాలేదా? ఇప్పటికైనా మీ పిల్లల గురించి ఆలోచించుకోండి. జైలుకెళ్ళకుండా మిమ్మల్ని రక్షించడానికి ప్రయత్నిస్తున్నాం. ఒకవేళ వెళ్ళాలనుకుంటే వెళ్ళి రెండు నెలలు అక్కడ ఉండండి. అప్పుడు మీ ఉద్యోగం కూడ పోతుంది. మీరు ఒక అడుగు తగ్గి(తహసీల్దార్ పోస్టులో)పనిచేయడానికి సిద్ధమైతే చెప్పండి.

ఇదే మీకిస్తున్న చివరి అవకాశం.ఇందులో శిక్ష నుండి తప్పించుకోలేరు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు గుడిసెల జోలికి వెళ్ళొద్దని హైకోర్టు చెప్పాక కూడ ఇలా చేయడం ఏ మాత్రం సమంజసం కాదు. ఎంతటివారైనా చట్టం కంటే గొప్ప కాదు. హైకోర్టు ఉత్తర్వుల పట్ల ఇలా ధిక్కారపూర్వకంగా వ్యవహరించినందుకు మిమ్మల్ని శిక్షించకుండా వదిలిపెట్టం అని జస్టిస్ గవాయ్ స్పష్టం చేశారు.

# సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులకు నోటిఫికేషన్

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** డిఎంఇ పరిధిలోని ఆసుపత్రుల సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో 128 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులకు వాకిన్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు మెంబర్ సెక్రటరీ సూర్యకఈనెల 16న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓల్డ్ జిజిహెచ్ క్యాంపస్, హనుమాన్ పేట, విజయవాడ డిఎంఇ కార్యాలయంలో వాకిన్ రిక్రూట్మెంట్‌డైరెక్ట్ రిక్రూట్మెంట్ మరియు లేటరల్ ఎంట్రీ ద్వారా పోస్టుల భర్తీ సి.టి సర్జరీలో 13, కార్డియాలజీలో 15, ఎండోక్రినాలజీలో 4, మెడికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజీలో 6, మెడికల్ అంకాలజీలో 15, నియోనేటాలజీలో 1, నెఫ్రాలజీలో 17, న్యూరో సర్జరీలో 19, న్యూరాలజీలో 11, పెడియాట్రిక్ సర్జరీలో 3, ప్లాస్టిక్ సర్జరీలో 3, సర్జికల్ అంకాలజీలో 12, యురాలజీలో 8, వాస్క్యులర్ సర్జరీలో 1 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులకు వాకిన్ రిక్రూట్మెంట్ జరుగుతుంది.

# చంద్రబాబు ఆదేశం.. పిడుగుపాటు బాధితులకు సత్వర సాయం

- యుద్ధప్రాతిపదికన 9 మందికి రూ.4లక్షల చొప్పున విడుదల

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులు,పిడుగుపాటుతో మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే సాయం అందించాలన్న సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టింది. తిరుపతి,శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,ప్రకాశం,బాటప్ల జిల్లాల్లో పిడుగుపాటుతో చనిపోయిన 9 మంఆదికి సంబంధించి వారి కుటుంబాలకు,ఒక్కొక్కరికి రూ.4లక్షల చొప్పున పరిహారాన్ని విపత్తుల నిర్వహణశాఖ మంగళవారం విడుదల చేసింది. వీరిలో ఏడుగురి కుటుంబాలకు వెంటనే చెక్కులు పంపిణీ చేశారు. బాపట్ల జిల్లాలో రెండు కుటుంబాలకు బుధవారం గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి చేతుల మీదుగా అందించనున్నారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు పెట్టుబడి సాయం పంపిణీలో కొంత జాప్యం జరుగనుంది. పంట నష్టం గణనపై తక్షణమే ఆదేశాలు ఇచ్చినా...నిబంధనల ప్రకారం నష్టాన్ని లెక్కించేందుకు కనీసం పది రోజులైనా కావాలని వ్యవసాయశాఖ పేర్కొంటోంది. గతంలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలంటే కనీసం 20 రోజులు పట్టేదని...ఇప్పుడు ఇంకా ముందే పూర్తి చేసామన్నారు.

# ఆపరేషన్ సింధూర హర్షణీయం

- పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ,మే 7,ప్రభాతవార్తప్రతినిధి:** పాక్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో ప్రతి దాడులు చేయడం హర్షణీయమని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. ఇది దేశానికి గర్వకారణమని పేర్కొంటూ.. భారత సైన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. "జై హింద్.. జై భారత్" అంటూ షర్మిలా రెడ్డి 'ఎక్స్" వేదికగా పోస్టు చేశారు.ఈ సమయంలో భారతీయులంతా సంఘటితంగా ఉండాలన్నారు.కలిసి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఇక పోరాటం ఇప్పుడే ప్రారంభమైందంటూ దక్షిణాది నటుడు రజనీకాంత్ ట్వీట్ చేసారు. పాకిస్తాన్‌పై పోరాటం ఇప్పుడే ప్రారంభమైందని లక్ష్యం పూర్తయ్యేవరకూ ఆగదని తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ పేర్కొన్నారు. దేశం మొత్తం మీతోనే ఉందని.. జైహింద్ అంటూ రజనీకాంత్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. అలాగే జై హింద్ కీ సేనా.. భారత్ మాతాకీ జై.. అంటూ రితేశ్ దేశ్‌ముఖ్ ట్వీట్ చేశారు. కాగా న్యాయం జరిగిందని, భారత్ మాతా కీ జై అంటూ సినీ నటి ఖుష్బూ ట్వీట్ చేశారు.

# ఉగ్రవాదం అంతమే అంతిమ లక్ష్యం : మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** అందమైన ప్రదేశాలను చూసి ఆస్వాదిం చేందుకు, ఆహ్లాదమైన వాతావరణంలో గడిపేందుకు వెళ్లిన అమాయకులైన పర్యాట కులను అన్యాయంగా పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్యే "ఆపరేషన్ సిందూర్" అని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.. పహల్గామ్ దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. భారత సాయుధ బలగాలు ఉగ్రవాద శిబిరాలపై మెరుపుదాడి చేసి గట్టి సమాధానమిచ్చాయని, తీవ్రవాదంపై భారత ఉక్కు సంకల్పానికి ఇది ఒక నిదర్శనం అని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి వందనం అని పేర్కొన్నారు. కశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయలో ఉగ్రమూకల విచక్షణ రహిత కాల్పులతో పహల్గాంలో అన్యాయంగా ఎంతో మంది భారతీయ స్త్రీల నుదటన సింధూరం లేకుండా చేసిన బాధిత పర్యాటకుల ఆత్మలకు ఈ దాడితో శాంతి చేకూరు తుందని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ దాడి పర్యాటకులపై కాదు, భారత్ పై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు..

# ఆపరేషన్ సిందూర్ పై తప్పుడు ప్రచారం జరకుండా చూడాలి

## అధికారుల సమావేశంలో సిఎం చంద్రబాబు

విజ... ...ఆపరేషన్ సిందూర్ అనంతర సివిల్ డిఫెన్స్ కార్యాచరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. సమీక్షకు సిఎస్, డీజీపీలతో పాటు టూరిజం, ఎండోమెంట్, డిజాస్టర్ మేనేజ్మెంట్, హెల్త్, ఆర్ అండ్ బి తో పాటు పలు శాఖల అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రైల్వే, ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, సిఐఎస్ఎఫ్ అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. "ఆపరేషన్ సిందూర్" నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా తీసుకుంటున్న భద్రతా చర్యలు, సన్నద్ధతపైనా... అలాగే మాక్ డ్రిల్స్ నిర్వహణ, ప్రస్తుత పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించడంపైనా చర్చించారు. ఊహించని ఘటనలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలను అప్రమత్తం చేయడం వంటి అంశాలపై మాట్లాడారు. ఈ సమీక్షలో ఆయా విభాగాలు తమ సన్నద్ధతను సమావేశంలో వివరించాయి. అనంతరం సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... "ఆపరేషన్ సిందూర్" నేపథ్యంలో అన్ని స్థాయిల్లో అధికారులు, సంస్థలు సిద్ధంగా ఉండాలి. కేంద్రం సైతం రాష్ట్ర ప్రభుత్వాల సన్నద్ధతపై పలు సూచనలు చేసింది. వాటిని పూర్తిగా అమలు చేయాలి. ఇలాంటి సమయంలో అన్ని శాఖలు అత్యంత సమన్వయంతో పనిచేయాలి. ప్రజలు ఆందోళన చెందకుండా చూడాల్సిన అవసరం ఉంది. ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇలాంటి సమయంలో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా చూడాలి. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే... అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

# ఎక్స్ సర్వీస్‌మెన్‌ల భూమిని నిషేధిత భూముల జాబితాలో కొనసాగించడం సబబు కాదు

# హైకోర్టు కీలక తీర్పు

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు ప్రభుత్వం ఇచ్చే అసైన్‌మెంట్ భూమిపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.వారికి కేటాయించిన ఎక్స్ సర్వీస్‌మెన్ క్రయ విక్రయాలు చేసేందుకు రూల్స్ అనుమతిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం ఆ భూమిని నిషేధిత భూముల జాబితా (22ఏ)లో కొనసాగించడం సబబు కాదని హైకోర్టు తీర్పు చెప్పింది.తీర్పు వివరాలు బుధవారం న్యాయవాదుల సమాచార పత్రం ద్వారా అందుబాటులోకి వచ్చాయి. నిషేధిత భూముల జాబితా నుంచి తన భూమిని తొలగించాలన్న పిటిషనర్ అభ్యర్థనను తిరుపతి జిల్లా కలెక్టర్ తిరస్కరించడాన్ని ఆక్షేపించింది. కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను రద్దు చేసింది. పిటిషనర్ భూమిని నిషేధిత భూముల జాబితా నుంచి తక్షణమే తొలగించాలంటూ జస్టిస్ తూటా చంద్ర ధనశేఖర్ తీర్పు వెలువరించారు. ఎక్స్ సర్వీసెమెన్ కోటా కింద అసైన్మెంట్ కింద ఇచ్చిన భూమిని పదేళ్ల తర్వాత అమ్మేందుకు 1993లో జిఓ 1117 జారీ చేసిందని తెలిపారు. పిటిషనర్‌కు సంబంధించిన వ్యవహారంలో తహశీల్దార్ రిపోర్టు, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ సర్క్యులర్‌ను కలెక్టర్ పట్టించుకోలేదని తప్పుపట్టారు. దేశం కోసం సేవలు అందించిన మాజీ సైనికులకు పదేళ్ల తర్వాత భూమిని అమ్ముకునే హక్కు ఉందన్నారు. తమ్మిశెట్టి బోదయ్య మద్రాసు రెజిమెంట్లో 15 ఏళ్లు పనిచేశారు. 1994లో అప్పటి నెల్లూరు జిల్లా, దొరవారిసత్రం మండలం, పూలతోట గ్రామంలో 3.5 ఎకరాల భూమిని ఎక్స్ సర్వీస్‌మెన్ కోటా కింద బోదయ్యకు ఇచ్చారు.


भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वी मंज़िल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम्.टी. मानेसर, गुडगाँव,
हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

सत्यमेव जयते

Government of India
Ministry of Corporate Affairs
Centre for Processing Accelerated Corporate Exit (C-PACE)
IICA Building, 7th Floor,
Plot P-6,7,8, Sector-5, IMT Manesar,
Gurgaon, Haryana - 122050.
Email: roc.cpace@mca.gov.in

FORM No. STK –6
PUBLIC NOTICE
[*Pursuant to sub-section (2) and sub-section (4) of section 248 of the Companies Act, 2013 and rule 7 of the Companies (Removal of Names of Companies from the Register of Companies) Rules, 2016*]

Public Notice:ROC/C-PACE/STK-2/248(2)/2024-25/298 Date: -29/04/2025

Reference:
In the matter of striking off or removal of names of (15) companies in the state of **Andhra Pradesh** under section 248 of the Companies Act, 2013 in respect of:

| S No. | Work Item | CIN | Company Name |
|---|---|---|---|
| 1 | AB2689284 | U01110AP2017PTC105404 | VENKATESWARA NURSERY PRIVATE LIMITED |
| 2 | AB3070679 | U72900AP2022PTC123621 | PLEXUS INFOBIZ PRIVATE LIMITED |
| 3 | AB3112486 | U72900AP2021PTC120105 | CHANVI TECHNOLOGIES PRIVATE LIMITED |
| 4 | AB3186496 | U74900AP2015PTC097474 | DS PLACEMENT SERVICES PRIVATE LIMITED |
| 5 | AB3219434 | U65992AP2009PTC066399 | PUSHPA CHIT FUND RAJAHMUNDRY PRIVATE LIMITED |
| 6 | AB3300709 | U62013AP2023PTC111144 | VOTSAY ENTERPRISE PRIVATE LIMITED |
| 7 | AB3317157 | U45200AP2019PTC112349 | IRSP INFRASTRUCTURE PRIVATE LIMITED |
| 8 | AB3318350 | U65992AP1983PTC004283 | DYNAMIC CHIT FUNDS PVT LTD |
| 9 | AB3337350 | U01403AP2014PTC094216 | SRI SVR MANGO ORCHARDS PRIVATE LIMITED |
| 10 | AB3417730 | U32109AP2016PTC104605 | BOVID ELECTRONICS AND COMMUNICATIONS PRIVATE LIMITED |
| 11 | AB3418996 | U74120AP2015PTC097981 | FINDING PATH EZSHOPPY GOODS AND SERVICES PRIVATE LIMITED |
| 12 | AB3419910 | U74999AP2016PTC104396 | FP AGRI FARM ENERGY PRIVATE LIMITED |
| 13 | AB3428598 | U74999AP2018PTC107516 | KANIPAKA VARASIDDHI VINAYAKA FOOD TECHNOLOGIES PRIVATE LIMITED |
| 14 | AB3445135 | U85500AP2023PTC112522 | SAMYATI CONSULTANTS PRIVATE LIMITED |
| 15 | AB3488747 | U74999AP2016PTC104473 | SREE AYUSHH CARE MEDI LABS PRIVATE LIMITED |

2. Notice is hereby given that the Registrar of Companies had received applications from the above-mentioned companies under section 248(2) of the Companies Act, 2013 for removal of its/their name (s) from the register of companies either on the ground that they have failed to commence business within one year of their incorporation or on the ground that the company(ies) is/are not carrying on any business or operation for a period of two immediately preceding financial years and has/have not made any application (s) within such period for obtaining the status of a dormant company under section 455 of the Companies Act, 2013 or the company(ies) have obtained the status of dormant company/subscribers to the memorandum have not paid the subscription which they had undertaken to pay at the time of incorporation of a company and a declaration to this effect has not been filed within one hundred and eighty days of its incorporation under subsection (1) of section 10A/ have not been carrying on any business or operations, as revealed after the physical verification carried out under sub-section (9) of section 12, but it/they do not wish to continue its/their registration as companies and have, therefore, requested for removal/strike off of its/their names from the register of companies.
3. Accordingly, the Registrar of Companies proposes to remove or strike off the names of the above-mentioned companies from the Register of Companies.
4. Any person objecting to the proposed removal or striking off name of the companies from the register of companies may send his or her objection to the office address mentioned here above within thirty days from the date of publication of this notice.

Irkan Tirkey
Assistant Registrar
Centre for Processing Accelerated Corporate Exit

CBC 07123/11/0143/2526



**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**ఇ-టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా)** PUB/0517

భారత రాష్ట్రపతి తరఫున CE/CII/SC & CE/C/Plg & Sy/SC నిర్మాణ సంస్థ, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు క్రింది పనులకు ఇ-టెండర్ ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1. **టెండర్ కోరుతూ ప్రకటన నం.:** EPC-03-CAO-C-SC-2025, **తేదీ:** 29.04.2025. **పని యొక్క పేరు:** దక్షిణ మధ్య రైల్వే నిర్మాణ సంస్థ: ఇంజనీరింగ్-ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో సికింద్రాబాద్ డివిజన్‌లో మోటుమరి-విష్ణుపురం డబ్లింగ్ ప్రాజెక్ట్‌కు సంబంధించి విద్యుద్దీకరణ & సిగ్నలింగ్ పనులు కలిపి కిమీ 36.60 నుండి 65.10కు (అనగా 28.50 కిమీ) రేవూరూరమపురం (RRPM) నుండి (కలిపి) సంత్ సేవాలాల్ మహరాజ్ (SSLM) (మినహాయింపు)కు కొత్త డబ్లింగ్ లైన్ పనులు యొక్క నిర్మాణం నిమిత్తం ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (EPC) కాంట్రాక్ట్.
**వివరాలు:** అంచనా **ధర:** రూ.427,66,40,309.28. **బయానా:** రూ.2,00,00,000.00. **పూర్తి చేయు కాలం:** 18 (పద్దెనిమిది) నెలలు, **తెరచు తేదీ:** 17.07.2025 15.00 గం.

క్ర.సం.: 2. **టెండర్ కోరుతూ ప్రకటన నం.:** GC-01-CAO-C-SC-2025, **తేదీ:** 25.04.2025. **పని యొక్క పేరు:** దక్షిణ మధ్య రైల్వే - నిర్మాణ సంస్థ: చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ కొరకు జనరల్ కన్సల్టెన్సీ సర్వీస్ యొక్క నియామకం.
**వివరాలు:** అంచనా **ధర:** రూ.31,11,00,000.00. **బయానా:** రూ.17,05,500.00. **పూర్తి చేయు కాలం:** 36 (ముప్పై ఆరు) నెలలు, **తెరచు తేదీ:** 25.06.2025 15.00 గం.

క్ర.సం.: 3. **టెండర్ కోరుతూ ప్రకటన నం.:** 10-CAO-C-SC-2025, **తేదీ:** 30.04.2025. **పని యొక్క పేరు:** దక్షిణ మధ్య రైల్వే నిర్మాణ సంస్థ: నాందేడ్ డివిజన్: మహారాష్ట్ర యొక్క రాష్ట్రంలో నాందేడ్ జిల్లాలో సికింద్రాబాద్ కొసపై MUE యార్డ్ నుండి బై-పాస్ టేక్ ఆఫ్ వరకు డబ్లింగ్ లైన్ వేయుట కలుపుకొని MUE - SC లైన్ (2.527 కిమీ) మరియు MUE-ఆదిలాబాద్ సంధానం ముద్‌ఖేడ్ జంక్షన్ మరియు ముద్‌ఖేడ్ బైపాస్ లైన్ కొరకు ప్లాట్‌ఫారం, స్టేషన్ భవనం, ఎప్రోచ్ రోడ్లు వగైరా యొక్క నిర్మాణం, రైల్స్ వెల్డింగ్, ట్రాక్ యొక్క లింకింగ్ మరియు వేయుట, వంతెనల నిర్మాణం మట్టిపని ఏర్పాటు.
**వివరాలు:** అంచనా **ధర:** రూ.49,64,59,079.89. **బయానా:** రూ.26,32,300.00. **పూర్తి చేయు కాలం:** 18 (పద్దెనిమిది) నెలలు, **తెరచు తేదీ:** 23.05.2025 15.00 గం.

i) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాలకు వెబ్‌సైట్ https://ireps.gov.inకు దయచేసి లాగిన్ అవ్వండి.
ii) టెండర్ ముగింపుకు పదిహేను రోజులు కాలం ముందు, టెండర్‌దాఖలు కాలంలో టెండర్‌దారులు వారి ఆఫర్‌లను ఆన్‌లైన్ దాఖలు చేయవచ్చును.
iii) టెండర్ దాఖలు పీరియడ్ యొక్క ప్రారంభం తేదీ వరకు (ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడును) ఏవైనా సవరింపుల కొరకు టెండర్‌దారులు పరిశీలించవలెను.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, (నిర్మాణం) సికింద్రాబాద్

**టెండర్ ప్రకటన నం. SCR-BZA-SNT-E01-OT-25-26, తేదీ: 06.05.2025** PUB/0521

భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారులు క్రింది పని నిమిత్తం 02.06.2025 తేదీన 15.30 గం. వరకు ఇ-టెండర్‌లు కోరుతున్నారు.

క్ర.సం. 1. **పని యొక్క పేరు:** టెండర్ ప్రకటన నం. SCR-BZA-SNT-E01-OT-25-26, తేదీ: 06.05.2025. విజయవాడ డివిజన్: సిగ్నల్ మరియు టెలికాం విభాగం. S&T వీనికి సంబంధించిన వానితో పనులు: 1. విజయవాడ డివిజన్ యొక్క హై డెన్సిటీ నెట్‌వర్క్ రూట్స్‌పై గుల్లిపాడు (GLU) స్టేషన్ వద్ద సామల్‌కోట్ (SLO) - విశాఖపట్నం (VSKP) సెక్షన్ మధ్య ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటు. 2. గుల్లిపాడు (BZA - VSKP సెక్షన్) డౌన్‌సైడ్‌పై అదనపు లూప్‌లైన్‌తో, డబుల్ లైన్‌పై స్టాండర్డ్ లేఅవుట్ ఏర్పాటుకు ప్రతిపాదన. **టెండర్ విలువ రూ. పై:** రూ. 4,91,13,682.45. **బయానా:** రూ.3,95,600.00. మాత్రమే ఆన్‌లైన్ ద్వారా బిడ్ సెక్యూరిటీ. **CTB రూ:** నిల్. **పూర్తి చేయు కాలం:** 365 రోజులు.

క్ర.సం.1. **వివరణ:** ముగింపు యొక్క తేదీ మరియు సమయం: **సమయం:** 15.30 గం. **తేదీ:** 02.06.2025

1. కాగోరు టెండర్‌దారులు టెండర్ ముగింపు తేదీకి ముందే ఏ టెండర్‌కైనా ఏవైనా మార్పులు/సవరణలు గమనించటానికి వెబ్‌సైట్ "www.ireps.gov.in"ను వీక్షించవలసినదిగా సూచించడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (S&T), విజయవాడ.

**టెండర్ ప్రకటన నం.: G/E.29/ Tr./Tender Notice/06/2025-26 తేది: 05.05.2025** PUB/0522

భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్/గుంతకల్ వారు క్రింది పనుల నిమిత్తం ఇ-టెండర్‌లు కోరుతున్నారు.

**టెండర్ నం.:** GTL-TRD-29-eTN-12-2025-26. **పని యొక్క పేరు: గుంతకల్ డివిజన్: (i)** TPTYW (తిరుపతి వెస్ట్) స్టేషన్ వద్ద సబ్ సెక్షనింగ్ మరియు పేరలింగ్ పోస్ట్ (SSP) వద్ద అదనపు BM యొక్క ఏర్పాటు. మరియు **(ii)** గుంతకల్ డివిజన్ యొక్క GDR - RU - KPD సెక్షన్‌లో తుప్పు పట్టిన క్యాంటీలివర్‌ల స్థానంలో రిప్లేస్‌మెంట్.
**సుమారు విలువ :** రూ.92,77,061/-.
**బయానా :** రూ.1,85,600/-.
**టెండర్ ముగింపు తేదీ, సమయం:** 30.05.2025 15.00 గం. వద్ద.
**గమనిక : 1.** టెండర్ డాక్యుమెంట్‌ను **www.ireps.gov.in** నుండి టెండర్‌దారులు ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ బిడ్డింగ్‌కు మరియు ఇతర వివరాలకు **http://www.ireps.gov.in**కు లాగిన్ అవ్వండి. ఏవైనా సవరణ ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్

**బహిరంగ టెండర్ ప్రకటన నం. B-E29-TRD-TNDR-05-2025-26, తేది: 06.05.2025** PUB/0523

దిగువ సంతకందారునిచే IREPSలో క్రింది పనుల నిమిత్తం టెండర్‌లు కోరబడుతున్నవి.

**టెండర్ నం.:** B-E29-TRD-TNDR-05-2025-26. **పని యొక్క పేరు: విజయవాడ డివిజన్-** దువ్వాడ-విజయవాడ సెక్షన్‌లో కాలం చెల్లిన ఇన్సులేటర్‌లు మరియు తుప్పు పట్టిన క్యాంటీలీవర్‌ల యొక్క రిప్లేస్‌మెంట్. **సుమారు విలువ (రూ):**3,23,11,949.26. **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **బిడ్ సెక్యూరిటీ (బయానా) (రూ):** రూ.3,11,600/-. **ముగింపు యొక్క తేదీ:** 26.05.2025 15.00 గం. వద్ద.

క్ర.సం.1- **టెండర్ ఫారం యొక్క ధర (రూ):** నిల్.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, TRD, విజయవాడ

**బహిరంగ టెండర్ ప్రకటన నం. B-E29-TRD-TNDR-06-2025-26, తేది: 06.05.2025** PUB/0524

దిగువ సంతకందారునిచే IREPSలో క్రింది పనుల నిమిత్తం టెండర్‌లు కోరబడుతున్నవి.

**టెండర్ నం.:** B-E29-TRD-TNDR-06-2025-26. **పని యొక్క పేరు: విజయవాడ డివిజన్-** గూడూరు-విజయవాడ సెక్షన్‌లో కాలం చెల్లిన ఇన్సులేటర్‌లు మరియు తుప్పు పట్టిన క్యాంటీలీవర్‌ల యొక్క రిప్లేస్‌మెంట్. **సుమారు విలువ (రూ):**3,23,13,732.60. **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **బిడ్ సెక్యూరిటీ (బయానా) (రూ):** రూ.3,11,600/- **ముగింపు యొక్క తేదీ:** 28.05.2025 15.00 గం. వద్ద.

క్ర.సం.1- **టెండర్ ఫారం యొక్క ధర (రూ):** నిల్.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, TRD, విజయవాడ
A0647

**తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద చూడవచ్చును.**


# జూన్ 23నుంచి పిసెట్ దేహదారుఢ్య పరీక్షలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే 7,ప్రభాతవార్త :** ఏఎన్‌యూ నిర్వహించే ఏపి పి సెట్ దేహదారుఢ్య పరీక్షలు జూన్ 23వ తేది నుంచి ప్రారంభమవుతాయని ఏపి పి సెట్ 2025 కన్వీనర్ ప్రొఫెసర్ పిపిఎస్ పాల్‌కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ రెండేళ్ళ బిపిఈడి,డిపిఈడి కోర్సుల్లో ఏపిపిసెట్ 2025 ద్వారా 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులకు బుధవారంతో గడువు ముగిసిందన్నారు. కాగా రూ.1000ల అపరాధరుసుముతో జూన్ 11వ తేదీ వరకు,రూ.2000ల అపరాధరుసుముతో జూన్ 13వ తేది వరకు అవకాశం కలి ్పంచినట్లు వివరించారు.దరఖాస్తు చేసిన వారు తమ దరఖాస్తులోని తప్పులను జూన్ 12నుంచి 14వరకు సరిదిద్దుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు.

వార్త

ఇతరులు అనుసరించడానికి, తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో, వారు అభివృద్ధి చెందలేరు.

-గోల్డ్‌స్మిత్

# ఇక సమరమే!

కయ్యానికి కాలు దువ్వుతూ కవ్వింపు చర్యలతో రెచ్చగొట్టిన పాక్ సైన్యానికి బుద్ధి చెప్పేందుకు భారత్ సైన్యం ఒకడుగు ముందుకేసింది. ఉగ్రవాదాన్ని సమర్థించే పాక్‌కు బుద్ధిచెప్పాలని తలపోసిన కేంద్ర మంత్రివర్గ నిర్ణయాన్ని త్రివిధ దళాలు మరో అడుగు ముందుకేసి మంగళవారం అర్థరాత్రి బాగా పొద్దుపోయాక పాక్‌సేనలపై లంఘించుకున్నాయి. కొద్ది రోజుల క్రితం త్రివిధ దళాధిపతులతో జరిగిన అత్యున్నత సమావేశంలో పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా దేనికైనా తాము సిద్ధమేనని త్రివిధదళాలు ముందుకొచ్చాయి. అందుకు ప్రధాని మోడీ అంగీకార ముద్రవేసి పూర్తి భద్రత బాధ్యతతోపాటు అన్ని అధికారాలనూ త్రివిధ దళాలకు దఖలుపరిచారు. ఇంత పెద్ద నిర్ణయం తీసుకున్నారంటే యుద్ధ సన్నాహాలు జరుగుతున్నట్లే దేశ ప్రజలు యావత్తూ భావించారు. మిత్రదేశాలే కాకుండా ప్రపంచ దేశాలన్నీ భారత్ ఉగ్రవాదంపై తీసుకునే ఎలాంటి చర్యలనైనా సమర్థించేందుకు మద్దతు పలికాయి. ఈ విషయంలో ఐక్యరాజ్యసమితితో పాకిస్థాన్‌కు ఎలాంటి మద్దతు లభించలేదు. సభ్యదేశాలు పాక్ ఉగ్రవాదాన్ని ఎగోదస్తోందనే అభిప్రాయానికి రావడంలో భారత్ తన విజ్ఞతను ప్రదర్శించింది. పాక్‌ను ఒంటరి చేయడంలో భారత్ పాలకులు దౌత్యనీతితో వ్యవహరించారు. నిశ్శబ్దం బద్దలయ్యే ముందు భారత ప్రజలకు పేరిట 'మాక్ డ్రిల్' ప్రదర్శనలు నిర్వహించి వైమానిక దాడులను ఎదుర్కొనడమెలాగో నేర్పారు. అది యుద్ధ సన్నద్ధతలో ఒక భాగం. మాతృభూమిలో జరిగిన మారణహోమానికి విదేశాల్లో ఉన్న ప్రతి భారతీయుడు తల్లడిల్లిపోయారు. పాకిస్థాన్ పీచమణచాలని ప్రధాని నరేంద్రమోడీని వేడుకున్నారు. కాంగ్రెస్ వంటి ప్రధాన ప్రతిపక్షం మజ్లిస్ ఎ ఇత్తెహదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీలతో సహా అన్ని రాజకీయ పక్షాలు బేషరతుగా మద్దతు పలి కాయి. అన్ని విపక్షాలు, విజ్ఞులు సైతం పాక్‌పై సైనిక చర్య తీసుకోవాలని కోరాయి. ఈసారి ఎలాగైనా మనదైన పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనపరుచుకోవడమొక్కటే మనముందున్న తక్షణ కర్తవ్యంగా పాలకులకు హితోబోధ చేశాయి. ఇలాంటి క్లిష్టసమయంలో ప్రభుత్వం బహిరంగంగా నోరు మెదపదు. సమయం కోసం వేచి చూసింది. ఉన్నట్టుండి భారత్ సైన్యం పాక్ 9 ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసి ధ్వంసం చేసింది. ఎప్పుడూ జరిగే యుద్ధరీతి కన్నా ఈసారి అందుకు భిన్నంగా భారత్ ప్రణాళికాబద్ధంగా 'ఆపరేషన్ సింధూర్' దాడికి అంకురార్పణ చేసింది. 23 నిమిషాల పాటు చేసిన దాడిలో వందకుపైగా శిక్షణ పొందుతున్న ఉగ్రవాదులు హతమయ్యారు. 4 జైష్ మహ్మద్, 3 లష్కర్ తొయిబా, 2 హిజ్‌బుల్ ముజాహిదీన్‌లకు చెందిన ఆయా శిబిరాల్లో ఉగ్రవాద శిక్షణ జరుగుతోందని స్పష్టమైన సమాచారంతో సైన్యం అటు దృష్టి సారించింది. పహెల్గాం దాడిలో 26 మంది మృతులు పురుషులే. వారి భార్యల సింధూరానికి ప్రతీకగా 'ఆపరేషన్ సింధూర్' పేరిట ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమాన్ని చేపట్టడం భారత్ ఏస్థాయిలో పాక్ మీద ప్రతీకార చర్యకు దిగనున్నదో స్పష్టమవుతోంది.. దేశంలో చాలా ప్రాంతాల్లో ప్రజలు గుమిగూడి 'భారత్ దేశం ఉగ్రవాద దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని ప్రపంచానికి తెలియచేస్తున్నందుకు భారత్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తోంది. ఆసేతు హిమాచలం భారతీయులంతా పాక్‌పై సైనిక చర్యపట్ల హర్షం వెలిబుచ్చుతోంది. జమ్మూకాశ్మీర్ ఆర్థికాభివృద్ధిని అడ్డుకునేందుకే ఏప్రిల్22న ఉగ్రవాదులు దాడిచేసి 26మంది పర్యాటకులను హతమార్చారని, లష్కర్ తోయిబా అనుబంధ సంస్థ టిఆర్ఎఫ్ (ది రెసిస్టెంట్ ఫ్రంట్) సోషల్ మీడియా ద్వారా తామే ఆ దాడి చేశామని ప్రకటించుకున్నందున ఆ సంస్థను మట్టుపెట్టే దిశగా ఆలోచించామని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ మీడియాకు వెల్లడించారు. గతంలో 'సర్జికల్ స్ట్రైక్స్'లో భంగపడినా అణ్వాయుధాలున్నాయననే గర్వంతోనే పాక్‌దురాగతానికి పాల్పడింది. అడుగడుగునా పాక్ భారత్‌ను కవ్విస్తోంది. గతానికి ఇప్పటికీ తేడా ఏమిటంటే నిన్నమొన్నటి పహల్గామ్ ఊచకోత అనంతరం పాక్ తమదేశంలో ఉగ్రవాద శిబిరాలున్నాయన్న విషయం నిజమేనని అంగీకరించారు. భారత్ భూభాగంలో విమానాలు కూల్చేసినట్లు, భారత్ సైనికులు 26మంది హతమైనట్లు పాక్ గ్లోబెల్ ప్రచారానికి పాల్పడింది. కేవలం తమను నమ్మిని పాక్ ప్రజల నుండి సానుభూతిని పొందేందు కు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నట్లు జనానికి విదితమే. ఈసారైనా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనపరచుకోలేకపోతే భారత్ ఉదార స్వభావాన్ని అంగీకరించలేనివారు విమర్శలు గుప్పించే అవకా శముంది. అందుకే భారత్ లక్ష్యం పాక్ ఆక్రమ కాశ్మీర్ స్వాధీనమే కావాలని భారతీయులంతా కోరుకుంటున్నారు. భారత్ సైన్యానికి సంఘీభావంగా దేశమంతటా పౌరులు ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఇలాంటి తరుణంలో జాతి మొత్తం ఏకమవ్వాల్సిన అవసరాన్ని అన్నివర్గాల ప్రజలూ గుర్తించారు. ఇంతాజరిగాక ఇప్పుడు 'ఆపరేషన్ సింధూర్' పైమౌనంగా ఉండాలని పాక్‌కు అమెరికా హితవు పలుకుతోంది. పాక్ నేతలు తామే భారత్‌కు చెందిన క్షిపణులు, డ్రోన్లను మట్టికరిపించామని మేకపోతు గాంభీర్యాన్ని ప్రకటిస్తున్నారు. కాశ్మీర్ ముజాహిదీన్‌లు దాడి జరిపిన వెంటనే కాశ్మీర్ తమ వశమవుతుందంటూ పాక్ ఆర్మీ ఛీఫ్ జనరల్ సయ్యద్ అసిమ్ మునీర్ రెచ్చగొట్టే ప్రసంగమే భారత్‌కు కోపకారణమైంది. లేకుంటే పాక్ ఉగ్రవాదాన్ని వదిలిపెడతానన్నా భారత్ శాంతించేది.



ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమైన నిబంధన.

మహాత్మాగాంధీ



ప్రతి ఒక్కరికీ తనని గురించి బహుకొద్దిగా మాత్రమే తెలుస్తుంది. మనిషికి తనని తాను తెలుసుకోవడం చాలా కష్టమైన పని.

సిసిరో

# ప్రజావాక్కు



### వాగ్దానాలు చేయడం మానుకోవాలి

ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్1995లో పదవీ విరమణ చేసనవారికి2014నుండి కదలని వెయ్యిరూపాయల పెన్షన్ను ఈ మే నెలనుండి కేంద్రప్రభుత్వం పెంచేసిందని తప్పుడు వార్తలు గూగుల్‌న్యూస్ నుండి ప్రతీరోజు ప్రధాని మోడి, ఫైనాన్స్ మినిష్టరు నిర్మలా సీతారామన్ గారి ఫోటోలతో వస్తున్నాయి. పెన్షను కూడా 3000, 7000,7500, 8000,9000వరకు పెంచారని రకరకాలఅవాస్తవ సమాచారాన్ని ప్రసారం చేస్తున్నది. ఇదంతా వట్టి బూటికమని ఈ పెన్షన్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వంతో నిత్యం సంప్రదిస్తున్న నేషనల్ ఏజిటేషన్ కమిటి నాయకులు విజ్ఞప్తులు చేస్తున్నారు. కేంద్రం మోసపూరిత వాగ్దానాలు చేయడం మానుకోవాలి.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### అసమాతలను తగ్గించాలి

ఉపాధిహామీ పథకం పౌరుల కనీస హక్కుగా రూపొందించబడిన ఈ పథకం అసమానతలకు ఆలవాలంగా ఉంటుంది. ఉపాధి హామీలో రాష్ట్రాలకు కనీసం హక్కు లేకుండా ఉన్నది. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా పనులను ఎంపిక చేసుకునే బాధ్యత రాష్ట్రాల చేతిలో ఉండాలి. కానీ కేంద్రం కర్ర పెత్తనం చేస్తున్నది. సాగులో లేని బీడు భూములు తెలంగాణలో అయిదు శాతంవరకు ఉన్నాయి.వాటిని సాగులోకి తెచ్చేందుకు భూమి అభివృద్ధికార్యక్రమాలు చేపడుదాం అంటే ఆ ప్రాజెక్ట్‌ను పనుల జాబితాలోంచి తీసివేశారు.

-బి. అవినాష్, జనగామ

### హైస్కూళ్లలో ప్రాథమిక తరగతులు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 900ఉన్నతపాఠశాలల్లో 3,4, 5 తరగతులను కొనసాగిస్తూ కొత్తగా 1,2 తరగతులను కూడా విలీనంచేస్తామని విద్యాశాఖ పేర్కొన్నది.117 రద్దు చేసి హై స్కూళ్లలోని 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోకి వెనక్కి పంపంచమని విజ్ఞప్తి చేస్తుంటే 1,2 తరగతులనుకూడా హైస్కూళ్లలో విలీనం చేయటం ఎంత వరకు సబబు. 3,4,5 తరగతులను హైస్కూళ్లలో గత ప్రభుత్వంవిలీనం చేయటంతో ప్రభుత్వ ప్రాథమిక విద్యా వ్యవస్థ నిర్వీర్యమైంది. ప్రస్తుత ప్రభుత్వం 1,2 తరగతులను కూడా హై స్కూళ్లలో విలీనం చేస్తే ప్రాథమిక విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యే అవకాశం ఉంది.

-వి. సురేష్, నెల్లూరు జిల్లా

### ఎన్ఐసిని అనుసంధించాలి

సెంట్రల్ గోవ్స్ హెల్త్ సిస్టమ్ లబ్ధిదారుల అన్ని ప్రయోజనాల కోసం ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌పై అమలు చేయబడుతోంది. చాలా రోజులనుండివ్యవస్థ ఎన్ఐసితో అనుసంధానించబడింది. రోగులకు చికిత్స చేసేటప్పుడు కొన్ని రోజులలో ఈ సమస్య ఉన్నప్పటికీ, ఇది ఎక్కువ కాలం అడ్డంకిని సృష్టించలేదు. ఇటీవల కొత్త సాఫ్ట్‌వేర్‌బదులుగా ఎన్ఐసిని అనుసంధానించినట్లు కనిపిస్తుంది. లబ్ధిదారులు టోకెన్లను పొందలేకపోతున్నారు. ఈ కొత్త వ్యవస్థ దాని వ్యయంతో సంబంధం లేకుండా అధికారికంగా మరింత వేగంగా సౌకర్యవంతంగా ఉండాలి. దీనితీవ్రత శీఘ్ర చికిత్స లేదా ప్రవేశం అవసరమయ్యే రోగులతోముడిపడిఉంది. ఈలబ్ధిదారుల సెంట్రల్ యూనియన్ ఈ పరిస్థితిని దాని పరిచర్యకునివేదించింది. మంచి, వేగవంతమైన పనిచేయగల వ్యవస్థను వెంటనే కనెక్ట్‌చేయాలి. లేదా దానిలోపాలను ఎత్తి చూపాలి.

- బొల్లోజు మేఘనధమ్, విశాఖపట్నం

### సహజ డెలివరీలకు ప్రాధాన్యమివ్వాలి

మే నెలమొదటివారంలో అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవం జరిగిందని వార్తల్లోచూసాను. హైదరాబాద్‌లోని ఫెర్నాండజ్ హాస్పటల్‌వారు మేనెల 3నుండి5 వతారీఖు వరకు మంత్రసాని దినోత్సవం ఘనంగా జరుపుకున్నది. దశాబ్దాలక్రితం వరకు పల్లెటూళ్లలో మంత్రసానులు ఎటువంటి కష్టమైన పురుళ్లను ఇళ్ళల్లోనే నులకమంచాల మీద ఏ పరికరాలు వాడకుండా అతి తెలిగ్గా పోసేవారు. వీరికి చదువు లేకపోయినా అనుభవంతోనే ఈ పనిచేసేవారు. పురిటిగదులు ఎ.సి.లుకావు. గదుల శానిటైజేషను కూడాచేసేవారుకారు. ఈమధ్య ప్రభుత్వం కూడా సాధ్యమైనంత వరకు సిజేరియన్ జోలికి వెళ్లక సహజ డెలివరీలకు ప్రాధాన్యమివ్వాలని సూచన చేయడం హర్షదాయకం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### నిపుణుల కమిటీ అవసరం

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. ఏర్పడింది అనడం కంటె రాష్ట్ర ప్రభుత్వమే ఇలాంటి పరిస్థితిని సృష్టించింది అని చెప్పడమే సమంజసంగా ఉంటుంది. పదవీ విరమణ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకుపదవీ విరమణ బెనిఫిట్స్ ఇవ్వటం సంప్రదాయం. కాని ఆసంప్రదాయాన్ని ప్రస్తుత ప్రభుత్వం పక్కన పెట్టడం వలన దుస్థితి ఏర్పడింది. ఆదాయమంతా గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే పోతోందని చెప్తున్నారు.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాలజిల్లా

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సాగు రంగంలో జన్యు సవరణ సరికొత్త విప్లవం

**ప్రయోగశాలలు పరిశోధనా క్షేత్రాల్లో కనిపించిన అద్భుతమైన ఫలితాలు రైతు పొలాల్లోనూ రావాలంటే సరైన సాగు పద్ధతులు పాటించాలి. దీనిపై రైతులకు తగిన శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. నాణ్యమైన, ప్రమాణీకరించిన విత్తనాలను సరైన సమయంలో, సరసమైన ధరలకు రైతులకు అందుబాటులో ఉంచడం మరో సవాలు. ఈ కొత్తసాంకేతిక పరిజ్ఞానం వంగడాలపై శాస్త్రీయ సమాచారాన్ని సులభమైన భాషలో రైతులకు, ప్రజా సంఘాలకు, వినియోగదారులకు చేరవేయడం ద్వారా అవగాహన పెంచాలి. రైతులకు ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేసి,వారు స్వయంగా వీటి పనితీరును పరిశీలించే అవకాశం కల్పించాలి. సమర్థవంతమైన విత్తన ఉత్పత్తి పంపిణీ వ్యవస్థను నెలకొల్పాలి. ఈ వంగడాలపై జరిగిన జరుగుతున్న భద్రతా పరీక్షల వివరాలను పారదర్శకంగా వెల్లడించాలి. అలాగే నియంత్రణ పరమైన అడ్డంకులను తగ్గించాలి. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం.**

డి.జె మోహన రావు

భారతీయ వ్యవసాయ పరిశోధనా చరిత్రలో ఒక మహత్తర ఘట్టం ఆవిష్కృతమైంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దేశంలోనే మొట్టమొదటిసారిగా జన్యు సవరణ (జీనోమ్ ఎడిటెడ్) సాంకేతికతద్వారా అభివృద్ధి చేయబడిన విప్లవాత్మకమైన రెండు వరి వంగడాలను విజయవంతంగా విడుదల చేసినట్లు ప్రకటించారు. ఈ నూతన వంగడాలు 'కమల' (డీఆర్ఆర్ ధాన్ 100), 'పూసా డీఎస్టీ రైస్ 1' భారతీయ వ్యవసాయ పరిశోధనా రంగానికి ఒక కొత్త దిక్సూచిగా నిలుస్తాయి. ఇది కేవలం సాంకేతికపరమైన విజయం మాత్రమే కాదు, మారుతున్న వాతావరణ పరిస్థితులు దేశంలో వేగంగా పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను దృష్టిలో ఉంచుకుని చూస్తే ఈ పరిణామం దేశ వ్యవసాయ భవిష్యత్తుకు ఒక బలమైన భరోసాను కలిగిస్తుంది. ఈ చారిత్రాత్మకమైన వంగడాలను మే 2025లో అధికారికంగా విడుదల చేయడం జరిగింది. అయితే ఇవి ప్రస్తుతం పరిశోధనా దశ నుండి క్షేత్రస్థాయిలో రైతుల సాగుకు అందుబాటులోకి రావడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది. రైతుల కోసం నాణ్యమైన విత్తనాలఉత్పత్తి, వాటిని విస్తృతంగా పంపిణీ చేసే ప్రక్రియలు పూర్తి కావాల్సి ఉంది. ఈ నూతన వంగడాలు జన్యు సవరణ పద్ధతిలో అభివృద్ధి చేయబడ్డాయి. జన్యుమార్పిడి (జీఎం) పద్ధతిలో ఒక జీవి (ఉదా: వరి మొక్క) జన్యువులలోకి పూర్తిగా భిన్నమైన మరొక జీవి (ఉదా: బ్యాక్టీరియా, వైరస్ వేరే మొక్క) నుండి వేరుచేసిన జన్యువులను శాశ్వతంగా ప్రవేశపెడతారు. అంటే, మొక్క జన్యు పదార్థంలోకి 'విదే' డీఎన్ఏ' చేరుతుంది. ఈ విధంగా బయటి నుండి చేర్చబడిన జన్యువుల ద్వారా మొక్కలో కొత్త లక్షణాలు వస్తాయి. దీనికి భిన్నంగా, జన్యు సవరణ (జీనోమ్ ఎడిటింగ్) అనేది ఒక మొక్క సొంత జన్యువులలోనే అత్యంత ఖచ్చితమైన, నిర్దిష్టమైన మార్పులు చేసే అధునాతన పద్ధతి. క్రిస్పర్‌కాస్ వంటి సాధనాలను ఉపయోగించి, మొక్క డీఎన్ఏలోని కావలసిన నిర్దిష్ట భాగాలను కత్తిరించడం, తొలగించడం చాలా స్వల్ప మార్పులు చేయడం జరుగుతుంది. ఈ ప్రక్రియ సహజంగా జరిగే మ్యూటేషన్స్ వలెనే ఉంటుంది. కానీ ప్రయోగశాలలో అత్యంత నియంత్రిత, ఖచ్చితమైన పద్ధతిలో నిర్వహిస్తారు. ఈ పద్ధతిలో బయటి నుండి ఎటువంటి అదనపు జన్యువులను మొక్కలోకి చేర్చరు. బదులుగా మొక్క సొంత జన్యు పదార్థంలోనే నిర్దిష్టమైన మార్పులు చేయడం ద్వారా కావలసిన లక్షణాలను (అధిక దిగుబడి, తెగుళ్ల నిరోధకత వంటివి) తీసుకురావడం దీని ముఖ్య ఉద్దేశ్యం. జన్యు సవరణలో మొక్క సొంత జన్యువులలోనే నిర్దిష్ట మార్పులుచేస్తారు. బయటి డీఎన్ఏ సాధారణంగా ఉపయోగించరు. ఈ ప్రాథమిక భేదం నియంత్రణ ఆమోదం పరంగా చాలా ప్రాధాన్యతను సంతరించుకుంది. 'కమల' (డీఆర్ఆర్ ధాన్ 100) వంగడాన్ని ఐసీఏఆర్ ఆధ్వర్యంలోని ఐఐఆర్ఆర్, హైదరాబాద్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఇది తెలుగు రాష్ట్రాలతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన సాంబ మసూరి (బీపీటీ 5204) రకం నుండి జన్యు సవరణ ద్వారా మెరుగుపరచబడింది. రెండవ వంగడం 'పూసా డీఎస్టీరైస్ 1' ను ఐసీఏఆర్ ఆధ్వర్యంలోనిఐఏఆర్ఐ, న్యూఢిల్లీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. దీనికి మూలంగా ఎంటీయు 1010 (కాటన్ డోరా సన్నాలు) అనే మరొక ప్రసిద్ధ సన్నగింజల వరి రకాన్ని ఉపయోగించారు. ఈ రెండు వినూత్నమైన వంగడాలను క్రిస్పర్‌కాస్ ఆధారిత ఎస్డీఎన్1 అనే ఒక ప్రత్యేకమైన జన్యు సవరణ పద్ధతిని ఉపయోగించి అభివృద్ధి చేయడం జరిగింది. 'కమల'



వంగడం, సాంబ మసూరి కంటే దాదాపు 19శాతం అధిక దిగుబడినిచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉంది. సాధారణంగా 145 నుండి 150 రోజుల వరకు సమయం తీసుకునే సాంబ మసూరితో పోలిస్తే, 'కమల' కేవలం సుమారు 130 రోజుల్లోనే అంటే 15నుండి 20 రోజులు ముందుగానే కోతకు వస్తుంది (పక్వానికి రావడం). ఈ తక్కువ కాల వ్యవధి కారణంగా సాగునీటి వినియోగం గణనీయంగా తగ్గి, విలువైన నీటిని ఆదా చేయవచ్చు. అంతేకాకుండా ఈ వంగడం కరువు పరిస్థితులను కూడా సమర్థవంతంగా తట్టుకునే శక్తిని కలిగి ఉంది. అధిక నత్రజని వినియోగ సామర్థ్యాన్ని కలిగి ఉండటం వల్ల వ్యవసాయంలో ఎరువుల వాడకం కూడా తగ్గించవచ్చు. దీని కాండం చాలా గట్టిగా ఉండటం వల్ల బలమైన గాలులకు, ఇతర వాతావరణ పరిస్థితులకు పంట నేల కూలకుండా తట్టుకుంటుంది. ఈ తక్కువ కాల వ్యవధి పర్యావరణానికి కూడా ఎంతో మేలు చేస్తుంది మీథేన్ వంటి హరితగృహ వాయువుల ఉద్గారాలను తగ్గిస్తుంది. నాణ్యత పరంగా సాంబమసూరి మంచి గింజ, దాని ప్రత్యేకమైన వంట నాణ్యతను ఏ మాత్రం కోల్పోకుండా నిలుపుకుంది. ఇక రెండవ వంగడం 'పూసా డీఎస్టీ రైస్ 1' కరువుతో పాటు నేలలోని అధిక లవణీయతను (ఉప్పుదనం) కూడా సమర్థవంతంగా తట్టుకోగల ప్రత్యేకమైన లక్షణాన్ని కలిగి ఉంది. ఈ ప్రత్యేకమైన లక్షణాన్ని డీఎస్టీ అనే నిర్దిష్ట జన్యువును సవరించడం ద్వారా సాధించారు. దీనిని ముఖ్యంగా కరువు ఎక్కువగా ఉండే ప్రాంతాలు, అధిక లవణీయత కలిగిన నేలలు లేదా తీర ప్రాంతాలకు అనుకూలంగా అభివృద్ధి చేశారు. ఒత్తిడితో కూడిన (అధిక లవణీయత, తీవ్రమైనకరవు) పరిస్థితుల్లో ఈ వంగడాన్ని సాగు చేసినప్పుడు, ఇది దాని మూల వంగడమైన ఎంటీయు 1010 కంటే గణనీయంగా ఎక్కువ దిగుబడినిచ్చింది (దాదాపు 9.66శాతం నుండి 30.4శాతం వరకు). ఈవంగడం కూడా ఎంటీయు 1010 లోని ప్రత్యేకమైన సన్నగింజల నాణ్యతను కలిగి ఉండటం విశేషం. అంతేకాకుండా, ఈ రెండు వంగడాలు కూడా తక్కువ మొత్తంలో ఎరువులను ఉపయోగించి పెరిగే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. వీటిఅధిక దిగుబడి సామర్థ్యం నేరుగా రైతుల ఆదాయాన్ని పెంచుతుంది. కరవు, అధిక లవణీయత వంటి తీవ్రమైన వాతావరణ సవాళ్లను సమర్థవంతంగా తట్టుకునే లక్షణాలు ఉండటం వల్ల పంటనష్టాన్ని గణనీయంగా తగ్గించి, రైతాంగానికి ఒక రకమైన భరోసాను కలిగిస్తాయి. వీటి సాగుకు తక్కువ నీటిని ఉపయోగించడం వల్ల విలువైన నీటివనరులను సంరక్షించవచ్చు. పర్యావరణ హితమైన సాగు పద్ధతులు భవిష్యత్ తరాల కోసం సహజ వనరులను పరిరక్షించడంలో సహాయపడతాయి. ఈ కొత్త వరి వంగడాలు భవిష్యత్ వంగడాల లక్ష్యాన్ని చేరుకోవడంలో ఒక కీలకమైన పాత్ర పోషిస్తాయి. జన్యు సవరణ వంటి అత్యాధునిక సాంకేతికతపై రైతుల్లో, సామాన్య ప్రజల్లోసరైన అవగాహన లేకపోవడం ఒక ముఖ్యమైన సమస్య. వీటి భద్రతపై శాస్త్రీయ ఆధారాల సమాచారాన్ని ప్రజలకు అందించడం ప్రభుత్వ కర్తవ్యం. ప్రయోగశాలలు పరిశోధనా క్షేత్రాల్లో కనిపించిన అద్భుతమైన ఫలితాలు రైతు పొలాల్లోనూ రావాలంటే సరైన సాగు పద్ధతులు పాటించాలి. దీనిపై రైతులకు తగిన శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. నాణ్యమైన, ప్రమాణీకరించిన విత్తనాలను సరైన సమయంలో, సరసమైన ధరలకురైతులకు అందుబాటులో ఉంచడం మరో సవాలు. ఈ కొత్తసాంకేతిక పరిజ్ఞానం వంగడాలపై శాస్త్రీయ సమాచారాన్ని సులభమైన భాషలో రైతులకు,ప్రజా సంఘాలకు, వినియోగదారులకు చేరవేయడం ద్వారా అవగాహన పెంచాలి. రైతులకు ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటుచేసి, వారు స్వయంగా వీటి పనితీరును పరిశీలించే అవకాశం కల్పించాలి. సమర్థవంతమైన విత్తన ఉత్పత్తి పంపిణీ వ్యవస్థను నెలకొల్పాలి. ఈవంగడాలపై జరిగిన జరుగుతున్న భద్రతా పరీక్షల వివరాలను పారదర్శకంగా వెల్లడించాలి. అలాగే నియంత్రణ పరమైన అడ్డంకులను తగ్గించాలి. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం భవిష్యత్తులో మరిన్ని పటిష్టమైన చర్యలు ఆశిద్దాం. ●

# భద్రతా మండలిలో పాక్‌కు చీవాట్లు

కనుమ ఎల్లారెడ్డి

పహెల్గాం దాడిలో పాక్‌కు చెందిన లష్కరే హస్తం ఉండటంతో, దాన్ని పక్కదారి పట్టించాలన్న పాక్ కుటిల శక్తులు పారలేదు. ఐక్యరాజ్య సమితిలోని భద్రతా మండలిలో పాక్, పహెల్గాం ఉగ్రదాడి భారత్ స్వయంకృతం అని చెప్పబోయి చతికిలపడింది. భద్రతామండలిలో పాక్ ప్రతినిధి అసిమ్ ఇఫ్తిఖర్ అహ్మద్‌కు తగిన గుణపాఠం భద్రతా మండలి చెప్పింది. పాక్‌కు ఏ ఒక్క దేశం మద్దతు పలుకలేదు. పాక్ మిత్ర దేశం అయిన చైనా కూడా పాక్‌కు మద్దతు చెప్పలేదు. పైగా భారత్ మాపై దాడిచేస్తే విశ్వంలో ఎవరూ మిగలరు అని పాక్ రక్షణ మంత్రి ఖవాజావ్యాఖ్యలు దుమారం లేపాయి. ఆది భారత్‌పై మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. భద్రతా మండలిలోని సభ్యులు పాక్‌ను ఉక్కిరి, బిక్కిరిచేసి మీవి తప్పులు పెట్టుకుని మళ్లీ భారత్‌పై చాడీలు చెబుతారా! అంటూ ఏకి పారేసింది. ఉగ్రదాడులు మీవి, లష్కరే మీభూభాగం లోనిది, అణు ఆయుధాలు, క్షిపణుల ప్రయోగం మీరు చేస్తున్నారు అని భద్రతా మండలి పాక్ పై నిప్పులు చెరిగింది. పర్యాటకుల మీద దాడి చేయడం హేయం. వాస్తవాలు కళ్ల ముందు కనిపిస్తూఉంటే భారత్ చూస్తూ ఊరుకోదు. మీ రెండుదేశాలు చర్చలద్వారా ఉద్రిక్తతలు తగ్గించుకోవాలి అని భద్రతా మండలి పాక్‌కు హితవు పలికింది. చైనా మద్దతు ఏలాగూ భారత్‌కు ఉండటంతో భారత ప్రధాని మోదీ భద్రతా మండలిలోని శాశ్వత సభ్య దేశాలైన అమెరికా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్ దేశాలతో పాక్ వైఖరిని, ఉగ్రదాడిని వివరించారు. భద్రతా మండలిలో పాక్ ఏకాకి అయిపోయింది. ఇది భారత్ సాధించిన విజయం. అయినా పర్యాటకులను చంపటం భారత్‌ను ప్రతీకారం తీర్చుకోమంటూనే చెబుతోంది. ప్రతీకారంతో సహా పాక్ ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టి, కోలుకోలేని స్థితికి తేవాలనే




యోచనలో భారత్ ఉంది. భారత్‌తో పోరాడితే మనకే నష్టం అని పాక్‌లోని ఓ మత గురువు చెప్పడం, అక్కడి మసీదులో ఉన్న వాళ్లు కూడా ఎవరూ పాక్‌కు అనుకూలంగా మాట్లాడ లేదు. తప్పు మాదే అనే మిషతో ఉన్నారు. పాక్ ప్రజలు కూడా పాక్‌నే తిట్టి పోస్తుఉంటే ప్రభుత్వం తలలు పట్టుకుంది. భారత్‌ను శరణు వేడటమే తరువాయి అప్పుడే భారత్ శాంతిస్తుంది. లేకపోతే పాక్ నామరూపాలు లేకుండా పోతుంది. యుద్ధానికి భారత్ చేస్తున్న అన్నీ ప్రయత్నాలను పాక్ నిశితంగా గమనిస్తోంది. కనుక ఉగ్రదాడికి మేము మీతో పయనిస్తామని, తప్పు అయిందని క్షమాపణ కోరితే భారత్ స్పందిస్తుంది. లేకపోతే పాక్ తీవ్ర పరిణామాలు చూడవలసి వస్తుంది. పాక్‌కు విశ్వంలో ఏ దేశం మద్దతు పలకదు. ఇప్పటికే పాక్ ఆర్మీ వాహనం పై ఉగ్రమూకలు దాడిచేసి ఏడుగురు సైనికులను పొట్టన బెట్టుకున్నారు. బలూచిస్థాన్ ఉగ్రవాదులు ఈ దాడిచేశారని పాక్ అనుమానం. ఇంకా నయం ఈ దాడి భారత్ చేసింది అని అనలేదు. ఉగ్రవాదాన్ని పెంచి, పోషించేది పాక్ ఏ అని ఈ సంఘటనతో రుజువైంది. భద్రతా మండలి అధ్యక్షుడుకూడా సెకేరిస్ కూడా పాక్‌ను తప్పు పట్టారు. ఇప్పుడు భారత్‌తో, పాక్ మిత్రత్వాన్ని కోరుకోవాలి. పాక్ సరిహద్దు, రాజస్థాన్‌లో భారత్ వాయు సేన భారీస్థాయిలో యుద్ధానికి సిద్ధమైంది. అక్కడ మాక్ డ్రిల్ నిర్వహణ ప్రారంభమైంది. అన్ని అస్త్రాలు సిద్ధం చేసుకుని పక్కా దాడి చేయాలని భారత్ సన్నద్ధమవుంది. పాక్ ఆత్మరక్షణలో పడింది. భారత్‌తో సామరస్యానికి ముస్లిం దేశాలను ఉపయోగిస్తోంది. ఆ దేశాలు కూడా పాక్ కుటిల పద్ధతులను ఎండ గట్టాయి. పహెల్గాం దాడిని అన్ని దేశాలు పాక్‌ను దోషిగా చూపిస్తున్న తరుణంలో పాక్‌కు ఒక్కటే దారి, భారత్‌తో చేయి కలిపి ఉగ్రదాడులకు క్షమాపణ చెప్పి, ఉగ్రవాదులను ఏరి వేస్తామని, భారత్‌కు అండగా ఉంటామని చెప్పడమే పాక్‌కు శ్రేయస్కరం. మరి పాక్ ఆ దిశలో అడుగులు వేస్తుందో లేదో, భారత్ అంగీకరిస్తుందో లేదో ప్రతీకార జ్వాలతో ఉంటుందో కాలమే సమాధానం చెప్పాలి. ●

# ప్రభుత్వ ఉద్యోగాలపైనే యువత చూపు

తరిగోపుల నారాయణస్వామి

ఈ రోజుల్లో మన సామాజిక జీవనంలో ఒక విచిత్రమైన విరుద్ధత కనిపిస్తోంది. సేవల విషయంలో ప్రజలు అధికంగా ప్రైవేటు రంగాన్ని ఆశ్రయిస్తున్నా, ఉద్యోగాల విషయంలో మాత్రం ప్రభుత్వరంగానికే మొగ్గు చూపుతున్నారు. ఈ భావన సామాజికంగా స్థిరపడిపోవడం ఒకవైపు ఆలోచనాత్మకమైనదిగా, మరోవైపు ప్రభుత్వ రంగంపై ప్రజల అపార నమ్మకానికి సంకేతంగా నిలుస్తోంది. ఉదాహరణకు విద్యారంగాన్ని తీసుకుంటే, చాలామంది తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ విద్యాసంస్థలను ఆశ్రయిస్తున్నారు. ఫీజు భారమున్నా, మెరుగైన భవిష్యత్తు కోసం వాటినే ఎంచుకుంటున్నారు. కానీ అదే తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా స్థిర ఉద్యోగం పొందాలని కోరికపడుతున్నారు. ఇది ప్రత్యక్షంగా చూస్తే, సేవల విషయంలో ప్రైవేట్, ఉద్యోగాల విషయంలో మాత్రం ప్రభుత్వరంగానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం గమనించదగిన అంశం. వైద్యరంగంలోనూ ఇదే విరుద్ధత కనిపిస్తుంది. ప్రజలలో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులవైపు మొగ్గు స్పష్టంగా కనిపిస్తుంది. కానీ ప్రభుత్వ వైద్యశాఖల్లో ఉద్యోగం పొందాలని యువత పోటీ పడుతుంది. విశేషంగా చూస్తే, సేవలకు ప్రైవేట్, ఉద్యోగ భద్రతకు మాత్రం ప్రభుత్వ రంగం – ఇదే ధోరణి. రవాణా వ్యవస్థలోనూ ప్రజల నిత్య జీవితంలో ప్రైవేట్ క్యాబ్‌లు, ఆటోలు, బస్సులపాత్ర పెరుగుతున్నా, ప్రభుత్వ రవాణాసంస్థల్లో ఉద్యోగం కోసమే పోటీ పరీక్షలు పెరుగుతున్నాయి. ఇది ప్రభుత్వ రంగంపై ఉన్న గౌరవానికి ప్రతిరూపం కావొచ్చు. కానీ అదే సమయంలో, ప్రభుత్వం అందించే రవాణా సేవలను ప్రజలు విస్మరిస్తుండటంలో సమకాలీన అభ్యాసాల స్పష్టత దాగివుంది. టెలికాం రంగంలో జియో, ఎయిర్‌టెల్ వంటి సంస్థల సేవలు వినియోగిస్తూ ఉండే యువత బిఎస్ఎన్ఎల్ వంటి ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు రావాలని కలలు కంటున్నాడు. ఈ విధంగా, సమాజం సేవలకు, ఉపాధికి మధ్య స్పష్టమైన విభజనను చాటిచెప్పుతోంది. ఇంధన రంగంలోనూ ఈ విరుద్ధత కనిపిస్తుంది. గ్యాస్ పంపిణీ, డిజిటల్ సర్వీసులు వంటి అంశాల్లో ప్రైవేట్ సంస్థల ఆధిపత్యం పెరుగుతోంది. కానీ ఇండియన్ ఆయిల్, హెచ్‌పీసీఎల్ వంటి ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగం పొందాలని యువత ఆసక్తిని చూపుతోంది. ఇంటర్నెట్, టెక్నాలజీ రంగాల్లోనూ ప్రజలు గూగుల్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి ప్రైవేట్ సేవలపై పూర్తిగా ఆధారపడుతున్నారు. కానీ ప్రభుత్వ ఐటీశాఖలు, నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ వంటి సంస్థల్లో ఉద్యోగం కావాలని ప్రయత్నిస్తున్నారు.



అంటే సేవలు ప్రైవేటు రంగంలో, ఉద్యోగాల పట్ల మాత్రం ప్రభుత్వ రంగంపై ఆశ. గ్రామీణాభివృద్ధి రంగంలో, ప్రభుత్వ పథకాల అమలుకు అవసరమైన సిబ్బందినిప్రజలు ఆశిస్తున్నారు. అయితే గ్రామాల్లోనూ ప్రైవేట్ నాన్‌గవర్నమెంటల్ సంస్థల (ఎన్జీవో) సేవలు పెరుగుతున్నాయి. కానీ ఉద్యోగం మాత్రం గ్రామీణ అభివృద్ధి శాఖల్లోనే కావాలని యువత భావిస్తోంది. బహుళరంగాల్లో ఈ ధోరణి విస్తరించి ఉంది. అనేక మంది విద్యార్థులు, ప్రభుత్వ రంగాలపై నమ్మకంతో కోచింగ్ సెంటర్లలో పోటీ పరీక్షల కోసం ఖర్చులు వెచ్చిస్తున్నారు. అయితే జీవనశైలిలో మాత్రం ప్రైవేట్ సేవలపై ఆధారపడుతున్నారు. ఇది వ్యక్తిగత ఆశలతో సహా సామాజిక ఆర్థిక పరిణామాలనూ ప్రతిబింబిస్తుంది. ఇక్కడ ఒక ప్రశ్న తలెత్తుతుంది. సేవల విషయంలో ప్రభుత్వ రంగాన్ని నమ్మకుండా, ఉద్యోగం విషయంలో మాత్రం ప్రభుత్వ రంగానికే అధిక ప్రాధాన్యం ఇవ్వడం సమంజసమా? ఇది ప్రభుత్వ రంగంపై భద్రత, గౌరవం, స్థిరత అనే నమ్మకంతో కూడిన నిర్ణయం కావొచ్చు. కానీ అదే సమయంలో ప్రభుత్వ రంగసేవలపై ప్రగాఢ విశ్వాసం లేకపోవడం కూడా తెలుస్తోంది. ప్రజల ఈ తత్వం వల్ల ప్రభుత్వ రంగంపై ఉద్యోగాల ఒత్తిడి పెరిగిపోతోంది. ఉద్యోగాలు అధిక సంఖ్యలో ఇవ్వాల్సిన అవసరం ఏర్పడుతోంది. అయితే ఇది ఆర్థికపరంగా సాధ్యమైనది కాదు. ప్రభుత్వం అందించే ఉద్యోగాల పరిమితి ఉండటం వల్ల, నిరుద్యోగిత సమస్య తీవ్రంగా కనిపిస్తోంది. అయితే, ప్రైవేట్ రంగాన్ని పూర్తిగా విస్మరించకూడదు. ప్రస్తుతం ఎంతో మందియువత ప్రైవేట్ రంగాలలోనే తమ సామర్థ్యాన్ని చూపిస్తున్నారు. స్టార్టప్‌లు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, డిజిటల్ సేవలు వంటి విభాగాల్లో అనేక ఉద్యోగాలు నెలకొంటున్నాయి. ఈ అవకాశాలను గౌరవంగా స్వీకరించడం సమాజ అభివృద్ధికి అవసరం. మరోవైపు, ప్రభుత్వ రంగం తన సేవల నాణ్యతను మెరుగుపరచాల్సిన అవసరంఉంది. సేవలలో నాణ్యత పెరిగితే, ప్రజలు ఉద్యోగాలపరంగా మాత్రమే కాకుండా, సేవల పరంగానూ ప్రభుత్వరంగంపై మరింత నమ్మకంతో ముందుకు వస్తారు. ప్రజలలో ఉండే ఈ విరుద్ధ ధోరణిని గుర్తించి, సమగ్రంగా సమాజాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలంటే ప్రభుత్వరంగానికి మరింత సామర్థ్యాన్ని ఇచ్చేందుకు, ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచేందుకు అవసరమైన విధానాలపై దృష్టిపెట్టాలి. ఉద్యోగభద్రత, గౌరవం, వేతన సమతుల్యత వంటి అంశాల్లో ప్రభుత్వరంగం ఎలా నిలబడుతుందో, అదే రీతిగా సేవల నాణ్యతలోనూ నిలవాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఈ విరుద్ధ ధోరణితొలగి, సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుంది. సహజంగా ప్రతిఒక్కరూ ప్రభుత్వ రంగంలో సేవలు పొందాలనే లక్ష్యం తో ముందుకెళ్లాలి. ఉద్యోగం కోసం ప్రభుత్వ రంగాన్ని ఆశించడంలో తప్పేమీ లేదు. అయితే అదే సమానంగా, సేవల విషయంలోనూ ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేసి, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అవసరం. అప్పుడు మాత్రమే ప్రభుత్వ రంగం అంటే ఉద్యోగ భద్రత మాత్రమే కాదు – నాణ్యమైన సేవల మూలం కూడా అనే అవగాహన ఏర్పడుతుంది. ●

# అల్లూరి సీతారామరాజు ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### -బాపట్లజిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల,మే07,ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. బుధవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1897 లో విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించి, పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో నివాసం ఉన్నారని, అల్లూరి సీతారామరాజు భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటాన్ని సాగించిన భారతీయ విప్లవకారుడనిఅన్నారు. అతని వీరోచిత సాహసకృత్యాలకు స్థానిక ప్రజలు అతనికి మన్యం వీరుడు, అగ్గి పిడుగు అనే బిరుదులను ఇచ్చారన్నారు. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కనుకులేకుండా చేసిన సీతారామరాజు 1924 మే 7న శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారని తెలిపారు. నేడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆ మహావీరుడిని ఒకసారి స్మరించుకోవడం ఎంతో గర్వంగా వున్నదన్నారు. గొప్ప వ్యక్తుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత నాయకత్వ లక్షణాలను మెరుగు పరుచుకొని సమాజంలో జరిగే అన్యాయాలను ఎదిరించి మంచివైపు నిలబడాలన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలను అదుపు చేయడానికి పోలీస్ వారికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మోలుద్దీన్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి వీధిలోనూ శానిటేషన్ సమస్య

- -ఇఃప్రణాళిక లేకపోవడంతోనే ఇబ్బందులు...
- -అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి....
- -గత ప్రభుత్వంలో అప్కోస్ నియామకాల్లో నిబంధనల ఉల్లంఘన
- -మున్సిపల్ కౌన్సిల్‌లో తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు కార్పొరేషన్,మే7, ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ గళం విప్పారు. బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తాను వార్డుల్లో పర్యటించినప్పుడు



ప్రజలు స్వయంగా తెలియజేసిన సమస్యల పరిష్కారంపై చర్చించారు. అధికారుల నిరక్ష్యం కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అధికారుల మధ్య సమన్వయలోపం కారణంగా శానిటేషన్ సమస్య కనిపిస్తూనే ఉందన్నారు. డస్ట్ బిన్ల సేకరణ సక్రమంగా జరుగుతుందని, సరైన ప్రణాళిక ప్రకారం చెత్త సేకరణ లేకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సంగడిగుంట, ఐపీడీ కాలనీల్లో తనకు ఎదురైన శానిటేషన్ సమస్యలను ఉదహరించారు. అధికారుల పర్యవేక్షణ సక్రమంగా ఉంటేనే ఈ సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. నగరంలో బోర్ వెల్స్ వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట పెద్దవి ఏర్పాటు చేయాలని కోరారు. కొన్ని చోట్ల ప్రజలకు ఎదురవుతున్న తాగునీటి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో ఆప్కాస్‌లో ఎటువంటి విధివిధానాలు లేకుండా నియామకాలు చేపట్టారని, ఇది నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని తెలిపారు. దీనిపై వెంటనే ఐదుగురు సభ్యుల కమిటీతో విచారణ చేపట్టాలని కోరారు. నగరంలో శానిటేషన్ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మారుమూల కాలనీల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు.

# ఆర్మీ ఆపరేషన్ సింధూర్‌కు దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం



**మంగళగిరి, మే 7, ప్రభాతవార్త :** కేసన శంకరరావు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆమోదంతో,సర్వ సైన్యాధ్యక్షురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలో,త్రివిధ దళాధిపతులు వ్యూహాత్మకంగా పిఓకే మరియు పాకిస్థాన్లలోని 9 ఉగ్రవాద స్థావరాలను"ఆపరేషన్ సింధూర్" పేరిట విజయవంతంగా ధ్వంసం చేయడాన్ని,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఒక ప్రకటనలో అభినందిస్తూ, భారత ఆర్మీపై ప్రశంసల వర్షం కురిపించారు. ఎంతో క్లిష్టమైన సైనిక ఆపరేషన్లను కూడా సునాయాసంగా విజయవంతం చేయడంలో, భారత ఆర్మీ అందెవేసిన చేయిగా, ఇజ్రాయిల్ తో పాటు ప్రపంచ దేశాలు కీర్తించేలా పాక్ పై మరిన్ని చర్యలు గైకొనాలన్నారు. పహల్గాం టెర్రరిస్టుల దాడిలో హిందూవని నిర్ధారించుకొని మరీ, భార్యల కళ్లెదుటే 26 మంది భారతీయుల్ని పొట్టన బెట్టుకున్న తీవ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసి,కీలక నేతల్ని హతమార్చడాన్ని దేశ ప్రజలందరూ హర్షిస్తున్నారన్నారు. భారత ఆర్మీ ప్రతీకార చర్యను దేశ ప్రజలందరూ అభినందించేలా విజయవంతంగా నిర్వహించిందన్నారు. 26 మంది భారతీయ మహిళల నుదుటి బొట్టును తుడిచేసి,బలవంతపు వైధవ్యాన్ని కలిగించిన దానికి ప్రతీకారంగా,వారి నుదుటి సింధూరం సాక్షిగా ఈరోజు "ఆపరేషన్ సింధూర్"తో బదులిచ్చిన కేంద్ర ప్రభుత్వాన్నిభారత సైన్యాన్ని అభినందిస్తున్నామన్నారు. గత వారం రోజులుగా ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న 140 కోట్ల భారతీయులు,ఆనందోత్సాహాలతో సైనిక చర్యకు మద్దతుగా,ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు రణన్నినాదాలు ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ సిద్ధపడుతున్నారన్నారు.

# 70 అడుగులకు వినుకొండ పట్టణ మెయిన్ రోడ్డు విస్తరణ : చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,మే7,ప్రభాతవార్త:** వినుకొండ పట్టణ ప్రధాన రహదారిని 35 నుంచి 70 అడుగులకు విస్తరిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెలిపారు. పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చీఫ్‌విప్ జీ.వీ, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. స్థూపం సెంటర్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు



చేపటాల్సిన చర్యలు, సీసీ కెమెరా ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాల వివరాలను మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రణాళికలు కూడా కొలిక్కి వచ్చాయని ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు. మండల కార్యాలయం ఎదురుగా ఉన్న కాంప్లెక్స్‌లో పై రూములు ఎంతో కాలంగా ఖాళీగా ఉన్నాయని నిరుపయోగంగా ఉండి మున్సిపాలిటికి కూడా ఆదాయం లేదన్నారు. వాటిని తొలగించాలన్న నిర్ణయానికి అందరు సహకరించాలని కోరారు. ప్రజల అవసరాల మేరకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా షాపుల యాజమానులు కూడా ముందుకు రాకుండా ఉండాలని చెప్పారు. వినుకొండ నియోజకవర్గ ంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

# రామచంద్రమూర్తి అవతారంలో భావదేవుడు

**పొన్నూరురూరల్, మే 7 ప్రభాతవార్త:** దక్షిణకాశీగా ప్రసిద్ధిగాంచి స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుందరవల్లీ, రాజ్యలక్ష్మి సమేత శ్రీ సాక్షి భావనారాయణస్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత కన్నుల పండువగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు అయిన బుధవారం ఉదయం స్వామి అమ్మవార్లకు విశేష పంచామృతాభిషేకాలు నిర్వహించారు. పెండ్లికుమారున్ని చేశారు. సాయంత్రం నిత్య కైంకర్యముల అనంతరం శ్రీ భావదేవుడు త్రేతాయుగం నాటి రామచంద్రమూర్తి అవతారంలో "హనుమ ద్వాహనం"పై భక్తులకు పురవీధుల్లో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా యాజ్ఞీకస్వామి ఎన్.ఎస్.కె.ఆర్. భట్టాచార్యులు(రాంబాబు)హనుమద్వాహన వైశిష్ట్యాన్ని వివరిస్తూ హనుమంతుడు బుద్ధి, బలము, ధైర్యము, యశస్సు, చక్కని వాక్పటిమ, రోగ నివారణ కలిగించేవాడన్నారు. నవ విధ భక్తిమార్గములలో దాస్యభక్తికి ప్రతీక హనుమంతుడు. నిరంతరము రామపాద సేవా దురంధరుడై ఆయన నామాన్ని నిరంతరం జపించే చిరంజీవి, భవిష్యత్ బ్రహ్మ అయిన హనుమంతుని దర్శించినా, ఆయన వాహనంపై కొలువై ఉన్న స్వామివారిని దర్శించినా విశేష పుణ్యఫలం కలుగుతుందని పురాణ, ఇతిహాసాలు చెప్తున్నాయన్నారు

# విజయవాడ వార్త

## అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు

**తిరువూరు, మే 7, ప్రభాతవార్త :** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక సుందరయ్య పి శ్రీనివాసరావు దేశం కోసం అల్లూరి సీతారామరాజు చేసిన ప్రాణత్యాగం గురించి బోదించారు. జెవివి నాయకులు ఎం హరికృష్ణ,



విజ్ఞాన కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ప్రజా సంఘాల నాయకులు ఎం రాంప్రదీప్, కె.పాపారావు, ఎస్ జగన్మోహన్‌రావు, పి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌వాడక నిర్మూలనపై అవగాహనర్యాలీ

**పెనమలూరు మే 7,ప్రభాతవార్త :** డ్రగ్స్ భావితరం భవిష్యత్తును కాలరాస్తుందని మత్తు మీ జీవితాలను చిత్తు చేస్తుందని మత్తు పానీయాలను అలవాటు చేసుకోవద్దని ఐపియస్ ఆకేరవికృష్ణ సూచించారు. గంగూరు ధనేకుల ఇంజనీరింగు కళాశాలలో బుధవారం యువత డ్రగ్స్ వినియోగం తద్వారా భయానక పరిస్థితులపై అవగాహనార్యాలీని ప్రారంభించారు. కృష్ణాజిల్లా ఎస్పీ గంగాధరరావు




మాట్లాడుతూ డ్రగ్స్‌కి బానిసలుగామారి విద్యార్థులు తమ జీవితాలను పాడుచేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. మత్తులో యువత సమయాన్ని వృథాచేకుంటున్నారని ఎన్‌డిపిఎస్ చట్టాలు కఠినంగా ఉన్నాయని ఒక్కసారి జైలుకెళ్తే జీవితం నాశనమవుతుందని విద్యార్థులకు హెచ్చరికలు చేసారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించాలన్న రూపకర్త విద్యార్థేనని హితవు పలికారు.

# గ్యాస్ సిలెండర్ ప్రమాదంపై అవగాహన



**తిరువూరు, మే 7, ప్రభాతవార్త :** ప్రజలు గ్యాస్ సిలెండర్ ప్రమాద సమయంలో ఎలా ఎదుర్కొనాలో అవగాహన కార్యక్రమం తిరువూరు రెవెన్యూ కార్యాలయం వద్ద బుధవారం ఆర్డీవో కె మాధురి ఆధ్వర్యంలో అగ్నిమాపక శాఖ ఎస్సై డి రాంబాబు పర్యవేక్షణలో అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్ శాఖ, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఐఎస్ఐ మార్క్ దుర్వినియోగం

### - కత్తిపూడిలోని దేవి ఇండస్ట్రీస్‌పై బిఐఎస్ అధికారుల దాడిలో పట్టుబడ్డ నకిలీ స్టిక్కర్లు

**విజయవాడ, మే 7, ప్రభాతవార్త :** ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తులపై ఐఎస్ఐ మార్క్ దుర్వినియోగం గురించి ఫిర్యాదు తమకు అందగానే బిఐఎస్ అధికారులు హుటాహుటిన కాకినాడ జిల్లా కత్తిపూడిలోని దేవి ఇండస్ట్రీస్‌పై తనికీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో దేవి ఇండస్ట్రీస్ సంస్థ లైసెన్స్ లేకుండానే ఐఎస్ఐ మార్క్ వున్న 200 ఎంఎల్ పిఇ పౌచ్‌లను తయారు చేసి నిల్వ చేసినట్లు బిఐఎస్ అధికారులు కనుగోన్నారు. వాటిని సీజ్ చేసి విజయవాడ బిఐఎస్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా దోషులపై కోర్టుకు ఫిర్యాదు చేస్తామన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి నకిలీ కి పాల్పడితే కఠినంగా జరిమానాలు విధిస్తామని ఈ అంశాన్ని దృష్టిలో వుంచుకుని బిఐఎస్ తయారీదారులు లైసెన్సింగ్ నిబంధనలు పాటించాలని అధికారులు వెల్లడించారు. బిఐఎస్ కేర్ యాప్ ద్వారా సర్టిఫైడ్ ఉత్పత్తుల వివరాలను ధృవీకరించు కోవాలన్నారు.






# పదవ తరగతిలో జిల్లాకే గర్వకారణం శ్రీచైతన్య స్కూల్ విద్యార్థి వార్షత్

### -ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్

**ఎ కొండూరు, మే 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం టౌన్‌లోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థి 2024-25 విద్యా సంవత్సరం ఫలితాల్లో టెన్త్ క్లాస్ విద్యార్థి వీరంకి వార్షత్ 597 మార్కులు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ రత్నదుర్గ స్టాఫ్ తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ వల్ల ఈ విజయం సాధ్యమైందని, మైలవరం టౌన్‌కే కాకుండా ఎన్‌టిరా జిల్లాకే గర్వకారణమని



597మార్కులు సాధించి ఎన్‌టిఆర్ జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా నిలిచాడు. ఈ సందర్భంగా వార్షత్‌ను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట ప్రసాద్ తన క్యాంప్ ఆఫీసులో వార్షత్‌ను పేరెంట్స్ శ్రీధర్, చంద్రిక స్కూల్ ప్రిన్సిపాల్ రత్నదుర్గ స్టాఫ్‌ను సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాలోనే శ్రీచైతన్య స్కూల్‌కు చెందిన విద్యారిద వార్షత్ ఎమ్మెల్యే ప్రిన్సిపాల్, స్టాఫ్ నిబద్ధత, పనితీరు, క్రమశిక్షణను ప్రశంసించారు. ఇంకా భవిష్యత్‌లో ఈ శ్రీచైతన్య స్కూల్ ఎన్నో ర్యాంకులు సాధించాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థి వార్షిత్‌ను తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ రత్నదుర్గ, స్టాఫ్‌ను ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ అభినందించి స్వీట్లు పంచారు. ప్రిన్సిపాల్ రత్నదుర్గ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట, మే 7 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా నరసరావు పేట నియోజకవర్గానికి సంబంధించి వివిధ అభివృద్ధి పనులపై ఆయనతో చర్చించారు. అదే విధంగా నియోజక వర్గానికి అవసరమైన నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో క్రిటికల్ కేర్ యూనిట్‌ను త్వరగా పూర్తి చేసేందుకు సహకారం అందించాలని కోరారు. నియోజకవర్గంలో పేదల ఇళ్ళ స్థలాలకు సంబంధించి ఉన్న సమ్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దేశిరెడ్డి చిన్నపరెడ్డి, బంగారయ్య, షేక్.బాజీ తదితరులు ఉన్నారు.

# జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

**మాచర్ల, మే 7 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలం శిరిగిరిపాడులో వేంచేసియున్న వీరాంజనేయస్వామి వారి జయంతి సందర్భంగా మే 19 నుంచి 22 వరకు జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. బుధవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో టోర్నమెంటుకి సంబంధించిన పోస్టర్స్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని ఆయన వివరించారు. జాతీయ స్థాయిలో మహిళా, పురుషుల విభాగంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కళ్లం రామాంజనేయరెడ్డి, శిరిగిరిపాడు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# విజయవాడలో అల్ట్రా మోడ్రన్ లాజిస్టిక్స్ ప్రారంభం

**విజయవాడ, మే 7, ప్రభాతవార్త :** విజయవాడలో తమ అత్యాధునిక అల్ట్రా మోడ్రన్ లాజిస్టిక్సు పార్కు ప్రారంభించినట్లు దేశంలోని ప్రముఖ సరఫరా చైన్ సెఫెక్స్‌ప్రెస్ సంస్థ నిర్వహకులు తెలిపారు. వ్యూహాత్మకంగా చెన్నై కోల్‌కత్తా హైవేపై గన్నవరం మండలం సవరగూడెం వద్ద ఏర్పాటు చేసిన ఈ సంస్థ ప్రారంభోత్సవానికి పలువురు ప్రముఖులు, సంస్థ నిర్వహకులు పాల్గొన్నారు.

# ప్రవేశపరీక్షలకు సాధనతోకూడిన విద్యనభ్యసించాలి

**పెనమలూరు మే 7,ప్రభాతవార్త :** ప్రవేశపరీక్షలలో విజయం సాధించాలంటే లక్ష్యసాధన అవసరమని ఏకాగ్రత,పట్టుదల కలిగి ఉంటే అవే నిన్ను విజయాల వెంబడి నడిపిస్తాయని సిద్దార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు అన్నారు.





సిద్దార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇంజనీరింగు ప్రవేశాల కోసం నిర్వహించిన సిద్దార్థ ఇంజనీరింగు ప్రవేశపరీక్ష ఎస్ఈఈఈ 2025 ఫలితాలను బుధవారం విడుదల చేసింది. విజయం సాధించిన విద్యార్థులకు యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపింది. అధ్యక్షులు ఎం.రాజయ్య మాట్లాడుతూ సిద్దార్థ అకాడమీ అన్నివర్గాల ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల ద్వారా గుణాత్మక విద్యను అందిస్తున్నామన్నారు. ప్రవేశ పరీక్షలో వచ్చిన ర్యాంక్ ఆధారంగా అడ్మిషన్ కౌన్సలింగ్ మే12 నుండి 17వరకు జరుగుతాయని తెలిపారు. వైస్‌ఛాన్సలర్ పి.వెంకటేశ్వరరావు,ప్రో వైస్ ఏ.వి .రత్నప్రసాద్,రిజిస్ట్రార్ ఎం.రవిచంద్ లు ర్యాంక్‌కార్డులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.


# నాగరాజుకు వైకాపా నేతలను విమర్శించే హక్కు లేదు

### -ఎ కొండూరు మండల వైకాపా అద్యక్షుడు భూక్యా గనియా

**ఎ కొండూరు, మే 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చైతన్యనగర్‌కు చెందిన భూక్యా నాగరాజు అంతర్‌రాష్ట్ర దొంగ అని అతని నేర చరిత్ర రాష్ట్రంలోని అనేక జిల్లాల్లోని పోలీస్‌స్టేషన్లలో బంగారం మరియు వివిద చోరీ




కేసుల్లో అరెస్టయ్యి బెయిల్‌పై తిరుగుతున్నాడని, ఈ అంతర్‌రాష్ట్ర దొంగ వైకాపా నేత అని చెప్పుకోవడం హక్కులేదని సిగ్గుమాలిన చర్య అని నాగరాజుకు వైకాపాతో ఎటువంటి సంబంధం లేదని ఎ కొండూరు మండల వైకాపా అద్యక్షుడు భూక్యా గనియా మంగళవారం మీడియా సమావేశంలో తెలిపారు. ఎ కొండూరు మండలం రేపూడి గ్రామంలో ఒక రైతు మామిడి తోటలో శనివారం జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో నాగరాజు వచ్చి పార్టీ శ్రేణులను ఉద్దేశించి దుర్భాషలాడుతూ కించపర్చడం పార్టీ శ్రేణులను ఇంకా ఇతర నేతలను అగౌరవ పరుస్తూ అసభ్య పదజాలంతో ధూషించటాన్ని పార్టీ ప్రతిష్టను దిగజార్చే విధంగా మాట్లాడే హక్కు నాగరాజుకు లేదని పరువు నష్టం దావా వేస్తామని గనియా పేర్కొన్నారు. ఈ అంతర్‌రాష్ట్ర దొంగ నాగరాజు శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అమరావతి రాజధాని పుననిర్మాణం సభకు వెళ్లే బస్సుల వద్ద పసుపు కండువా వేసుకుని బస్సుల వద్ద నిలబడి జెండా ఊపిన విషయాన్ని ఈ సందర్భంగా గనియా ఉటంకించారు. అలాగే మండలంలోని మరొక కూటమి నాయకుడు నరెడ్ల తిరుపతి రెడ్డి అనే వ్యక్తి కూడా విస్తృతస్థాయి సమావేశం వద్దకు వచ్చి నేతలను కించపర్చి మాట్లాడటం భావ్యం కాదని అంతర్‌రాష్ట్ర దొంగ నాగరాజు కూటమి నాయకుడు ఎన్ తిరుపతిరెడ్డిలపై



చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా వైకాపా అధ్యక్షుడు దేవినేని అవినాష్‌కు తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్‌కు ఫిర్యాదు చేసినట్లు గనియా తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో వైకాపా రాష్ట్ర నాయకుడు నరెడ్ల వీరారెడ్డి, వైకాపా జిల్లా మరియు ఎస్సీ సెల్ నాయకుడు కోటపుల్లారావు తుమ్మూరు వెంకటేశ్వర రెడ్డి (ఇంజనీర్ రెడ్డి) పాల్గొన్నారు.

# సూత్రా ఎగ్జిబిషన్లో వేసవి ప్రత్యేక వస్త్రశ్రేణి



**విజయవాడ, మే 7, ప్రభాతవార్త :** వేసవికి తగ్గ వస్త్రధారణకు కావాల్సిన వస్త్రశ్రేణిని సూత్రా ఫ్యాషన్ ఎగ్జిబిషన్ అందిస్తుందని సూత్ర రీజినల్ కోఆర్డినేటర్ ఉమేష్ మాంద్య తెలిపారు. విజయవాడ శ్రీశేషసాయి కళ్యాణ వేదికలో బుధవారం ఈ ప్రారంభోత్సవంలో అతిథులుగా విఎస్, మోదడుగు విజయలక్ష్మి, ఎఎన్ కూనజ్యోతి, బి అనిత, పి రూపలావణ్య, వాణి ఉషశ్రీ, వి మాలతి లు ప్రారభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మే 7,8, తేదీల్లో రెండు రోజులపాటు ఉదయం 10 నుండి రాత్రి 9 వరకు నిర్వహిస్తామని, దేశంలో పేర్గాంచిన ఆధునిక ఫ్యాషన్స్ వస్త్ర సంస్థలతో పాటు హెర్సా ఖీ, ఎస్‌జెఎస్. టెక్నో డార్జి, మహాలక్ష్మి తదితర జ్యూయల్స్ సంస్థలు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయన్నారు.

# విజయవాడలో అల్ట్రా మోడ్రన్ లాజిస్టిక్స్ ప్రారంభం

**విజయవాడ, మే 7, ప్రభాతవార్త :** విజయవాడలో తమ అత్యాధునిక అల్ట్రా మోడ్రన్ లాజిస్టిక్సు పార్కు ప్రారంభించినట్లు దేశంలోని ప్రముఖ సరఫరా చైన్ సెఫెక్స్‌ప్రెస్ సంస్థ నిర్వహకులు తెలిపారు. వ్యూహాత్మకంగా చెన్నై కోల్‌కత్తా హైవేపై గన్నవరం మండలం సవరగూడెం వద్ద ఏర్పాటు చేసిన ఈ సంస్థ ప్రారంభోత్సవానికి పలువురు ప్రముఖులు, సంస్థ నిర్వహకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్థిక సాయం పేదల ప్రాణాలు నిలబెడుతుంది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే7,ప్రభాతవార్త:** అత్యవసర వైద్యచికిత్సల నిమిత్తం ప్రభుత్వం అందించే ఆర్థికసాయం పేదల ప్రాణాలు నిలుపుతుందని, అనారోగ్యసమస్యలతో బాదపడుతూ ఖరీదైన వైద్యసేవలు పొందలేని పేద,మద్య తరగతి కుటుంబాలవారిని ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందని




మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ పరిధిలోనిపలువురు పేదలకు ప్రభుత్వం మంజూరుచేసిన సియంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. 25మంది లబ్దిదారులకు రూ 34.92 లక్షల విలువైన చెక్కులను, ముందుస్తు వైద్యసేవలకు అవసరమైన రూ 5లక్షల ఎల్ఓసిని ప్రత్తిపాటి లబ్దిదారులకు అందించారు. అనారోగ్యసమస్యలతో బాదపడేవారికి మెరుగైన వైద్యం అందించి వారిని జాగ్రత్తగా చూసుకోవలసిన భాద్యత కుటుంబసభ్యులపైనే ఉందని ప్రత్తిపాటి సూచించారు. పేదల ప్రాణాలు నిలబెట్టే ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీని గత ప్రభుత్వం నిలిపివేసిందని, దానితో లక్షలాది పేద,మద్య తరగతి కుటుంబాలవారు మెరుగైన వైద్యసేవలు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రత్తిపాటి ఈ సందర్భంగా వివరించారు. ప్రజల ప్రాణాలు కాపాడాలన్న సదుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సియంఆర్ఎఫ్ పంపిణీని పునరుద్దరించిందని అన్నారు. నియోజకవర్గంలో ఎవరూ అనారోగ్య సమస్యలతో బాదపడకూడదని, అర్హతకలిగిన ప్రతి కుటుంబానికి సియంఆర్ఎఫ్ సాయం అందేలా చూస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, కామినేని సాయిబాబు, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, గంగా శ్రీనివాసరావు, గుర్రం నాగపూర్ణచంద్రరావు, టిడిపి మహిళా కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల్లో తనిఖీలు

**ఈపూరు,మే7,ప్రభాతవార్త:** మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేనియెడల కఠిన చర్యలు తీసకోవడం జరుగుతుందని ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండలకేంద్రమైన ఈపూరు. ముప్పాళ్ళ గ్రామం, రొంపిచర్ల గ్రామం, ఆరేపల్లి గ్రామాల్లోని పలు వైన్స్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో అమ్మవారి జయంతి ఉత్సవాలు



**పొన్నూరు, మే 6,ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో అమ్మవారి జయంతి సందర్భంగా అమ్మవారికి విశేషార్చనలు, అభిషేకాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. త్రిశక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని జయంతి రోజు దర్శించుకొంటే సర్వసుఖాలు, శుభాలు కలుగుతాయని అర్చకస్వామి వివరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ నేతృత్వంలో సభ్యులు యామా రాము, కాంతారావు, కోట గుప్తా, మోహనరావు, అరవింద్, రమేష్, అవ్వారు వెంకటేశ్వరరావు తదితరులు ఏర్పాట్లు చేశారు.

# జగనన్న కాలనీ సమస్యలు పరిష్కరించాలి

**-కాలనీని పరిశీలించిన మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ రూత్‌రాణి**

**పొన్నూరు, మే 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చింతలపూడి జగనన్న కాలనీని



బుధవారం మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి సందర్శించి పరిశీలించారు. కాలనీలో పలు సమస్యలు తిష్టవేసి ఉన్నాయని వాటిని ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాలనీలో రోడ్లు, డ్రెయినేజి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు. కాలనీకి ఆనుకొని ఉన్న క్రిష్టియన్ స్మశాన వాటికకు మధ్యలో గోడ నిర్మాణం చేయాలని కోరారు. ప్రస్తుతం వేసవి కాలం కాబట్టి కాలనీలో రోడ్ల నిర్మాణానికి అనువుగా ఉంటుందని చెప్పారు. ఇక్కడ గుర్తించిన సమస్యలను ఉన్నతాధికారులకు విన్నవిస్తామని రూత్‌రాణి చెప్పారు.

# వేసవి దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డిఎమ్‌హెచ్‌వో

**యడ్లపాడు, మే 7, ప్రభాతవార్త :** వేసవి కాలం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న సందర్భంగా ఇంటి నుండి బయటకు వచ్చే సమయంలో విధిగా వాటర్ బాటిల్, గొడుగును వెంట బెట్టుకొని



వెళ్ళాలని పల్నాడు జిల్లా డిఎమ్‌హెచ్‌వో బి రవి తెలిపారు. బుధవారం అయన స్దానిక ప్రాధమిక వైద్యశాలను పరిశీలన నిమిత్తం విచ్చేసిన తరుణంలో పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ వేసవి దృష్ట్యా అధికంగా తాగే కొబ్బరి బోండాలు తాగుతామని, వాటిని తాగిన వెంటనే పగలు కొట్టిపడేయాలని, అలాకాకుండా పక్కన పడేస్తే బోండాలలో నీరు నిల్వచేరి అందులో వర్షం నీరు చేరి దోమలు వ్యాప్తి చెందటం వల్ల డెంగ్యూ జ్వరాలు వ్యాపించే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం వైద్యశాలలో వచ్చే వారికి డిజిటల్ రికార్డులు తయారు చేస్తున్నామని, వీటి వల్ల మీరు ఏ ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లిన వెంటనే అధార్ కార్డుద్వారా మీ వివరాలు పూర్తిగా వస్దాయిని, ఇక్కడే కాకుండా దేశ వ్యాప్తంగా ఏ వైద్యశాలలోనైనా మీపూర్తి వైద్య సంబంధించిన వివరాలు రావటం జరుగుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రధాన మంత్రి జన అరోగ్య యోజన ద్వారా బీపిఎల్ కుటుంబాలు తప్పని సరిగా నమోదు చేసుకోవాలని, ఇంటింటికి అశా వర్కర్‌లు వచ్చి వివరాలు సేకరిస్తారని వారికి వివరాలు ఇచ్చి సహకరించాలన్నారు. రెండో పధకం ప్రధాన మంత్రి అరోగ్య జన యోజన కార్డు వల్ల ఉపయోగ ఇతర రాష్ట్రాలకు వెళ్లిన సమయంలో వైద్య సమస్యలు వచ్చిన ఈ రికార్డులు ఉపయోగ పడతాయన్నారు. అదేవిధంగా వయోజన కార్డులను 70సంవత్సరాలు పై బడిన వారికి అందజేయటం జరుగుతుందన్నారు. ఇది అందరికి వర్తిస్తుందన్నారు. దీనిని సద్వినియోగ పర్చుకోవాలని, ఇంటింటికి అశా వర్కర్‌లు వచ్చి పూర్తిస్దాయిలో కుటుంబ సభ్యుల పూర్తి స్దాయి అరోగ్య రికార్డులు తయారు చేస్తారని, అదేవిధంగా వైద్యశాలలో ఉచితంగా మూడు రకాల క్యాన్సర్ పరీక్షలు నిర్వహించుతారని, వారికి అవసరమైన చికిత్సలు నిర్వహించుతారని, ఇటువంటి వ్యాధులు ఎంత త్వరగా గుర్తించితే అంత త్వరగానే చికిత్స ద్వారా తగ్గించుకోవచ్చునన్నారు.

# అల్లూరి పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తి

**-ఎంపీపీ భీమవరపు పద్మావతి**

**కొల్లిపర,మే 7 ప్రభాతవార్త:** ఆంగ్లేయులపై అల్లూరి చేసిన పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.



సీతారామరాజు చిత్రపటానికి ఎంపీపీ పద్మావతి,ఎంపీడీవో విజయలక్ష్మి మండల పరిషత్ సిబ్బందితో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం యువతకు ఆదర్శమని కొనియాడారు,కార్యక్రమంలో పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి,ఈవోపిఆర్‌డి భార్గవ్,సీనియర్ అసిస్టెంటు శ్రీనివాసమూర్తి,ఏపిఓ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తిప్రపత్తులతో స్వామి, అమ్మవార్లకు తిరుమంజనోత్సవం

**పొన్నూరు, మే 6,ప్రభాతవార్త:** స్థానిక సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మి



సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారికి స్నపన తిరుమంజనోత్సవం నిర్వహించారు. తిరుమంజనోత్సవంలో భాగంగా తిరుమలకు చెందిన అలంకార రత్న ఎన్‌వివిఎన్ దీక్షితులు(వరయ్య) సమర్పించిన పలు అలంకార సమాగ్రిని తిరుమంజనోత్సవ కార్యక్రమంలో అలంకరించారు. అలంకరణ వస్తువులు నామము, శంఖుచక్రములు, కలశములు, ముఖమల్ గుడ్డ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు ఈ అలంకరణను తనివీర చూసి భక్తిపారవశ్యం పొందారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకస్వాములు గోవర్ధనం రామకృష్ణ, రొంపిచర్ల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అసిస్టెంట్ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# విద్యార్ధి తేజ మృతిపై కేసు నమోదు

**యడ్లపాడు, మే 7, ప్రభాతవార్త :** దాసరిపాలెం గ్రామానికి చెందిన కొర్నెపాటి మహేష్ కుమారుడు తేజ(ఇంజనీరింగ్ విద్యార్ది) అనుమానాస్పద మరణానికి సంబంధంన ఫిర్యాదు అందిందని ఎస్సై టి శివరామకృష్ణ తెలిపారు. అయన ఇచ్చిన ఫిర్యాదు అధారంగా తేజ తనస్నేహితుడు కోటిరెడ్డి కలిసి 5వ తేది రాత్రి చదువుకోవడానికి చోడవరంలోని అతని గదికి వెళ్లాడని, మరుసటి రోజు 6వ తేది ఉదయం తేజ స్నేహితులు ఫిర్యాదు వద్దకు వచ్చి తేజ మరియు కీర్తన ఇద్దరూ పెద్దలు వారి ప్రేమను ఒప్పుకోరేమోనని భావించి అత్మహత్య చేసుకోవాలి అనే ఉద్దేశంతో బాల కుటీర్ స్కూల్ వెనుక వైపు ఉన్న క్వారీ నీటి గుంటలో దూకారని, తాము కీర్తనను కాపాడామని, కానీ తేజ కనిపించలేదని తెలిపారన్నారు. వెంటనే ఫిర్యాది సంఘటనా స్దలానికి చేరుకొని పరిశీలించగా క్వారీ నీటి గుంట వద్ద తేజ చెప్పులు కనిపించాయని, గ్రామస్దుల సహాయంతో క్వారీ గుంతలో నీటిని తోడించడంతో తేజ మృతదేహం బయటపడింది. ఈ సంఘటనపై ఫిర్యాధి మహేష్ కీర్తన, తేజ స్నేహితులైన కోటిరెడ్డి మరియు చందులపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు ఇవ్వగా అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేయటం జరిగిందని, విచారణ ప్రారంబించామని తెలిపారు.

# పెదనందిపాడులో వైభవంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు



**పెదనందిపాడు మే 7 (ప్రభాతవార్త)** పెదనందిపాడు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో బుధవారం అమ్మవారి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు పి శరత్ కుమార్ శర్మ. పి పట్టాభి రామారావు శర్మలు అరవపల్లి కృష్ణమూర్తి లక్ష్మి. తన్నీరు సుబ్బారావు సీతామహాలక్ష్మి దంపతులచే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకాలు. కుంకుమార్చనలు . పుష్పార్చనలు. ఘనంగా నిర్వహించారు. శ్రీ వాసవి కన్య పరమేశ్వర అమ్మవారి కి 108 రకాల ప్రసాదాలతో నైవేద్యం. అమ్మవారి చాలీషా కార్యక్రమాన్ని 19సార్లు ఘనంగా నిర్వహించారు. సాయంకాలం 108 మంది పుణ్యస్త్రీలతో 108 జ్యోతులతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి గ్రామ వీధులలో ఊరేగించారు. అనంతరం అమ్మవారి కి హారతులు. అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కొత్త శ్రీధర్. సకలావీరేంద్ర గుప్తా. దాసరి వాసుదేవరావు. అరవపల్లి రాంబాబు. శ్రీరామ్ నాగేశ్వరరావు. పొత్తూరి సత్యనారాయణ.ఆతుకూరి తేజ. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలి

**-మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్**



**పొన్నూరు, మే 6,ప్రభాతవార్త:** పదోతరగతి సప్లమెంటరీ పరీక్షలకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయ భాస్కర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు, వెల్లలూరు పాఠశాలను సందర్శించారు. అక్కడ పదోతరగతి విద్యార్థులకు జరుగుతున్న తర్ఫీదు గురించి వాకబు చేశారు. సప్లమెంటరీ పరీక్షల్లో ప్రతి విద్యార్థి తప్పని సరిగా ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు చెప్పే విషయాలను సక్రమంగా గుర్తించి ఉత్తీర్ణత సాధించే విధంగా నడుచుకోవాలని సూచించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు సంబంధించిన వివరాలను ఎంఈవోకు తెలియజేశారు.

# ముగిసిన వీరబ్రంహ్మేంద్రస్వామి వారి అరాధన ఉత్సవాలు



యడ్లపాడు, మే 7, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం, సొలస గ్రామాలలోని శ్రీగోవిందమాంబ సమేత వీరబ్రంహ్మేంద్ర స్వామి వారి అరాధన ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈ నెల 4వ తేది అదివారం నుండి ప్రారంభమైనాయి. చివరి రోజు బుధవారం స్వామి వారి తపస్సమాది వహించిన రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరిగిందన్నారు. కార్యక్రమాలన్నింటిని, అయా గ్రామాల పెద్దలు, భక్తులు సమిష్టిగా కలిసికట్టుగా నిర్వహించారు. భక్తుల సందడి, మంగళ వాయిద్యాల నినాదం మధ్య ఉత్సవాలు అధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

# కన్నెగంటి హనుమంతు స్పోర్ట్స్ జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాసగుప్తా నియామకం

**నరసరావుపేట, మే 7 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఫ్రీడం ఫైటర్ కన్నెగంటి హనుమంతు మెమోరియల్ స్పోర్ట్స్ పల్నాడు జిల్లా అధ్యక్షునిగా కె.ఎం.ఎన్.వి.శ్రీనివాసగుప్తా ఎంపికయ్యారు. వారికి నియామకపత్రాలను బుధవారం అందజేశారు. రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ చెన్నంశెట్టి చక్రపాణిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఛైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఏడాది విద్యార్థులకు మానసిక



ఉల్లాసం, శారీరక సామర్థ్యం కొరకు స్పోర్ట్స్ నిర్వహిస్తూ ఉంటామన్నారు. యువతీ యువకులకు ఆటలలో మంచి శిక్షణ ఇచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసగప్తా మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ ప్రతినిధులు శ్రీనివాసరావు, సి.హెచ్.శ్రీనివాసరావు, డాక్టర్ కె.నాగేశ్వరరావు, జవహర్, కోటేశ్వరరావు, రాయల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో లక్ష మల్లెలార్చన



**పొన్నూరు, మే 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండముది గ్రామంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో స్వామివారి వార్షికోత్సవం సందర్భంగా లక్ష మల్లెలార్చన కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఉదయం స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. మల్లెలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. సాయి మందిరం కమిటి సభ్యులు భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

# వాసవీ అమ్మవారి జయంతి సందర్బంగా చీరె,సారె,పూలు, పసుపు అందచేసిన వాసవి క్లబ్ సభ్యులు

**చిలకలూరిపేట,మే7,ప్రభాతవార్త:** శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా వాసవిక్లబ్ తరుపున పట్టణంలోని చౌత్రా సెంటర్‌లో వేంచేసియున్న అమ్మవారి ఆలయంలో అమ్మ వారికి చీరె,సారె,పూలు, పసుపు, కుంకుమలు క్లబ్ అధ్యక్షులు ఐతా వెంకట ప్రసాద్, కార్యదర్శి కొత్తమాసు పూర్ణచంద్రరావు, కోశాధికారి శనగపల్లి వెంకటేశ్వర రావు, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం, అన్నా కోటేశ్వరరావు, పొట్టి సుబ్బారావు, మల్లిఖార్జునరావు, కొత్తమాసు జగన్మోహన్‌రావులు అందచేశారు.



# ఎస్ఎస్ఎన్ కళాశాలలో విజయవంతమైన జాబ్ మేళా

**నరసరావుపేట, మే 7 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాలలో బుధవారం నిర్వహించిన



జాబ్ మేళా విజయవంతమైంది. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు నియామకపత్రాలను అందజేశారు. జాబ్‌మేళాలో మొత్తం 32 మంది పాల్గొన్నట్లు తెలిపారు. వారిలో 11 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని వివరించారు. దివీస్ కంపెనీ ప్రతినిధులు ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ సుధీర్, వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాససాయి, దివీస్ సంస్ద ప్రతినిధులు హరికృష్ణ, ఆదిలక్ష్మి, శ్రావణి, సదాశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ ముగిసేవరకు రాజకీయాలకు తావులేదు

**-కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్**



**పొన్నూరు, మే 6,ప్రభాతవార్త:** భారత సరిహద్దులో పాక్ ప్రేరిపిత టెర్రరిజంపై భారత్ సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ముగిసేవరకు రాజకీయాలకు గానీ, మత విద్వేషపు వ్యాఖ్యలకు గానీ తావివ్వరాదని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్ అన్నారు. యావత్ భారతదేశం మొత్తం భారత సైన్యం విజయం సాధించే వరకు మద్దతుగా నిలవాల్సిన తరుణమన్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిచర్యగా ఆపరేషన్ సింధూర్ తొలి అడుగులోనే విజయాన్ని అందుకున్న భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అత్యంత దుర్మార్గమైనదన్నారు. దానికి ప్రతిగా నేడు భారత్ పీఓకేలోని ఉగ్రమూకలకు తగిన రీతిన సమాధానం చెప్పారన్నారు. దేశ భద్రత విషయంలో రాజీలేని, రాజకీయాలకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. యుద్ధసమయంలో ప్రాంత, మత, కుల, లింగ విబేధాలకు తావులేదన్నారు. ఐక్యతే విజయానికి తొలిమెట్టని చెప్పారు. జాతియావత్తు ఉగ్రవాదానికి శాశ్విత పరిష్కారం దిశగా ఈ ఆపరేషన్ కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నట్లు దిలీప్ తెలిపారు.

# భూసార పరీక్షలతో రైతులకు మేలు : డీడీఏ ఎం శివకుమారి

నూజెండ్ల,మే7,ప్రభాతవార్త: భూసార పరీక్షల కొరకు నిర్దేశించిన లక్ష్యం మేరకు మట్టి నమూనాలను సేకరించి త్వరితగతిన పూర్తి చేయాలని డీఆర్సి డీడీఏ ఎం. శివకుమారి తెలిపారు. మండలంలోని ఉప్పలపాడు, తలార్లపల్లి రైతు సేవా కేంద్రా పరిధిలో సిబ్బంది చేపడుతున్న మట్టి నమూనాల సేకరణ కార్యక్రమాన్ని డీడీఏ శివకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రైత ులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మట్టి నమూనా పరీక్షల అనంతరం భూమి సారం మేరకు ఎరువులు వాడాల్సి ఉంటుందని తద్వారా భూమి ఆరోగ్యం ఉండేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.



కార్యక్రమంలో ఏఈవోఓ ఎలీషా, బి. అప్పారావు, విహెచ్ఏ తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

**వినుకొండ మండలం.....** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ రైతుల పొలాల్లో రైతులకు భూసార పరీక్షల మట్టి నమూనా సేకరణ విధానం దాని ఆవశ్యకత గూర్చి డిడిఏ ఎం.శివకుమారి, మండల ఏవో వరలక్ష్మి పరిశీలించారు. సాయిల్ టెస్ట్‌ల ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. భూసార పరీక్షల అనంతరం రైతులకు సాయిల్ హెల్త్‌కార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో సునీత, గ్రామ వ్యవసాయాధికారి భార్గవి సాయిరాం సింగ్, ఉద్యాన అధికారి, రైతులు పాల్గొన్నారు.

# ఏపిఎస్ ఆర్టీసీ డిస్పెన్సరీ భవనం ప్రారంభం

**నరసరావుపేట, మే 7 ప్రభాతవార్త :** ఏపిఎస్ ఆర్టీసీ డిస్పెన్సరీ బిల్డింగ్‌ను బుధవారం సంస్ద ఛైర్మన్ ద్వారకా తిరుమలరావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొన్నారు. ఎస్.సురేష్‌రెడ్డి, సంస్ధ ఈడి, సిఎంఓ, డిపిటిఓ ఎం.మధు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా రవాణాశాఖను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సంస్ద ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ప్రజలకు సేవలు అందించడంలో ఆర్టీసీ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి వివిధ సంక్షేమ కార్యక్రమాల వివరాలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.



# నేడు ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవం

**పొన్నూరు, మే 6,ప్రభాతవార్త:** స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయ ప్రాంగణంలో కొలువై ఉన్న దశావతారముల దేవాలయం గురువారం నూతన ధ్వజస్థంభాన్ని ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట



అమర్నాథ్ తెలిపారు. అందుకు సంబంధించిన పూజాధికార్యక్రమాలు గత రెండు రోజుల నుంచి జరుగుతున్నాయన్నారు. ధ్వజస్థంభ దాతలు అయిన తాడేపల్లి సత్యమూర్తి దంపతులు ఈ పూజాకార్యక్రమాల్లో పాల్గొని భక్తిప్రపత్తులు చాటుకొంటున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొంటారన్నారు. ఉదయం 7.20గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరుకావాలని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కార్యనిర్వహణాధికారి కోరారు. దాతలు సహకరిస్తే దేవాలయాలను అపురూపంగా, ప్రశాంతమైన ఆధ్యాత్మిక కేంద్రాలు, తీర్థాలుగా తీర్చిదిద్దవచ్చున్నారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు దేవాలయాలు నిలయాలని, ప్రతీకలని చెప్పారు.

# ఘనంగా డాక్టర్ చదలవాడ ఆదిత్య జన్మదిన వేడుకలు

**నరసరావుపేట, మే 7 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తనయుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. రక్తదానాన్ని పార్టీ కార్యకర్తలు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవలు అందించేందుకు తమ కుటుంబం ఎప్పుడూ ముందుంటుందన్నారు. సేవా కార్యక్రమాలలో చురుగ్గా ఉండే డాక్టర్ చదలవాడ ఆదిత్య భవిష్యత్తులోనూ పేద ప్రజల కోసం ముందుకు సాగాలన్నారు. డాక్టర్ ఆదిత్య మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించండి

### -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరుతూర్పు, మే7, ప్రభాతవార్త:** భారతదేశం వేదభూమి అని, ఆలయాల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని గుంటూరు తూర్పు



ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. బుధవారం స్థానిక దేవాదాయ శాఖ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాలయాల అభివృద్ధి, పునరుద్ధరణ కోసం రూ.134 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. దేవాలయాల భూముల రికార్డుల డిజిటలైజేషన్ పక్కాగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఆక్రమణకు గురైన దేవాదాయ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఆదాయయంలేని దేవాలయాలు, వాటి పరిధిలో నిర్వహించే కల్యాణ మండపాలు, సత్రాల అభివృద్ధికి సీఎస్ఆర్ ఫండ్స్ వినియోగిస్తామని చెప్పారు. తద్వారా భక్తులకు మెరుగైన సేవలందించే అవకాశం కలుగుతుందన్నారు. ఆలయాల జీర్ణోద్ధరణ ద్వారా ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక బాలాలయం నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. దేవాలయాల్లో భద్రతను పెంచడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వేసవిలో మంచినీరు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు.

## ఎన్ఎస్‌పి కాలనీవాసులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట, మే 7 ప్రభాతవార్త : ఎన్ఎస్‌పి కాలనీవాసులకు అండగా ఉంటామని, ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ప్రజా సంఘాల నాయకులతో కలిసి నివాసితులు ఎమ్మెల్యే అరవింద్‌బాబుకు తమ సమస్యలను వివరిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇంటి స్థలాలను అందించే బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే



అరవింద్‌బాబు తెలిపారు. నివాసితులకు సంబంధించి సమస్యను కలెక్టర్‌కు తెలియజేసి పరిష్కరించేందకు కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లపాటి రామారావు, కృష్ణ, బోరుగడ్డ అంబేద్కర్, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు భరోసా సీఎం సహాయ నిధి

**మాచర్లటౌన్, మే 7 ప్రభాతవార్త:** బాధిత కుటుంబాల పాలిట భరోసా సీఎం సహాయ నిధి అని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.7 లక్షలు విలువ చేసే సీఎంఆర్ఎఫ్ నగదు చెక్కులను బాధితులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉండి, హాస్పిటల్ బిల్లులు



కట్టలేని పేదలకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని ఆయన చెప్పారు. నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు దాదాపు 300 మందికి రూ.4 కోట్లు విలువ చేసే సీఎం రిలీఫ్‌ఫండ్ నగదు చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడమే కూటమి లక్ష్యం: ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మే 7 ప్రభాతవార్త:** ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే



జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మాచర్ల మండలం రాయవరంలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ పార్కు శంకుస్థాపన కార్యక్రమం గురువారం జరగనున్న నేపథ్యంలో బుధవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గం పారిశ్రామికంగా పురోగతి సాధించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ఆయన అన్నారు. రాయవరం జంక్షన్‌లో ప్రభుత్వ రంగ సంస్థ ఏపీఐఐసీ ఆధ్వర్యంలో దాదాపు ఏడు ఎకరాల్లో అన్ని మౌలిక వసతులతో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసేందుకు గురువారం శంకుస్థాపన చేస్తున్నట్లుగా ఆయన వెల్లడించారు. చిన్నతరహా (ఎంఎస్ఎంఈ) పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ఇండస్ట్రియల్ పార్కులో అతి తక్కువ ధరకు స్థలాలు కేటాయింపులు జరుగుతాయని, ఈ అవకాశాన్ని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే జూలకంటి భేటీలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ డా॥ ఎం.ఎల్ నరసింహారావు, డిప్యూటీ జోనల్ మేనేజరు మధు, డిప్యూటీ జోనల్ మేనేజరు కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్‌కు అభినందనలు

**గుంటూరు విద్య, మే 7, ప్రభాతవార్త :** పహల్గాంలో ముష్కర మూకల దాడికి సమాధానంగా పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాల పై దాడిని ప్రజలు స్వాగతిసు_న్నారు. స్థానిక



శంకర్ విలాస్ సెంటర్లో బీజేపి జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు ఆధ్వర్యంలో విజయోత్సవం నిర్వహించారు. భారత్‌మాతాకి జై, జై జవాన్, వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. -జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ. అమాయకులైన భారతీయులను పాక్ ఉగ్రవాదులు పొట్టన బెట్టుకున్నారు. ప్రతికారేచ్చతో రగిలిపోతున్న భారతీయులకు ఈ విజయం అంకితం. మోడీ నిర్ణయాన్ని కోట్లాది మంది భారతీయులు హిందువులు స్వాగతిస్తున్నారు. పాక్‌కు సరైన గుణపాఠం చెప్పాం. .ఇప్పటికైనా పాక్ కవ్వింపు చర్యలు మానుకోవాలి. -బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ..పహల్గాం దాడికి కౌంటర్‌గా మోడీ పాకిస్థాన్ కు ఇచ్చిన ట్రీట్‌మెంట్‌కు ప్రతి భారతీయుడు సంతోషిస్తున్నారు. 100మంది తీవ్రవాదులు హతమయ్యారు. ప్రతి సైనికుడి వెనుక భారతీయులందరూ అండగా ఉన్నారు. తీవ్రవాదులు దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం. మోడీ ప్రభుత్వం ఉగ్రవాదులను ఏరివేస్తుంది. "ఆపరేషన్ సింధూర్" మన దేశ సైనిక బలగాల దృఢ సంకల్పానికి ప్రతీక పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ లో మరియు పాకిస్థాన్‌కు చెందిన పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉన్న 9ఉగ్రవాద శిబిరాలను వీరోచితంగా ధ్వంసం చేసిన మన సైన్యం శక్తిసామర్థ్యాలకు దేశం గర్విస్తుంది.

కార్యక్రమంలో ఈదర శ్రీనివాసరెడ్డి, పాలపాటి రవికుమార్, భీమినేని చంద్రశేఖర్, నేరళ్ళ మాధవరావు, చరక కుమార్ గౌడ్, వెలగలేటి గంగాధర్, షేక్ రఫీ, షేక్ ఫర్హానా, షేక్ అబ్దుల్ ఖుద్దూస్, షేక్ గౌస్‌మీరా, షేక్ అబ్దుల్ రషీద్, మంత్రి సుగుణ, కత్తి మేరి సరోజిని, రమాదేవి, వాణి వెంకట్, పద్మనాభం, దారా అంబేద్కర్, బజరంగ్ రామకృష్ణ, రాచమల్లు భాస్కర్, పవన్ కుమార్, దుర్గా ప్రసాద్, దర్శనపు శ్రీనివాస్, కృష్ణచైతన్య, కారంశెట్టి రమేష్, కామెపల్లి వెంకటేశ్వర్లు పార్థసారథి, జితేంద్ర గుప్తా, రామచంద్రరావు, నాగేశ్వరరావు, అంబటివెంకటేశ్వరరావు, సుధాకర్, తాడ ఎవాయ్ రామకృష్ణ, సాయి, స్టాలిన్, ప్రవీణ్, నక్కా రామ్‌గోపాల్, యశ్వంత్, మండల అధ్యక్షులు తంగా లక్ష్మణరావు, మలిశెట్టి, పవన్ కుమార్, మల్లాల లక్ష్మణ్ గౌడ్, బెహరా గాయత్రి ,వక్కలగడ్డ తిరుమలరావు, బండ్ల అశోక్ పాల్గొన్నారు.

## అంజిరెడ్డి హాస్పిటల్‌లో ఉచిత వైద్యశిబిరం

**మాచర్ల, మే 7 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని రామటాకీసు లైనులో ఉన్న డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్‌లో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 200 మందికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈసీజీ, రక్త పరీక్షలు ఈ శిబిరంలో ఉచితంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పిడుగురాళ్ల, మాచర్ల, నరసరావుపేట పట్టణాల్లో అంజిరెడ్డి హాస్పిటల్స్ ద్వారా పల్నాడు ప్రాంత ప్రజలే కాక దూర ప్రాంతాల నుంచి కూడా వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ ద్వారా ఉచితంగా ఆరోగ్య సేవలు అందించినట్లు తెలిపారు. ఇప్పటినుంచి ఈఎస్ఐ కార్డు ఉన్న వారికి కూడా ఉచితంగా వైద్యసేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. దీనిద్వారా అన్ని రకాల ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ నవీన్, డాక్టర్ సాయి, డాక్టర్ భరత్, డాక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి

**బాపట్ల, మే07, ప్రభాతవార్త:** భారత్ పాక్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్నందున సంక్షోభ సమయంలో పౌరులు తమను తాము ఏవిధంగా కాపాడుకోవాలో అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడిలు సూర్యలంకలో జిల్లా అధికారులకు మాక్ డ్రిల్ నిర్వహణ పై దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ సారథ్యంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు సిబ్బంది సంయుక్తంగా బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ లో మాక్ డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ లో భాగంగా రైల్వే స్టేషన్ లో అగంతకులు దాడులకు పాల్పడుతున్నారనే సమాచారంతో పోలీస్ యంత్రాంగం ఇతర శాఖల అధికారులు సిబ్బంది రైల్వే స్టేషన్ కు చేరుకొని తనిఖీలు నిర్వహించారు. ఆగంతుకుల దాడులలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించి ఆంబులెన్స్ లో వైద్యశాలకు తరలించారు. దాడులు జరిగే సమయంలో ప్రయాణికులను అప్రమత్తం చేసి సురక్షితమైన ప్రదేశాలకు తరలించారు. దాడులు జరిగే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించు విధానం పై ప్రయాణికులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం భరత్ పాక్ ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇటువంటి పరిస్థితులలో శత్రుదేశాల ఆగంతకులు దాడులకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. ఏదైనా అనుకోని ప్రదేశంలో ఆగంతకులు దాడులకు పాల్పడితే జిల్లాలోని అన్ని శాఖలు సంయుక్తంగా విధులు నిర్వహించి ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరుగకుండా తీసుకోవలసిన చర్యల గురించి, విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలు ఏవిధంగా అప్రమత్తంగా వ్యవహరించాలి అను విషయాల గురించి పౌరులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లాలోని బాపట్ల రైల్వే స్టేషన్ లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఎస్పీల ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ రైల్వే స్టేషన్ లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. రైల్వే స్టేషన్ లో ఇద్దరు అగంతకులు దాడులకు పాల్పడుతున్నారని రాబడిన సమాచారం మేరకు పోలీస్, ఫైర్, రైల్వే, రెవెన్యూ, వైద్య, ఇతర శాఖల అధికారులు సిబ్బంది సంయుక్తంగా పదినిమిషాల వ్యవధిలోనే రైల్వే స్టేషన్ కు చేరుకుని తనిఖీలు చేయడం జరిగిందన్నారు. రైల్వే స్టేషన్ లో ఉన్న ప్రయాణికులను సురక్షితమైన ప్రదేశానికి తరలించడం జరిగిందన్నారు. గాయపడిన వారికి వైద్యుల సహాయంతో ప్రథమ చికిత్స అందించి



హాస్పటల్ కు తరలించడం జరిగిందన్నారు. ఏదైనా అనుకోని విపత్తు వస్తే అన్ని శాఖలు కలిసికట్టుగా ఏ విధంగా విధులు నిర్వహించాలి అనే దానిని దృష్టిలో ఉంచుకొని మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. ఏదైనా అనుకోని విపత్తు ఎదురైనప్పుడు ప్రజలు అధైర్య పడవద్దని ప్రజలకు సహాయం అందించడానికి జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఆర్డీవో గ్లోరియా, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ రాంబాబు, రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్.ఐ లు మోలుద్దీన్, శ్రీకాంత్, రైల్వే, వైద్య, అగ్నిమాపక ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు

**కారంపూడి, మే 7 ప్రభాతవార్త:** కారంపూడి పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో బుధవారం అమ్మవారి జన్మదినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, 11 విశేష ద్రవ్యాలతో పంచామృత అభిషేకాలు, మహిళా భక్తులతో కుంకుమపూజ, 108 ప్రసాదాలు, అమ్మవారి ఉత్సవమూర్తికి లక్ష పుష్పార్చన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదానం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు మేళతాళాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహం గ్రామోత్సవం జరిగింది. ఈ గ్రామోత్సవంలో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు మద్దు హనుమంతరావు, కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.




## తెదేపా మండల పార్టీ అధ్యక్షలుగా గోళ్ల సురేష్‌యాదవ్

**కారంపూడి, మే 7 ప్రభాతవార్త:** కారంపూడి మండల పార్టీ కార్యకర్తల సమావేశం స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లాలో బుధవారం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులుగా ఇనుపరాజుపల్లి గ్రామానికి చెందిన తెదేపా నాయకులు గోళ్ల సురేష్‌యాదవ్‌ను పార్టీ అధ్యక్షులుగా కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎన్నికైన సురేష్‌యాదవ్‌ను పార్టీ కార్యకర్తలు అభినందించారు. సీనియర్ నాయకులు పంలుగూరు అంజయ్య, పంగులూరు పుల్లయ్య, బోల్నేడి శ్రీనివాసరావు, చప్పిడి రాము, మునుగోడు సత్యం, బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ తదితరులు అభినందించారు.



## భక్తిప్రపత్తులతో వాసవీ కన్యకా పరమేశ్వరి జయంత్యుత్సవం

**రెంటచింతల, మే 7 ప్రభాతవార్త:** దుర్గమ్మవారి మరొక రూపమైన శ్రీవాసవీ కన్యకా పరమేవ్వరి ఆర్యవైశ్యుల ఆడపడుచుగా, కులదేవతగా, ఇలవేల్పుగా భక్తజనుల దైవంగా నీరాజనాలు అందుకుంటోంది. స్థానిక వీసవీ కన్యకా



పరమేవ్వరి ఆలయంలో బుధవారం అమ్మవారి 4642వ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో ఉదయం అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి వాసవీమాత మూలవిరాట్టు పట్టువస్త్రాలు, నగలతో అలంకరించి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలతో విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి విగ్రహానికి క్షీరాభిషేకం, 102 మంది మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలచే ఉయ్యాల సంప్రదాయ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రిష్టి సత్యనారాయణశర్మ మాట్లాడుతూ అమ్మవారు ప్రేమ, నైతిక విలువల ధర్మాలను చాటి చెప్పడమే కాకుండా అమ్మవారిని ఆరాధిస్తే భక్తులను ప్రలోభాల నుంచి రక్షిస్తూ వారి కుటుంబ సంప్రదాయ విలువలను కాపాడుతుందన్నారు. ఆలయ ప్రాంగణంలో అమ్మవారి సహస్ర



పారాయణం జరిగింది. రాత్రి ఆలయం నుంచి అమ్మవారిని ప్రత్యేకంగా పల్లకీలో మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. ఊరేగింపులో మహిళల కోలాట ప్రదర్శన ఉత్సాహంగా సాగింది. అనంతరం ఆలయంలో పవళింపు సేవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తరించారు. భక్తుల దర్శన ఏర్పాట్లను ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్టమూరి వెంకట నాగేశ్వరరావు పర్యవేక్షించారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురుపూజా మహోత్సవం


**పిడుగురాళ్ల, మే 7 ప్రభాతవార్తః** పట్టణంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురు పూజా మహోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ గావించారు. మధ్యాహ్నం మహా అన్నదానం జరిపారు. భక్తులు అధిక



సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు గుండా నారాయణ, సుతార్ మల్లేశ్వరరావు, మల్లెం నాశరాచారి, దార్ల ఆంజనేయులు, పెద్ద చారి, లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

**వినుకొండ, మే7, ప్రభాతవార్త:** గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ తెలిపారు. బుధవారం పట్టణంలోని గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి విద్యార్థులతో



మాట్లాడి శిక్షణ తరగతులు గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రంథాలయంకు స్థలం కేటాయించాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

## పుచ్చనూతల గ్రామం తెదేపా అధ్యక్షునిగా శివయ్య

**నూజెండ్ల, మే7, ప్రభాతవార్త:** మండలంలోని పుచ్చనూతల గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బుర్రిపాలెం గ్రామానికి చెందిన గౌరబోయిన శివయ్య, ఉపాధ్యక్షులుగా రవ్వారం గ్రామానికి చెందిన ఓబులాపుర బాల నాయుడు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీసాల మురళీకృష్ణ యాదవ్,



తెదేపా సీనియర్ నాయకులు లగడపాటి వెంకట్రావు, వంకాయలపాటి పేరయ్య, గంగినేని బాబు, బచ్చు ఆంజనేయరెడ్డి, మరిడి సురేష్, బొట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి

**గురజాల, మే 7 ప్రభాతవార్త ః** పట్టణంలో బుధవారం శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉంజల సేవా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ప్రత్తిపాటికి వాసవీ అమ్మవారి జయంతి ఆహ్వానపత్రికను అందించిన ధర్మసంఘం నాయకులు

**చిలకలూరిపేట, మే7, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా బుధవారం ఉదయం మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును ఆయన నివాసంలో చిలకలూరిపేట ధర్మసంఘం సభ్యులు కలుసుకొని కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా ప్రత్తిపాటికి ఆహ్వానపత్రికను అందచేశారు. ఈ కార్యక్రమంలో



ధర్మసంఘం సభ్యులు పసుమర్తి వెంకట సూర్యప్రకాశరావు, గుర్రం సాంబశివరావు, కొత్తమాను శ్రీనివాసరావు, తవ్వా నాగమల్లేశ్వరరావు, అమరా రమాదేవి, అమరా మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ ఎస్ఐ పి హజరత్తయ్య

**చిలకలూరిపేట, మే7, ప్రభాతవార్త:** పట్టణ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పి హజరత్తయ్య బుధవారం మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావును పార్టీ క్యాంపు కార్యాలయంలో కలసి పుష్పగుచ్ఛం అందచేశారు. పట్టణంలో శాంతి భద్రతలను ప్రజలందరికి అందుబాటులో ఉంటూ కాపాడాలని ప్రత్తిపాటి సూచించారు.



## అయ్యప్పస్వామి దేవాలయంలో భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టిన కమిటి చైర్మన్ వి రవిశంకర్

**చిలకలూరిపేట, మే7, ప్రభాతవార్త:** పట్టణంలోని జాతీయరహదారి ప్రక్కన ఓగేరువాగు దక్షిణాన ఉన్న అయ్యప్పస్వామి దేవస్ధానంలో స్వామివారికి బుధవారం ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ వెల్లంపల్లి రవిశంకర్ మాట్లాడుతూ ప్రతి బుధవారం దేవస్ధానంలో దాతలు, భక్తుల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం



జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు పోలూరి పాండురంగారావు, పసుమర్తి రామ్మూర్తి, కెవి సాంబశివరావు, కె మంగారావు, పి శివరామకృష్ణ, కె కోండయ్య, నాగబైరు జగన్మోహన్‌రావు, యం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల సింగరకొండయ్యకు జాతీయ స్థాయి పౌరాణక నాటక పోటీలలో ఉత్తమ ప్రదర్శన అవార్డు

**చిలకలూరిపేట, మే7, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శి గోరంట్ల



సింగరకొండయ్య చౌదరికి జాతీయస్ధాయి పౌరాణిక నాటకపోటీలలో ఉత్తమ ప్రదర్శన అవార్డు లభించింది. పల్నాడుజిల్లా రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్నపాలెంలో జరిగిన 3వ జాతీయస్ధాయి పౌరాణిక పద్య, ఏకపాత్రాభినయపోటీలలో మండలంలోని మద్దిరాల గ్రామానికి చెందిన సింగరకొండయ్య చౌదరి తన అత్యుత్తమ ప్రదర్శనకు ప్రథమ బహుమతి అందుకున్నారు. నవ్య ఆర్కెస్ట్రా ఆర్‌కె స్వశక్తి కళాసంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ పౌరాణిక నాటకపోటీలలో సింగరకొండయ్య చౌదరి ప్రథమ బహుమతి సాధించడం పట్ల నియోజకవర్గ పరిధిలోని పలువురు హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగరకొండయ్య చౌదరిని మాజీమంత్రి, స్ధానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట శాసనసభ్యుడు చదలవాడ అరవిందబాబు, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, సిహెచ్ మస్తానయ్య, పేర్ని వీరనారాయణ, నాతాని ఉమామహేశ్వరరావు, జక్కంపూడి సీతారామారావు, మురకొండ మల్లిబాబు, జంపని భాస్కరరావు, తేలప్రోలు వీరయ్యచౌదరి, షేక్ ఉమర్‌లు అభినందించారు.

## పలు సంస్థలు, సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి

**చిలకలూరిపేట, మే7, ప్రభాతవార్త:** పట్టణంలో పలు సంస్ధలు, సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో బుధవారం మన్యం వీరుడు, గిరిజనులలో విప్లవస్ఫూర్తి రగిలించడమే కాకుండా వారిలో ఉన్న



మూఢ విశ్వాసాలను తొలగింపచేసి ఉద్యమం వైపు నడిపించిన ధీరుడు అల్లూరి సీతారామారాజు అని పలు సంఘాలకు చెందిన నాయకులు కొనియాడారు. చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని నరసరావుపేట సెంటర్ వద్దనున్న అల్లూరి సీతారామారాజు విగ్రహనికి రోటరిక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేమనరెడ్డి, ఉప్పుటూరి ప్రసాద్, క్లబ్ డైరక్టర్లు తోటకూర వేంకటనారాయణ, గళ్లా సాంబశివరావు, కరణం వెంకటశివ, కాపు వెంకట్రావు, తదితరులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు, దామోదరం సంజీవయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైజ్ సంస్థ అధ్యక్షుడు చుక్కా విన్సెంట్‌పాల్ మాట్లాడుతూ



మట్టిలో మెరిసిన మాణిక్యం, తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని, దేశమాత రుణం తీర్చుకోవడం కోసం ప్రాణాలు అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామారాజు అని, కోట్లాదిమంది భారతీయుల గుండె గొంతుకను జనగణమన ద్వారా ఒక్కటి చేసిన విశ్వకవి రవీంద్రుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కె కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ, షేక్ నసిరుద్దీన్, ఇంటూరి భవాని వెంకటేష్, కె స్వప్నకుమార్ పి రాజు, శ్యాంబాబు, సాంబశివరావు, వెంకటరత్నం, రఫీ, పరదేశి, చిన్నా, టి వెంకట్రావు, అంతర్వేది, రామకృష్ణ, పరమేశ్వరరావు, భద్రయ్య, ఉమర్, కాళేశ్వరరావు, ఆంజనేయులు, గోపి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గిరిజన సంఘ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి గిరిజన సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బి శ్రీనునాయక్, ఎస్ నాగరాజు, పివి బుల్లోడు, కె శ్రీనివాసరావు, హరిప్రసాద్, చరణ్‌తేజ, శ్యామ్యూల్‌పాల్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## టిడిపి యువనాయకుడు షేక్ షమీర్ కుమారుడు బారసాల కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల, మే7, ప్రభాతవార్త:** మండలంలోని నాదెండ్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువనాయకుడు షేక్ షమీర్ కుమారుడు బారసాల కార్యక్రమంలో మాజీమంత్రి, స్ధానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ఆ చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్‌మోహన్, సింగయ్య, జయప్రసాద్ గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సమ్మర్‌లో ఎంజాయ్‌మెంట్ మూవీ 'సింగిల్'





కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో శ్రీవిష్ణు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. అందరికీ నమస్కారం. మీ అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉంది. మే 9న సింగిల్ సినిమా రిలీజ్ కాబోతుంది. మొదటి నుంచి చివరి వరకు ప్రేక్షకుల్ని నవ్వించాలనే ఉద్దేశంతో తీసిన సినిమా ఇది. కొత్త కథ, స్క్రీన్ ప్లే ఉంటుంది. బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. ఇంటర్వెల్ క్లైమాక్స్ కొత్తగా ఉంటాయి. అన్ని సన్నివేశాలు కూడా మనల్ని మనం రిలేట్ చేసుకునేలా ఉంటాయి. యంగ్స్టర్స్ అందరికీ చాలా బాగా కనెక్ట్ అవుతుంది. అలాగే ఫ్యామిలీస్ కూడా హ్యాపీగా సినిమా చూడొచ్చు. మేము అనుకున్నది స్క్రీన్ మీదకి చాలా అద్భుతంగా వచ్చింది. ఆడియన్స్ సినిమా చూసి మనస్ఫూర్తిగా ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను. గీతా ఆర్ట్స్‌లో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఎప్పటినుంచో గీతా ఆర్ట్స్‌లో చేయాలి. లక్కీగా ఈ సినిమా కుదిరింది 100 కాన్ఫిడెన్స్ ఉన్న జోనర్ ఇది. ఈ జోనర్‌లో గీత ఆర్ట్స్‌తో చేయడం వెరీ వెరీ హ్యాపీ. డైరెక్టర్ కార్తీక్ రాజుతో నాకు టూ ఇయర్స్ ట్రావెల్ ఉంది. చాలా మంచి టీంతో కలిసి సినిమా చేశాం. సినిమా చూసి అందరూ హ్యాపీగా నవ్వుకుంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. **డైరెక్టర్ కార్తీక్ రాజు ఈ సినిమా కథ చెప్పినప్పుడు.. ఫైనల్ అవుట్ చూసుకున్నాక మీకు ఎలా అనిపించింది?** కథ చెప్పినప్పుడు చాలా మంచి ఎంటర్టైనర్ అవుతుందని నమ్మకం కలిగింది. ఫైనల్‌గా సినిమా చూసుకున్న తర్వాత చాలా పెద్ద ఎంటర్టైనర్ అవుతుందని అనిపించింది. **టైటిల్ సింగల్ అన్నారు.. ఇద్దరు హీరోయిన్స్ ఉన్నారు?** చాలా కొత్త క్లైమాక్స్ ఇది. అందరికీ నచ్చుతుంది. నా క్యారెక్టర్, వెన్నెల కిషోర్ క్యారెక్టర్. ఇద్దరు హీరోయిన్స్ క్యారెక్టర్స్‌ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. ఈ నాలుగు క్యారెక్టర్లు కూడా ఆడియన్స్‌కి చాలా నచ్చుతాయి. క్లైమాక్స్ చాలా యూనిక్‌గా ఉంటుంది. అందరిని ఎంటర్టైన్ చేస్తుంది. **వెన్నెల కిషోర్ క్యారెక్టర్ గురించి?** మా ఇద్దరిలో ఎవరి క్యారెక్టర్ లేకపోయినా ఈ సినిమా లేదు. సినిమా చూసిన తర్వాత అది మీకే అనిపిస్తుంది. కిషోర్ వచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్టుని 100 చేస్తున్నామని భావించాం. **మీరు ఒక క్యారెక్టర్‌కి ఒక క్యారెక్టర్‌కి ట్రాన్స్ఫర్మేషన్ ప్రాసెస్‌ని ఎలా చూస్తారు?** నేను ప్రతి క్యారెక్టర్ నీ ఎంజాయ్ చేస్తాను. డైరెక్టర్‌తోనే ఎక్కువ ట్రావెల్ చేస్తాను. ఆ ట్రావెల్ లోనే 50 వచ్చేస్తుంది. తర్వాత లొకేషన్‌లో ఇంకొంత క్యారెక్టర్ మీద కమాండ్ పెరుగుతుంది. మీరు డైలాగ్స్‌లో సపరేట్‌గా ఒక డిక్షన్ సృష్టించుకున్నారు.. **దానికోసం ఎలాంటి ప్రాక్టీస్ చేస్తుంటారు?** ముఖ్యంగా యంగ్స్టర్స్ ఆ డైలాగ్ డిక్షన్‌ని చాలా ఎంజాయ్ చేస్తున్నారు. వాళ్ళ కోసం నేను సపరేట్‌గా కేర్ తీసుకుని చేస్తున్నాను.

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'శుభం'

ప్రముఖ నటి సమంత నిర్మాతగా ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద నిర్మిస్తున్న చిత్రం శుభం. ఈ సినిమాకు ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ మూవీకి వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు సమంత మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలివే..నటిగా ఓ శుక్రవారం ఎలా ఉంటుందో నాకు అనుభవం ఉంది. కానీ నిర్మాతగా ఇది నాకు మొదటి శుక్రవారం. ఎంతో నర్వస్‌గా ఉన్నాను. నిర్మాతకు ఎన్ని కష్టాలు ఉంటాయో నాకు ఇప్పుడు అర్థం అవుతోంది. గత వారం రోజులుగా నిద్రలేని రాత్రులే గడుపుతున్నాను. పోస్ట్ ప్రొడక్షన్ టీం, మిక్సింగ్ టీం, ఎడిటింగ్ ఇలా అందరూ నిద్ర లేకుండా పని చేస్తున్నారు. నాకు నా టీం మీద మరింత గౌరవం పెరిగింది. శుభం చిత్రం చాలా బాగా వచ్చింది. మంచి కథ. సినిమాపై నాకు చాలా నమ్మకం ఉంది. నటిగా నేను ఎంతో చూశాను. ఎంతో అభిమానం లభించింది. కానీ ఇంకా ఏదో చేయాలనే తపన, కోరిక మాత్రం ఉంటూ వచ్చింది. నేను తీసుకున్న ఆ బ్రేక్ టైంలో చాలా ఆలోచించాను. హీరోయిన్‌గా నేను ఏ సినిమాలు చేయలేకపోయాను. అసలు ఇక సినిమాల్లో నటిస్తానో కూడా తెలియని సమయంలో నిర్మాతగా మారాలనే ఆలోచన వచ్చింది. నటించకపోతేనేం సినిమాలు నిర్మించొచ్చు కదా అని అనుకున్నాను. కెరీర్ మొదలు పెట్టి దాదాపు 15 ఏళ్లు అయింది. నాకు ఇంత అనుభవం ఉంది కదా అని ప్రొడక్షన్ కంపెనీ స్టార్ట్ చేశాను. ఎలాంటి హడావిడి లేకుండా సినిమాను ప్రారంభించాం. 8 నెలల్లోనే చిత్రాన్ని పూర్తి చేశాం. ఇప్పుడు ఆడియెన్స్ ముందుకు తీసుకు వస్తున్నాం. శుభం అనే టైటిల్ పెట్టడానికి కారణం ఉంది. ఈ చిత్రంలో ఎక్కువగా సీరియల్ గురించి ఉంటుంది.. ఆ సీరియల్‌లో శుభం కార్డ్ ఎప్పుడు పడుతుందా? అని అంతా ఎదురుచూస్తుంటారు. అందుకే ఆ టైటిల్ పెట్టాం. ఇక నా ప్రొడక్షన్ కంపెనీకి ట్రా లా లా అని పెట్టడానికి కూడా కారణం ఉంది. చిన్నప్పుడు బ్రౌన్ గర్ల్ ఇన్ ది రెయిన్ అనే పద్యం ఉండేది. అందుకే ట్రా లా లా అని పెట్టాం. గౌతమ్ మీనన్ నాకు మొదటి ఛాన్స్ ఇచ్చారు. ఆయన తల్చుకుంటే ఆ టైంలో ఏ టాప్ హీరోయిన్ అయినా నటించే వారు. కానీ ఆయన నాలాంటి కొత్త వారికి అవకాశం ఇచ్చారు. నేను కూడా నిర్మాతగా కొత్త వారిని ఎంకరేజ్ చేయాలనే లక్ష్యంతోనే ఉన్నాను. ఎన్నో కలలు కంటూ సినిమా పరిశ్రమలోకి వస్తారు. మా చిత్రం కోసం శ్రియా, శ్రావణి, షాలినీలు ఎంతో కష్టపడ్డారు. నా సినిమాలో నటించిన వారందరినీ చూస్తే నా పాత రోజులన్నీ గుర్తుకు వచ్చాయి. నటిగా ఉన్నప్పుడు నిర్మాత కష్టాలేవీ నాకు అర్థం కాలేదు. ఒక్క రోజు ఒక్క సీన్ అనుకున్నట్టుగా జరగకపోతే ఎంత నష్టం వస్తుంది.. డబ్బు ఎంత వృథా అవుతుందో నాకు ఇప్పుడు తెలిసి వచ్చింది. ఎంతో మంది టైం వేస్ట్ అవుతుందని అర్థమైంది. శుభం చిత్రంలోని కేమియో పాత్రని నేను చేయాల్సింది కాదు. కానీ నిర్మాతగా మొదటి సారిగా నేను ఎవరి దగ్గరకు వెళ్లి ఫేవర్ అడగాలని అనుకోలేదు. అందుకే ఆ పాత్రను నేనే పోషించాను. నేను ఈ మూవీని ఇంకో మూడు, నాలుగు రోజులు మాత్రమే ప్రమోట్ చేయగలను. కానీ ఆ తరువాత ఈ మూవీ భారమంతా ప్రేక్షకుల మీదే ఉంటుంది. శుభం చిత్రానికి ఎంత ఖర్చు పెట్టాలో అంత ఖర్చు పెట్టాం. సినిమా చూస్తే అందరికీ ఆ విషయం అర్థం అవుతుంది. తక్కువ పెట్టలేదు.. అలా అని ఎక్కువ ఖర్చు పెట్టలేదు. ప్రతీ సినిమాకు, కథకు ఎంత కావాలో అంత ఖర్చు పెట్టాల్సి వస్తుంది.



## 'కన్నప్ప' విష్ణు మంచు గ్లోబల్ ప్రమోషన్స్..



డైనమిక్ స్టార్ విష్ణు మంచు తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పను ఓ మైలు రాయి చిత్రంగా మలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మార్కెట్‌ను స్టడీ చేస్తూ గ్లోబల్‌గా ప్రమోట్ చేసేందుకు రెడీ అవుతున్నారు. విష్ణు మంచు నటించిన ఈ హిస్టారికల్ మూవీ ప్రమోషన్స్‌ను అమెరికా నుంచి ప్రారంభించబోతున్నారు. కన్నప్పయుఎస్ టూర్ మే 8న న్యూజెర్సీలో ప్రారంభం కానుంది. అక్కడ విష్ణు నార్త్ బ్రున్స్‌విక్‌లోని రీగల్ కామర్స్ సెంటర్‌లో అభిమానులతో ముచ్చటించనున్నారు.మే 9న డల్లాస్‌కు బయలుదేరి వెళ్లి సాయంత్రం 7 గంటలకు గెలాక్సీ థియేటర్స్ గ్రాండ్ స్కేప్, ది కాలనీ, టెక్సాస్‌లో ప్రేక్షకులతో సందడి చేయనున్నారు. ఈ పర్యటన మే 10న శాన్‌ఫ్రాన్సిస్కో బే ఏరియాలో ముగుస్తుంది. అక్కడ ఆయన ఉదయం 10:30 గంటలకు సినీ లాంజ్ ఫ్రీమాంట్ 7 సినిమాస్‌ను సందర్శిస్తారు. ఈ చిత్రం ఓవర్సీస్ విడుదలను వాసారా చూసుకుంటోంది. అనంతరం ఇండియాకు తిరిగి రానున్న విష్ణు.. దేశంలోని పలు నగరాల్ని చుట్టి రానున్నారు. ఆధ్యాత్మిక తీర్థయాత్రలు, అన్ని వర్గాల ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వడానికి, అన్ని ప్రాంతాల మీడియాతో విష్ణు మంచు ఇంటరాక్ట్ కానున్నారు. కన్నప్ప నుంచి వచ్చిన భక్తి గీతం "శివా శివా శంకరా" విడుదలైనప్పటి నుంచి పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అయిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలోని లవ్ ట్రాక్ కూడా అందరినీ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు అందరి దృష్టి కన్నప్ప ట్రైలర్‌పై ఉందన్న సంగతి తెలిసిందే.

# అందరినీ ఆకట్టుకునే '6జర్నీ'




రవి ప్రకాష్ రెడ్డి, సమీర్ దత్త, టేస్టీ తేజ, పల్లవి, రమ్యా రెడ్డి తదితరులు ప్రధాన పాత్రల్లో సమర్పణలో అరుణ కుమారి ఫిలింస్ బ్యానర్ పై రూపొందిన చిత్రం 6జర్నీ. బసీర్ ఆలూరి దర్శకత్వంలో పాల్యం రవి ప్రకాష్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సెన్సార్ సహా అన్నీ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మే 9న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు బసీర్ మాట్లాడుతూ,సినిమా ఇండస్ట్రీలో ఎన్నో కష్టాలు పడ్డాను. ఇది వరకు తెలుగులో సమరం, కన్నడలో మరో చిత్రాన్ని చేశాను. ఇప్పుడు నా మూడో సినిమా 6 జర్నీ అంటూ ఆడియెన్స్ ముందుకు వస్తున్నాను. ఇది ఆరుగురి జీవిత ప్రయాణం. గోవా ట్రిప్‌ను ఎంజాయ్ చేసి సూసైడ్ చేసుకోవాలని అనుకునే ఓ బ్యాచ్ కథే 6జర్నీ. అలాంటి వారి ప్రయాణంలో ఎదురైన పరిస్థితులు ఏంటి? అన్నది ఈ సినిమా కథ. సమీర్, పల్లవి జంట అద్భుతంగా నటించింది. కొత్త అబ్బాయి విలన్‌గా అభిరాం చక్కగా నటించారు. కొత్త మ్యూజిక్ డైరెక్టర్, కొత్త ఫైట్ మాస్టర్ ఇలా అందరూ అద్భుతంగా పని చేశారు. నిర్మాతది మా ఊరే. ఆయనకు సినిమా అంటే చాలా ఇష్టం. ఈ కథ ఆయనకు నచ్చడంతో ప్రాజెక్ట్ ముందుకు వచ్చింది. వర్షాకాలంలో ఈ మూవీ షూటింగ్ చేశాం. షూటింగ్ సమయంలో ఎన్నో కష్టాలు వచ్చాయి. ప్రకృతి మాకు ఎంతో సహకరించింది. ఎన్ని అడ్డంకులు వచ్చినా షూటింగ్ సక్సెస్ ఫుల్‌గా కంప్లీట్ చేశాం. మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎన్ సింహా మంచి పాటల్ని ఇచ్చారు. మంచి సంగీతం, మంచి పాటలున్నాయి. ఆల్రెడీ మా పాట యూట్యూబ్ లో ట్రెండ్అవుతున్నాయి. మంచి కాన్సెప్ట్‌తో తీసిన ఈ చిత్రం అందరినీ ఆకట్టు కుంటుంది. క్లైమాక్స్ చాలా గొప్పగా ఉంటుంది. శ్రీరాముడు పుట్టిన నేల మీద ఉగ్రవాదులు దాడి చేయడం ఏంటి? ఇక్కడ యువత ఎలా పోరాడాలి అంటూ దేశ భక్తిని రేకెత్తించేలా క్లైమాక్స్‌ను అద్భుతంగా తెరకెక్కించాం. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు తగ్గట్టుగా క్లైమాక్స్ ఉంటుంది. సినిమా పూర్తిగా టెర్రరిజం మీదే నడుస్తుంది. అనుకున్న బడ్జెట్ కంటే కాస్త ఎక్కువే అయింది. బోర్డర్‌లో సినిమా షూటింగ్, వర్షాకాలం అవ్వడంతో కాస్త బడ్జెట్ పెరిగింది. మళ్లీఅక్టోబర్‌లో ఓసినిమాను చేయబోతోన్నాను.ముంబై బ్యాక్ డ్రాప్‌లో ఆ చిత్రం ఉం టుంది. ఇంకా చర్చలు జరుగుతున్నాయి.

## 'కింగ్‌డమ్' సాంగ్ రీల్ చేయాలంటూ రిక్వెస్ట్, వీడియో వైరల్



తన కొత్త సినిమా 'కింగ్డమ్' రిలీజ్‌కు రెడీఅవుతున్న నేపథ్యంలో మూవీ ప్రమోషన్‌ను డిఫరెంట్‌గా చేస్తున్నారు హీరో విజయ్ దేవరకొండ. ఆయన తాజాగా ముంబై ఇండియన్స్ ప్లేయర్ తిలక్ వర్మతో కలిసి పికిల్ బాల్ మ్యాచ్ ఆడారు. ఈ మ్యాచ్ బెస్ట్ ఆఫ్ త్రీలో తనను ఓడిస్తే ముంబయి ఇండియన్స్ జెర్సీ వేసుకుంటానని తిలక్ వర్మకు విజయ్ దేవరకొండ ఛాలెంజ్ విసిరారు. ఈ పికిల్ బాల్ మ్యాచ్‌లో 21తో విజయ్ టీమ్ గెలుపొందింది. ఈ మ్యాచ్ వీడియోను ముంబై ఇండియన్స్ టీమ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. ఈ వీడియోకు పెద్ద ఎత్తున నెటిజన్స్, సెలబ్రిటీలు స్పందిస్తున్నారు. విజయ్ కూడా ఈ వీడియోకు స్పందిస్తూ తన కొత్త సినిమా కింగ్డమ్‌లోని హృదయం లోపల సాంగ్‌కు రీల్ చేయాలని తిలక్ వర్మ, రాజంగడ్‌ను కోరారు. హైదరాబాద్‌లో జరిగే ప్లేఆఫ్స్‌కు వస్తానని, ముంబయి టీమ్‌ను సపోర్ట్ చేస్తానని తెలిపారు. వాంఖేడే స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో ముంబై ఇండియన్స్ పోరుకు రెడీ అవుతోంది. కింగ్డమ్ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీగా రూపొందిస్తున్నారు. కింగ్డమ్ సినిమా ఈ నెల 30న ఈ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా మీద ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.





# '23' ట్రైలర్ లాంచ్

మల్లేశం, 8 ఎ.ఎం. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుంచి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ 23తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఈ సినిమాని స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. సినిమా మే 16న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. హీరో ప్రియదర్శి, ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ చీఫ్ గెస్ట్‌లుగా హాజరైన ఈ వేడుక గ్రాండ్‌గా జరిగింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ వేడుకలో అందరూ కూడా మనసు అంతరాళంలో నుంచి మాట్లాడినట్టుగా అనిపించింది. డైరెక్టర్ రాజ్ వజ్ర సంకల్పంతో సినిమా తీస్తారు. నిలువెత్తు నిజాయితీ ఉన్న డైరెక్టర్ ఆయన. ఆయనలోని నిజాయితీ 23 సినిమాలో పనిచేసిన నటీనటులు టెక్నీషియన్స్ అందరిలోకి ప్రవహించి అందరూ కూడా చాలా నిజాయితీగా ఈ సినిమాకి పనిచేశారు. ఈ సినిమా కోసం పాటలు రాయడానికి సినిమాని చూడటం జరిగింది. సినిమా చూసిన తర్వాత దీనికి పాటలు రాయడం కంటే ఇంత మంచి సినిమాని ఆడియన్స్ లోకి ఎలా తీసుకెళ్లాలి, ఎలా రిలీజ్ చేయాలనే ఆలోచన ఎక్కువైంది. సృజనాత్మకతకి పెద్దపీట వేసే దర్శకుడు రాజ్. ఈ సినిమాలో మంచి సాహిత్యం రాసే అవకాశం దొరికింది. ఈ సినిమాలో నటించిన నటీనటులంతా చాలా సహజంగా పాత్రలలో ఒదిగిపోయారు. అసలు నటిస్తున్నారనే భావనే కలగలేదు. అంతా సహజ సిద్ధంగా ఉంది. ఈ సినిమా చాలా పెద్ద విజయం సాధించబోతుంది. నటనపరంగా మరో స్థాయిలో ఉండబోతుందని నమ్మకం నాకు ఉంది. మల్లేశం సినిమా ప్రియదర్శికి ఎలా నటుడిగా జన్మనిచ్చిందో ఈ సినిమా కూడా ఇందులో నటించిన నటీనటులందరికీ కొత్త జన్మ ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో మూడు పాటలు రాసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రాజ్‌కి మరొకసారి ధన్యవాదాలు అన్నారు. హీరో ప్రియదర్శి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఐదేళ్ల క్రితం ఇదే వేదిక మీద మల్లేశం ప్రి రిలీజ్ ఈవెంట్ చేశాం. ఈ వేడుకకు నన్ను ఇన్వైట్ చేసిన రాజ్‌కి థాంక్యూ. నా కెరీర్‌కి కొత్త ఊపిరినిచ్చిన వ్యక్తి రాజ్. ఆ కృతజ్ఞతతో ఈ వేడుకకి రావడం జరిగింది. నాకు మల్లేశం లాంటి మంచి సినిమానిచ్చిన రాజ్‌కి ఈ వేదిక మీద హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. 23 సినిమా కథ నాకు తెలుసు. ఈ కథని చేయమని రాజ్ నా దగ్గరికి వచ్చారు. కొన్ని వేరే ప్రాజెక్ట్స్ వల్ల నేను చేయడం కుదరలేదు. చాలా గొప్ప సినిమా ఇది. ఇలాంటి గొప్ప ఆలోచన, కథతో ప్రేక్షకులు ముందుకు వస్తున్న రాజ్‌ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. చరిత్రలో ఇలాంటి ప్రశ్నలు అడగడం చాలా అవసరం. రాజుగారు లాంటి డైరెక్టర్ ప్రొడ్యూసర్ ఉండడం తెలుగు సినిమా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. డైరెక్టర్ రాజ్ రాచకొండ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. చాలా స్ట్రాంగ్ టెక్నికల్ టీంతో చేసిన సినిమా 23. మార్క్ మ్యూజిక్ చేశారు. చంద్రబోస్, ఇండస్, రెహమాన్ లాంటి రచయితలు సినిమాకి పాటలు రాశారు. కార్తీక్, చిన్మయి, రమ్య బెహరా, కైలాష్ ఖేర్ లాంటి ప్రముఖ సింగర్స్ పాటలు పాడారు. చిన్న సినిమాల్లో ఇది చాలా పెద్ద సినిమా. థియేటర్ కోసం చాలా శ్రద్ధ తీసుకుని టెక్నికల్‌గా చాలా ఫోకస్‌తో చేసిన సినిమా ఇది. ఇది థియేటర్‌కి పర్ఫెక్ట్ సినిమా. దయచేసి ఈ సినిమాని థియేటర్స్‌లో చూడండి. అక్కడ చూస్తే ఓటిటిలో కూడా ఎంకరేజ్మెంట్ ఉంటుంది. ఇలాంటి సినిమాలు థియేటర్స్‌లో ఆడితే థియేటర్స్ కల్చర్ బావుంటుంది. ఇక్కడ పని చేసిన అందరూ కూడా ఫ్యూచర్లో పెద్ద సినిమాలకి వర్క్ చేస్తారు. ఇలాంటి సినిమాలుని ప్రభుత్వాలు కూడా ఎంకరేజ్ చేయాలని రిక్వెస్ట్ చేశాను. కమర్షియల్ క్యాలి క్యులేషన్స్‌తో చేసిన సినిమా కాదిది. ఇలాంటి సినిమాలను మీడియా కూడా కాస్త ప్రోత్సహించాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాకి అందరి సహకారం ఉండాలని కోరుతున్నాను అన్నారు. తన్మై మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నా తొలి సినిమాకే చంద్రబోస్ లిరిక్స్ రాయడం గొప్ప ఆనందాన్నిచ్చింది. ఇందులో ప్రతిపాట మాజర్నీని తెలియ జేస్తుంది. అంత బ్యూటిఫుల్‌గా లిరిక్స్ రాసిన చంద్రబాబుకి ధన్యవాదాలు.



# ఇండస్ట్రీలో తమన్నా రెండు దశాబ్దాలు పూర్తి..

మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు దాటింది. అయినా కూడా జోరు తగ్గడం లేదు. ఇప్పటి వరకు మిల్కీ బ్యూటీ తమన్నా వరుస సినిమాలతో బిజీ బిజీగానే ఉంది. కొన్నాళ్ల క్రితం మిల్కీ బ్యూటీ తమన్నా పనై పోయింది అంటూ కొందరు కామెంట్ చేశారు. ఆ సమయంలోనే తమన్నా సినిమాలకు గుడ్ బై చెబుతుందేమో అని అంతా అనుకున్నారు. కానీ ఆమె పట్టుదలతో సినిమాల్లో కొనసాగింది. ఆ సమయంలో కాస్త ఆఫర్లు తగ్గినా కూడా వెబ్ సిరీస్‌లు, ఐటెం సాంగ్స్‌తో కెరీర్‌ను నిలబెట్టుకుంది. ఇప్పుడు మరోసారి తమన్నా కెరీర్ పీక్స్‌లో ఉంది. హిందీ, తెలుగు భాషల్లోనే కాకుండా ఇతర భాషల్లో కూడా వరుస సినిమాలు చేస్తోంది. ఇటీవల ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. శివశక్తి పాత్రతో ఓదెల సినిమాలో అద్భుతమైన నటన కనబర్చిన తమన్నా మరో సారి తన నట విశ్వరూపం చూపించింది. తెలుగులో చాలా రోజుల తర్వాత తమన్నా చేసిన ఓదెల 2 నిరాశ పరచింది. అయినా కూడా ఆమె మరిన్ని సినిమాల్లో నటించేందుకు ఆ సినిమా బూస్ట్‌గా నిలిచింది అనడంలో సందేహం లేదు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా ఇప్పటికీ ఆమెకు ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు అనడంలో సందేహం లేదు. సోషల్ మీడియాలోనూ ఆమె ఫాలోయింగ్ అదే స్థాయిలో ఉంది.ఇన్‌స్టాగ్రామ్‌లో తమన్నాకి దాదాపుగా మూడు కోట్ల మంది ఫాలోవర్స్ ఉంటారు. వారిని ఎంటర్‌టైన్ చేసేందుకు గాను అందాల ఆరబోత ఫోటోలతో రెగ్యులర్‌గా రెచ్చి పోతూనే ఉంటుంది. తాజాగా మరోసారి మిల్కీ బ్యూటీ రెడ్ డ్రెస్‌లో తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. సాధారణంగా హీరోయిన్స్ రెడ్ డ్రెస్‌లో చాలా అందంగా కనిపిస్తూ ఉంటారు. తమన్నా ఈ ఫోటోల్లో మరింత అందంగా కనిపిస్తుంది అంటూ అభిమానులు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా షేర్ చేసిన ఈ ఫోటోలు ఆమెపై అభిమానంను మరింత పెంచే విధంగా ఉన్నాయని, ఈమె ఇండస్ట్రీలో అడుగు పెట్టి 20ఏళ్లు అయిందంటే నమ్మశక్యంగా లేదని కొందరు అంటున్నారు. ఈ ఏడాది ఇప్పటికే ఓదెల 2, రైడ్ 2 సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తమన్నా మరో రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలున్నాయి. కేవలం హీరోయిన్‌గానే నటిస్తాను అనే పట్టింపు లేకుండా వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్‌ను ఈ అమ్మడు స్వాధీనం చేసుకుంటూ దూసుకుపోతుంది.



08-5Pg5.qxd:08-5Pg5.qxd 08/05/25 10:36 PM Page 1



# సరిహద్దుల్లో ఆగని కాల్పులు



**శ్రీనగర్, మే 7:** భారత వైమానిక దాడుల తర్వాత నియంత్రణరేఖ, అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి పాకిస్థాన్ భారీగా కాల్పులు జరుపుతోంది. ముఖ్యంగా సరిహద్దు గ్రామాలు, ప్రజల ఇళ్లపై మోర్టార్లు, ఫిరంగులను ప్రయోగించింది. పాక్ కాల్పుల్లో సరిహద్దు గ్రామాలకు చెందిన 12 మంది ప్రాణాలు కోల్పోగా 42మంది గాయపడినట్లు పూంచ్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పర్వైజ్ అహ్మద్ వెల్లడించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు చెప్పారు. పాక్ కాల్పులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొడుతోంది. భారత్ ఎదురుదాడిలో పాకిస్థాన్ సైనిక పోస్టులు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. భారత మెరుపు దాడులకు ఏం చేయాలో పాలుపోని పాకిస్థాన్ జమ్ముకశ్మీర్‌లో పెద్ద ఎత్తున కాల్పులు జరుపుతోంది. మెర్టార్లు, ఫిరంగులతో సరిహద్దు గ్రామాలపై దాడులకు దిగింది. పాకిస్థాన్ రేంజర్లు రాత్రి నుంచి నిరంతరాయంగా జరుపుతున్న కాల్పులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొడుతోంది. అయితే పాక్ రేంజర్లు పూంచ్ జిల్లాలో భారత సరిహద్దు గ్రామాలను, ప్రజల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరుపుతున్నారు. ఫలితంగా అమాయకులైన పౌరులు ప్రాణాలు కోల్పోగా అనేక మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

## ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్థాన్‌కు వణుకు

పూంచ్‌తోపాటు రాజౌరి, కుప్వారా జిల్లాలోని యురి, కర్నాహ్, తంగ్దర్ సెక్టార్‌లలోనూ పాక్ భారీ ఎత్తున కాల్పులు జరు పుతోంది. భారత్ భీకరకంగా ఎదురుకాల్పులకు దిగడంతో పాక్‌వైపు ఆర్మీ పోస్టులు ధ్వంసమై నట్లు తెలుస్తోంది. పొరుగుదేశంలో భారీగానే నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. భారత్‌పాక్ మధ్య ఉద్రిక్తపరిస్థితుల నేపథ్యంలో జమ్మూ ప్రాంతంలోని ఐదు సరిహద్దు జిల్లాల్లోని అన్ని విద్యా సంస్థలనుమూసివేశారు. జమ్ము, సాంబ, కథువ, రాజౌరి, పూంచ్ జిల్లాల్లో విద్యాసంస్థలు బుధవారం మూసివేస్తున్నట్లు డివిజినల్ కమిషనర్ రమేష్ కుమార్ చెప్పారు. పాకిస్థాన్ కాల్పుల్లో సరిహద్దు గ్రామాల్లో ఇళ్లు, దుకాణాలు, అనేక వాహనాలు దెబ్బతిన్నాయి. పాక్ కాల్పుల నుంచి తప్పించుకునేందుకు సరిహద్దు గ్రామాల ప్రజలు భూగర్భ బంకర్లలో ఆశ్రయం పొందుతున్నారు. మరికొంత మంది సురక్షిత ప్రాంతాలకు వలసపోతున్నారు. పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకుంటున్న పంజాబ్‌లోనూ అప్రమత్తత ప్రకటించారు.

ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దు జిల్లాలైన ఫిరోజ్‌పూర్, పఠాన్ కోట్, ఫజిల్కా, అమృత్ సర్, గురుదాస్‌పూర్‌లో నేడు అన్ని విద్యాసంస్థలను మూసివేశారు. పఠాన్‌కోట్ జిల్లాలో 72 గంటలపాటు విద్యాసంస్థలను మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో శ్రీనగర్ సహా 18 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్ విమానాశ్రయాన్ని భారత వాయుసేన ఆధీనంలోకి సుకుంది. లేహ్, జమ్ము, అమృత్‌సర్, పఠాన్‌కోట్, చండీగఢ్, జోధ్‌పూర్, జైసల్మేర్, షిమ్లా, ధర్మశాల జామ్‌నగర్ విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. భారత విమానయాన సంస్థలు దాదాపు 200కుపైగా విమానాలను రద్దు చేశాయి. ఒక్క ఇండిగోనే 165పైగా విమానాలను రద్దు చేసింది. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, స్పైస్‌జెట్, ఆకాశ ఎయిర్, కొన్ని విదేశీ విమానయాన సంస్థలు వేర్వేరు విమానాశ్రయాలకు తమ విమానాలను రద్దు చేశాయి.



# 'ఆపరేషన్ సింధూర్' ప్రధానిమోడీ పెట్టినపేరే!

**న్యూఢిల్లీ, మే 7:** పహల్గాం ఉగ్రదాడిపై ప్రతీకారంతో రగిలిపోయిన భారత్ తానేంటో చూపించింది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరిట విరుచుకుపడింది. అయితే భారత్ మెరుపు దాడులకు ఆపరేషన్ సింధూర్ అనే పేరును ఎవరు పెట్టారని దానిపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్న వేళ అధికారిక వర్గాలు స్పందించాయి. ఆపరేషన్ సింధూర్ పేరును సూచించింది ప్రధాని మోడీ అని అధికారిక వర్గాలు చెప్పాయి. అంతకుముందు కూడా మోడీనే స్వయంగా పెట్టినట్లు కథనాలు వెలువడ్డాయి. మన మహిళలు భర్తలను కోల్పోయారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని భారత్ ఎక్కడున్నా వదిలిపెట్టదు అనేలా మన ప్రతిస్పందన కచ్చితంగా కనిపించాలి అని మోడీ అధికారులకు స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని ప్రముఖ బైసరన్ లోయలో ఉన్న పర్యటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా అక్కడ ఉన్న జంటల్లో పురుషులను వేరు చేశారు. ఆ తర్వాత వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. అయితే ఉగ్రవాదులు చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పెళ్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి కూడా ఉన్నారు. భారత నేవీ అధికారి అయిన వినయ్‌నర్వాల్‌ను ముష్కరులు కాల్చి చంపేశారు. తన కాళ్ల పారాణి ఆరకముందే హిమాన్షి జీవితంలో చీకటి అలుముకుంది. దీంతో వినయ్ మృతదేహం వద్ద కూర్చుని గుండెలవిసేలా ఆమె రోదించింది. అందుకు సంబంధించిన ఫొటో దేశాన్ని కుదిపేసింది. అయితే హిందూ మహిళలు తమ వివాహ స్థితిని సూచించడానికి నుదిటిన సింధూరం పెట్టుకుంటారు. పెళ్లి మండపంపై వరుడు, వధువుకు తొలిసారి సింధూరం పెడతాడు. కానీ హిమాన్షి అలా జరిగిన ఆరు రోజులకే భర్తను, తన ఐదో తనాన్ని కోల్పోయింది. అలా 26మంది మహిళల సిందూరాన్ని దూరం ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకునేందుకే భారత సైన్యం చేపట్టిన దాడికి ప్రధాని మోడీ ఆపరేషన్ సింధూర్ అని పెట్టినట్లు తెలుస్తోంది. అయితే మంగళవారం అర్ధరాత్రి 1:44 గంటలకు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేపట్టింది. భారత ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా దాడిని నిర్వహించాయి. మిస్సైళ్లతో లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్ర మౌలిక సదుపాయాలను ధ్వంసంచేశాయి. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న తొమ్మిది స్థావరాలపై దాడులు చేపట్టాయి. పూర్తి కచ్చితత్వంతో దాడులు చేసినట్లు పేర్కొన్నాయి. ఉద్రిక్త పరిస్థితులకు తావులేకుండా పాక్ సైనికసదుపాయాలపై ఎక్కడాదాడులు చేపట్టలేదని వెల్లడించాయి.



## సిబిఐ డైరెక్టర్ పదవీకాలం పొడిగింపు

**న్యూఢిల్లీ, మే 7:** కేంద్ర ప్రభుత్వం సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీకాలాన్ని పొడిగించింది. మరో ఏడాది పాటు ఆయన పదవిలో కొనసాగనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సిబిఐ కొత్త డైరెక్టర్ నియామకం కోసం సమావేశం జరిగిన తర్వాతనే కేంద్రనిర్ణయం వెలువడింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరయ్యారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం సిబిఐ డైరెక్టర్‌గా ప్రవీణ్ సూద్ పదవీకాలాన్ని పొడిగించగా.. ఈ మేరకు డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. ప్రవీణ్ సూద్ 25 మే 2023న రెండేళ్ల పాటు సిబిఐ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఈ పదవిలో మే 2026 వరకు కొనసాగుతారు. సోమవారం ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఎంపిక కమిటీ సమావేశంలో ఆయన పదవీకాలాన్ని పొడిగించాలని నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం పేర్కొంది. ప్రవీణ్ సూద్ 1986 బ్యాచ్‌కు చెందిన కర్నాటక కేడర్ ఐపీఎస్ అధికారి.

# 'తొమ్మిది ఉగ్ర స్థావరాలను ధ్వంసంచేసాం'

## విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్

**న్యూఢిల్లీ, మే 7:** విదేశాంగశాఖ, రక్షణశాఖ సంయుక్త మీడియా సమావేశం నిర్వహించింది. ఉగ్ర ఘటనలపై మీడియా సమావేశంలో వీడియో ప్రదర్శించింది. ఈ మీడియా సమావేశంలో విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియాతో మాట్లాడారు. పక్కా ప్లానింగ్‌తో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టాం అని వెల్లడించారు. సీమాంతర ఉగ్రవాదంపై పోరాటం భారత్ హక్కుగా పేర్కొన్నారు. కరుడుగట్టిన ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీకి ట్రైనింగ్ ఇచ్చిన శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. పహల్గాం ఘటనలో 26 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఉగ్ర మూకలకు పాకిస్థాన్ అండగా నిలుస్తోంది. పహల్గాం ఉగ్రదాడి వెనక టిఆర్‌ఎఫ్ ఉంది. టిఆర్‌ఎఫ్‌కు పాకిస్థాన్ అండదండలున్నాయి. లష్కరే తొయిబా, జైషే మహ్మద్‌పై ఇప్పటికే నిషేధం ఉంది. ఉగ్ర సంస్థలపై నిషేధం దృష్ట్యా టీఆర్‌ఎఫ్ పేరుతో కార్యకలాపాలు. టీఆర్‌ఎఫ్ వెనక ఉన్నది లష్కరే తొయిబా, జైషే మహ్మద్ ఉగ్ర సంస్థలే. జమ్ముకశ్మీర్‌ను అతలాకుతలం చేయడమే లక్ష్యంగా పహల్గాం దాడి. కొంతకాలంగా కశ్మీర్‌లో పర్యాటకం వృద్ధి చెందుతోంది. జమ్ముకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకునేందుకే పహల్గాం దాడి. పహల్గాంలో అతి క్రూరంగా ఉగ్రదాడి జరిగింది. కుటుంబసభ్యుల కళ్ల ముందే కిరాతకంగా చంపారు. టిఆర్‌ఎఫ్ గురించి ఇప్పటికే ఐరాసకు ఫిర్యాదు చేశాం. ప్రత్యక్ష సాక్షుల వివరాల ఆధారంగా నిందితులను గుర్తించాం. ఉగ్రవాదాన్ని పెంచి పోషించే పాక్ చరిత్ర ప్రపంచానికి తెలిసిందే. ఉగ్రవాదంపై పోరులో భాగంగా ఇప్పటికే అనేక చర్యలు చేపట్టాం. అని విక్రమ్ మిస్రీ వెల్లడించారు. 21 స్థావరాలను గుర్తించాం. 9 కేంద్రాలను టార్గెట్ చేశాం. అనంతరం, ఆపరేషన్ సింధూర్ జరిపిన తీరును కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ వివరించారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి మృతులకు న్యాయం



విక్రమ్ మిస్రీ



సోఫియా ఖురేషి



వ్యోమికా సింగ్

చేసేందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. గత 30ఏళ్లుగా పాకిస్థాన్ టెర్రరిస్టులను సౌకర్యాలు కల్పిస్తోంది. ఆ దేశంతో పాటు పీఓకేలోనూ టెర్రరిస్ట్ క్యాంప్‌లు ఉన్నాయి. ఇంటెలిజెన్స్ సమాచారం సాయంతో మొత్తం 21 స్థావరాలనుగుర్తించాం. అందులో 9 ఉగ్రశిబిరాలను లక్ష్యంగా చేసుకున్నాం.

మేము కేవలం ఉగ్ర శిబిరాలపైనే దాడులు చేశాం. పాకిస్థాన్ పౌరులకు హాని చేయకుండా రీతిలో వీటిని నిర్వహించాం. ఆర్మీ శిబిరాలను లక్ష్యంగా చేసుకోలేదు. మే6, 7 అర్ధరాత్రి 1.05-1.30 గంటల మధ్య ఆపరేషన్ సింధూర్ జరిగింది. భారత్ టార్గెట్ చేసిన వాటిల్లో లాహోర్‌కు 40కిలో మీటర్ల దూరంలోని మురిద్కేలో లష్కరే తోయిబా కూడా ఉంది. ఇక్కడ 26/11 ముంబయి దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ ట్రైనింగ్ తీసుకున్నారని కర్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. అధికారులు ఈ ఆపరేషన్ సింధూర్ దాడుల తీరును వివరిస్తుండగా, దాడులు వీడియో ప్రజెంటేషన్‌ను మీడియాకు ప్రదర్శించారు. సమావేశానికి ముందు గతంలో భారత్ జరిపిన దాడుల వీడియోలను ప్రదర్శించారు. ఇంకా ప్రత్యేకంగా చరిత్రలో తొలిసారి మహిళా మిలిటరీ అధికారులతో ఆపరేషన్ వివరాలని వెల్లడించడం విశేషం.

## త్రివిధ దళాలకు కేబినెట్ ప్రశంసలు

**న్యూఢిల్లీ, మే 7:** భారత త్రివిధ దళాలకు ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం అభినందనలు తెలిపింది. పాకిస్థాన్ పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై సాయుధ దళాలు నిర్వహించిన దాడి గురించి వివరించడానికి కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆ సమావేశం గురించి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బుధవారం ఉదయం 11 గంటలకు దిల్లీలోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలోని కమిటీ రూమ్‌లో ప్రభుత్వం అఖిల పక్ష నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన కొన్ని గంటల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ భేటీ అయ్యింది. సైన్యం నిర్వహించిన ఆపరేషన్‌ను కేబినెట్ ప్రశంసించింది. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. భద్రతాబలగాలు చేసిన కచ్చితమైన దాడిగా ఆపరేషన్ సిందూర్‌ను అభివర్ణించారని సమాచారం. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారట. ఈ సమావేశంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఐటీఐ అప్‌గ్రేడేషన్ కోసం 60వేల కోట్ల రూపాయల జాతీయ పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ భేటీకి ముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ సరిహద్దుల్లో పరిస్థితి గురించి ప్రధానికి వివరించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై సైన్యం మెరుపుదాడులునిర్వహించింది. అత్యంత కచ్చితత్వంతో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీం"లోని 9 ఉగ్ర శిబిరాలపై దాడులు జరిపింది. మరోవైపు, కేబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ప్రధాని మోడీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారివీరు సమావేశం అయ్యారు. దీంతో ఈభేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. రాష్ట్రపతితో మోడీ సమావే టశమైన విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయం సోషల్ మీడియాలో వెల్లడించింది. అందుకు సంబంధించిన చిత్రాలను కూడా షేర్ చేసింది.

## పహల్గాం అమరులకు ఆత్మశాంతి

### ఘటనలో కుటుంబసభ్యులను కోల్పోయిన బాధితులు



**న్యూఢిల్లీ, మే 7:** పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడికి దిగిన భారత ప్రభుత్వం, ఆర్మీపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. అదే సమయంలో ప్రధాని మోడీ సరైన నిర్ణయం తీసుకున్నారంటూ పహల్గాం దాడి బాధిత కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తంచేశారు. ఉగ్రవాది దాడిలో మరణించిన శుభం ద్వివేది, సంతోష్ జగ్‌దలే కుటుంబసభ్యులు మోడీకి ధన్యవాదాలు తెలిపారు. తమకున్యాయం జరిగిందని చెప్పారు. నా భర్త మరణానికి ప్రతీకారం తీర్చుకున్నందుకు ప్రధాని మోడీకి కృతజ్ఞతలు. నా కుటుంబం మొత్తం ఆయనపై నమ్మకం పెట్టుకున్నాం. ఆయన పాక్‌కు సమాధానం ఇచ్చిన విధానం మా నమ్మకాన్ని సజీవంగా ఉంచింది. ఇదే నా భర్తకు నిజమైన నివాళి. నా భర్త ఈరోజు ఎక్కడ ఉన్నా, ప్రశాంతంగా ఉంటారు అని శుభం ద్వివేది సతీమణి తెలిపారు. కుటుంబం మొత్తం ఎంతో సంతోషంగా ఉందని శుభంద్వివేది తండ్రి సంజయ్ ద్వివేది అన్నారు. భారత సైన్యం తీసుకున్న చర్య దేశ ప్రభుత్వంపై విశ్వాసాన్ని కలిగించిందనిఅన్నారు. నేను నిరంతరం వార్తలు చూస్తూనే ఉన్నా. ఈ సందర్భంగా భారత ఆర్మీకి సెల్యూట్ చేస్తున్నా. ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు. దేశ ప్రజల బాధను విని పాక్ ఉగ్ర స్థావరాలపై ఎటాక్ చేసినందుకు కృతజ్ఞతలు. ఉగ్రవాదులపై దాడి చేస్తున్నట్లు వార్తలను విన్నప్పటినుంచి మా కుటుంబం మొత్తం ఎంతో సంతోషంగా ఉంది అని చెప్పారు. బాధితులకు న్యాయం జరిగిందని శుభమ్ ద్వివేది బంధువు మనోజ్ ద్వివేది అన్నారు. ఏప్రిల్ 22న మా శుభమ్‌ప్రాణాలు కోల్పోయినప్పుడు దేశంలో ఒక విప్లవం రాబోతోందని చెప్పాం. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ప్రధాని మోడీ కఠినమైన చర్యలు తీసుకుంటారని మాకు కచ్చితంగా తెలుసు. సైన్యం ఈరోజు ఇచ్చిన నిజమైన నివాళికి నేను ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మనోజ్ చెప్పారు. తండ్రి చనిపోయిన బాధలో కూడా ఇప్పుడు ఆనందపడుతున్నాం. ప్రధాని మోడీ తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటారని మాకు తెలుసు. ఈ ఆపరేషన్‌కు పెట్టిన పేరే అందుకు నిదర్శనం. ఉగ్రవాదుల వల్ల సోదరీమణులు తమ సింధూరం కోల్పోయినందున వారికి గుర్తుగా ఈ దాడులకు నామకరణం చేశారు. ఆనందంతో కూడిన కన్నీళ్లు ఆగవు" అని సంతోష్ జగ్‌దలే కుమార్తె అశ్విరి తెలిపారు.

ఆపరేషన్ సింధూర్ పేరు వినగానే నా కళ్లలో నీళ్లు తిరిగాయి. భారతీయ కుమార్తెల సింధూరం తుడిచిపెట్టిన ఉగ్రవాదులకు ఇదే సరైన సమాధానం. అందుకు ప్రభుత్వానికి, మోడీకి నా హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ మీడియాతో మాట్లాడారు సంతోష్ జగ్‌దలే సతీమణి. మరోవైపు పహల్గాం దాడిలో మరణించిన వారి కుటుంబసభ్యులకు ఉపశమనం కలిగిందని కేరళకు చెందిన ఎన్ రామచంద్రన్ కుమార్తె ఆరాధి తెలిపారు. ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వంతోపాటు భారత సైన్యానికి బిగ్ సెల్యూట్ చేశారు.

# ఆపరేషన్ సింధూర్‌పై భారత్‌కు ప్రపంచ దేశాల మద్దతు

**న్యూఢిల్లీ, మే 7:** పాకిస్థాన్ భూభాగంలోని ఉగ్రస్థావ రాలపై జరిగిన మెరుపుదాడులపై ప్రపంచ దేశాలు స్పందించాయి. భారత్‌పాక్‌ల ఘర్షణ త్వరగా ముగుస్తుందని అమెరికా ఆకాంక్షించింది. భారత్ దాడి చేయడం విచారకరమంటూ చైనా వ్యాఖ్యానించింది. భారత్, పాకిస్థాన్ రెండూ తమ పొరుగుదేశాలని తెలిపింది. రెండు దేశాల మధ్య ఘర్షణను ప్రపంచం భరించలేదని ఐక్య రాజ్య సమితి ఆందోళన వ్యక్తం చేసింది. భారత వైమానిక దాడులకు సంబంధించిన నివేదికల గురించి తమకు తెలిసిందని అమెరికా ప్రకటించింది. భారత్‌పాకిస్థాన్ మధ్య నెలకొన్న పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. దాడులు జరిగిన వెంటనే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియోకు ఫోన్ చేశారు. అత్యంత కచ్చితత్వంతో దాడులు జరిపామని, పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాల జోలికి వెళ్లలేదని దోవల్ పేర్కొన్నట్లు వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. భారత్‌పాక్ మధ్య ఘర్షణలు అతిత్వరగా ముగిసిపోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆకాంక్షించారు.

అటు భారత్, పాకిస్థాన్ జాతీయ భద్రతా సలహాదారులతో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో మాట్లాడారు. ఇరు దేశాలు కమ్యూనికేషన్ మార్గాలను తెరిచి ఉంచాలని, ఉద్రిక్తతలను నివారించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన చెందుతున్నామని చైనా తెలిపింది. భారత్, పాకిస్థాన్ రెండూ తమ పొరుగుదేశాలని, అన్ని రకాలుగా ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొంది. భారత్ చేసిన దాడులు విచారకరమని తెలిపింది. శాంతి, స్థిరత్వం కోసం భారత్‌పాక్ చొరవ చూపాలని, పరిస్థితిని సంక్లిష్టం చేయకుండా సంయమనం పాటించాలని కోరింది.

మరోవైపు, భారత మెరుపుదాడులతో పెరిగిన ఘర్షణలపై ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. భారత్, పాకిస్థాన్‌లు సైనిక సంయమనం పాటిం చాలని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ కోరారు. రెండు అణ్వస్త్ర దేశాల మధ్య సైనిక ఘర్షణను ప్రపంచం భరించలేదన్నారు. ఆత్మరక్షణ నిమిత్తం దాడి చేసే హక్కు భారత్‌కు ఉందని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

అమాయకులపై దాడి చేసి దాక్కోవడం కుదరదనే విషయాన్ని ఉగ్రవాదులు తెలుసుకో వాలని హెచ్చరించారు. ఆత్మరక్షణ కోసం భారత్ చ తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. భారత్‌పాక్ మధ్యఘర్షణలను ప్రపంచం భరించలేదని యూఏఇ ఉప ప్రధానమంత్రి షేక్ అబ్దుల్లా బిన్ జాయెద్ అన్నారు. ఇరు దేశాలు సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని సూచించారు. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.

# గతంలో సైనిక ఆపరేషన్లు ఎలా జరిగాయంటే?

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** పహల్గాం ఉగ్రదాడి తరువాత పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సైన్యం మంగళవారం అర్థరాత్రి దాటిన తరువాత ఆపరేషన్ సింధూర్ పేరిట మెరుపు దాడులుచేసి నేలమట్టం చేయడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం రేపింది. కేవలం 25 నిమిషాల వ్యవధిలో పలు ఉగ్రవాద స్థావరాలను సైన్యం ధ్వంసంచేసింది.కాగా భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ తరహాలో గతంలోనూ అనేక ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించడం గమనార్హం.

ఇందులో ముఖ్య మైనది 2019లో జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వా మాలో సిఆర్‌పిఎఫ్ బలగాలు ప్రయాణిస్తున్న బస్సు పై జరిగిన ఆత్మాహుతి దాడి తరువాత చేబట్టిన ఆపరేషన్ బులందర్ ఎంతో కీలకమై నది. 2019 ఫిబ్రవరిలో ఆపరేషన్ బులందర్ పేరిట సైన్యం పాకిస్తాన్‌లోని బాలకోట్‌లో గల జైష్ ఏ మహమ్మద్ ఉగ్రవాద శిబిరాలపై వైమా నిక దాడులు నిర్వహించింది.


1971 తరువాత పాక్‌లో భారత్ వైమానిక దాడులు చేయడం ఇదే మొదటిసారి. ఈ దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించగా ఈ సమయంలోనే వైమానిక దళ పైలట్ అభినందన్ వర్ధమాన్ పాక్ సైనికులకు పట్టు బడ్డాడు. అయితే అమెరికాజోక్యంతో వారం రోజుల తరువాత ఆయనను పాక్ భారత్‌కు అప్పగించింది.

దీనికి ముందు 2016లో జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా యూరీలో గల మిలటరీ బేస్‌పై ఉగ్రవాదులు దాడియేసి 19 మంది సైనికులను చంపారు. దీనికి ప్రతిగా వారంరోజుల వ్యవధిలోనే భారత సైన్యం నియంత్రణ రేఖను దాటి పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో గల ఉగ్రవాద శిబిరాలను యూరి సర్జికల్ స్ట్రైక్స్ పేరిట ధ్వంసం చేసింది.

ఈ దాడుల్లో భారత సైన్యానికి ఎలాంటి నష్టం వాటిల్లలేదు. అంతకు ముందు 1999లో జరిగిన కార్గిల్ యుద్ధం సమయంలో చేబట్టిన ఆపరేషన్ విజయ్, సఫేద్ సాగర్‌లు అప్పట్లో ప్రపంచ దేశాలను ఆకర్షిం చాయి.ఆ సమయంలోనే పాక్ అధ్యక్షుడుగా వున్న సైన్యాధ్యక్షుడు ముషరఫ్ ఈ ఘటన తరువాత పదవీచ్యుతడయ్యాడు.

**కార్గిల్ కొండలను పాక్ ఆక్రమించగా ఆపరేషన్ మేఘదూత్‌తో తిప్పికొట్టిన ఇందిరా గాంధీ**

ఇందిరాగాంధీ హయాంలో చేబట్టిన ఆపరేషన్ మేఘ్‌దూత్ పాక్‌లో వణుకుపుట్టించింది. అప్పట్లో కార్గిల్ కొండలు నిరాయుధీకరణ ఒప్పందంలో భాగంగా పాక్, భారత సైనికులు ఎవరు వెళ్లేందుకు వీల్లేకుండా వుంది. అయితే పాక్ సైనికులు పర్యాటకుల ముసుగులో ఈ కొండలను ఆపరేషన్ అబాబీల్‌లో భాగంగా ఆక్రమించగా దీనికి ప్రతిగా నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఆపరేషన్ మేఘ్‌దూత్ పేరిట భారీ సైనిక ఆపరేషన్ చేబట్టారు. భారత సైన్యం ధాటికి



పాక్ సైన్యంలో చాలా మంది చనిపోగా అప్పటి నుంచి కార్గిల్ కొండలు భారత సైన్యం ఆధీనంలోనే వున్నాయి. ఆపరేషన్ మేఘ్‌దూత్ చేబట్టిన కొన్నినెలలకే ఇందిరాగాంధీ ఉగ్రవాదుల కాల్పుల్లో చనిపోయారు. అంతకు ముందు 1971 యుద్ధంలో ఆపరేషన్ కాక్టస్ లిల్లీ ద్వారా భారత సైన్యం మేఘనా నదిని దాటి ప్రస్తుత బంగ్లాదేశ్ రాజధాని ఢాకాను చుట్టుముట్టి పాక్ సైన్యం లక్ష మందిని బంధించింది.

ఇదే సమయంలో ఆపరేషన్ ట్రెడెంట్, ఆపరేషన్ పైథాన్ పేరిట నౌకాదళ ఆపరేషన్ల తొ లిసారిగా యాంటి షిప్ మిస్సైళ్లను వాడి కరాచిలోని పాక్ నౌకలను, ఇంధన నిల్వలను ధ్వంసం చేసింది.

అంతకు ముందు 1965 యుద్ధం సమయంలో పాక్ ని యంత్రణ రేఖను దాటినపుడు భారత సైన్యం ఆపరేషన్ రిడిల్ ద్వారా లాహోర్, కసూర్ లక్ష్యంగా దాడులు చేసింది.

**కాశ్మీర్ కోసం భారత్..పాక్ తొలియుద్ధం**

ఇదిలావుండగా భారత్, పాక్ స్వాతంత్రం పొందిన కొన్ని నెలలకే ఇరు దేశాల మధ్య ఘర్షణ ఏర్పడింది. కాశ్మీర్‌ను ఆక్రమించేందుకు పాక్ మద్దతు వున్న ట్రైబల్ మిలీషియా దళాలు రాగా ఆ సమయంలో కాశ్మీర్ మహారాజు భారత్‌లో చేరడానికి సంసిద్ధత వ్యక్తం చేశాడు. దీంతో కాశ్మీర్‌ను రక్షించేందుకు భారత సైన్యం పాక్ సైన్యంపై దాడికి దిగింది, ఈ యుద్ధం దాదాపు ఏడాది పాటు సాగింది. చివరకు ఐరాస జోక్యంతో ఇరుదేశాలు కాల్పుల విరమణ పాటించాయి.

ఈసమయంలోనే కాశ్మీర్ మూడింట రెండు వంతుల భాగం భారత్ పరంగా ఒక భాగం పాక్ ఆక్రమణలో వుండిపోయింది. ఈ ప్రాంతానే పాక్ ఆక్రమిత కాశ్మీర్‌గా వుండి పోయింది. దీనినే పాక్‌లో ఆజాద్ కాశ్మీర్‌గా పిలుస్తారు. కాగా ఇందులో నుంచి కొంత భాగాన్ని పాక్ చైనా పరంచేసింది. ఇలా భారత సైన్యం దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు, ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు ఎప్పటి కప్పుడు తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తూనే వుంది. ఆపరేషన్ సింధూర్ ఈ కోవలోనిదే.

## పివోకేలో హతులైన ఉగ్రవాదులకు పాక్ ఆర్మీ అంత్యక్రియలు

**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలు, శిక్షణ కేంద్రాలను భారత్ ధ్వంసం చేసింది. 'ఆపరేషన్ సిందూర్'తో చేపట్టిన ఈ సైనిక చర్యలో సుమారు వంద మంది ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం. భారత్ దాడి తర్వాత పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో హతమైన పలువురు ఉగ్రవాదులకు అంత్యక్రియలు నిర్వహించారు. లష్కరే తోయిబా (ఎల్ఈటీ) కమాండర్ హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ ఈ ప్రార్థనలకు నేతృత్వం వహించాడు. నిషేధిత జమాత్ ఉద్‌దవా (జేయూడీ) సభ్యులతోపాటు పాకిస్థాన్ ఆర్మీ, పోలీస్, పౌర అధికారులు ఈ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ముర్దికేలో పాకిస్థాన్ జెండాలు కప్పిన శవపేటికలను పాక్ ఆర్మీ సిబ్బంది మోశారు. ఈ వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాగా, జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన ఘటనపై భారత్ ప్రతీకారం తీర్చుకున్నది. బుధవారం తెల్లవారుజామున 1 గంట నుంచి సుమారు అరగంట పాటు పాకిస్థాన్, పీవోకేలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు చేసింది.

8-5Pg6exHMNWJQE.qxd:8-5Pg6exHMNWJQE.qxd 08/05/25 12:06 AM Page 1



## మన్యంలో ఎన్‌కౌంటర్, ఇద్దరు మావోయిస్టులు మృతి

### - రెండు తుపాకులు స్వాధీనం

**పాడేరు/చింతూరు,మే7, ప్రభాతవార్త** పాడేరు, అల్లూరి జిల్లా పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరగటంతో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందినట్టు తెలుస్తోంది.ఈ ఎన్ కౌంటర్ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఏజెన్సీలో కొనసాగుతున్న కూంబింగ్ మావోయిస్టు కీలక నేత జగన్ అలియాస్ పండన్న మృతి మావోయిస్టు జగన్‌పై రూ.20 లక్షల రివార్డ్ మరో మావోయిస్టు రమేష్ మృతి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఎన్కౌంటర్ జరిగిన ప్రదేశానికి పోలీస్ బలగాలు తప్పా ఎవరు వెళ్ళలేని పరిస్థితి ఏ ప్రదేశంలో యుద్ధ వాతావరణం నెలకొని ఉంది. ఎన్కౌంటర్‌లో మృతి చెందిన ఇద్దరా..? లేదా ఇంకా ఎవరైనా ఉన్నారా అనేది గురువారం పోలీస్ లు వెల్లడించాల్సి ఉంది.

# దేశాన్ని కాలుష్య రహితంగా తీర్చి దిద్దడమే లక్ష్యం

### పోర్ట్‌లు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి శంతన్

**విశాఖపట్నం, మే 7, ప్రభాత వార్త :** పధాన మంత్రి ఆశయం మేరకు భారతదేశాన్ని కాలుష్య రహితంగా తీర్చి దిద్దడమే లక్ష్యం అని పోర్ట్ లు, షిప్పింగ్, జలమార్గాల శాఖామంత్రి శంతన్ ఠాకూర్ అన్నారు. విశాఖపట్నం పోర్టు ను బుధవారం ఆయన సందర్శించారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ (వీపీఏ) చైర్‌పర్సన్ డాక్టర్ ఎం. అంగముత్తు మంత్రి శంతన్ ఠాకూర్‌కు హృదయపూర్వక స్వాగతం పలికారు. ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోర్టులోని వివిధ కార్యాచరణ ప్రాంతాలను సందర్శించారు. వీపీఏ చేపట్టిన ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. వీపీఏ అధికారులతో సమీక్ష సమావేశాలకు అధ్యక్షత వహించారు. మరియు కీలకమైన వాటాదారులతో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. వీపీఏ మౌలిక సదుపాయాల సౌకర్యాలు, కీలక పనితీరు సూచికలు, రైలు మరియు రోడ్డు కనెక్టివిటీ, ఆధునీకరణ ప్రయత్నాలు, తోటల పెంపకం మరియు సౌరశక్తి ప్రాజెక్టులతో సహా పర్యావరణ కార్యక్రమాలు, ఫిషింగ్ హార్బర్ యొక్క అప్‌గ్రేడేషన్ మరియు దుమ్ము అణిచివేత వ్యవస్థల అమలును హైలైట్ చేస్తూ చైర్‌పర్సన్ వివరణాత్మక ప్రజెంటేషన్ ఇచ్చారు. సమాచార సాంకేతిక (ఐటీ) చొరవలు మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీ.ఎస్.ఆర్.) ద్వారా కమ్యూనిటీ ఔట్రీచ్ ప్రయత్నాలను కూడా పంచుకున్నారు, వీటిలో నైపుణ్య శిక్షణ, గిరిజన యువతకు విద్యా కార్యక్రమాలు మరియు ప్రసిద్ధ సంస్థలలో ప్లేస్‌మెంట్ మద్దతు ఉన్నాయి. ఈ సందర్భంగా మంత్రి వీపీఏ బృంద స్ఫూర్తి, అభివృద్ధి చొరవలను ప్రశంసించారు. వీపీఏ తూర్పు తీరంలో పొడవైన తీరప్రాంతాన్ని కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని వ్యూహాత్మక ఓడరేవు అయినందున మరియు క్రూయిజ్ టూరిజంను సులభతరం చేయడానికి షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్, షిప్ రీసైక్లింగ్‌లో అవకాశాలను అన్వేషించాలని అథారిటీని ప్రోత్సహించారు.

# తిరుమల సమాచారం

## అశ్వవాహనంపై మలయప్ప వేంచేపు

### - కన్నుల పండువగా పద్మావతి పరిణయం

**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో నారాయణవనంలోని ఆకాశరాజు కుమార్తె పద్మావతిని వివాహమాడిన ఘట్టం నిదర్శనంగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు పద్మావతి పరిణయోత్స వాలు నిర్వహిస్తున్నారు. రెండవరోజు బుధవారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకున్న మలయప్పస్వామి అశ్వవాహనం అధిరోహించగా, శ్రీదేవిభూదేవి పల్లకీపై మరోవైపు నారాయణగిరి ఉద్యాన వనంలోని కల్యాణవేదికపైకి మంగళ వాయిద్యాలనడుమ వేంచేపుచేశారు. కల్యాణవేదిక వద్ద ఆగమోక్తంగా కల్యాణఘట్టాన్ని జరిపించారు. కొలువు,ఎదుర్కోలు, పూలబంతులాట ,నూతన వస్త్రాలు ధరింపజేయడం వంటివి అర్చకులు జరిపించడంతో భక్తులు కన్నులపండువగా వీక్షించి ముగ్దులయ్యారు. అన్నమాచార్య కళాకారులు ఆలపించిన సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి.అక్కడ నుండి మంగళ వాయిద్యాల నడుమ స్వామిఅమ్మవార్లు తిరిగి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విఎస్‌ఒలు ఎస్వీవిరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో పరీక్షా ఫలితాలు

### - మన పిల్లలు మట్టిలో మాణిక్యాలు: మంత్రులు డోలా వీరాంజనేయ స్వామి, గుమ్మిడి సంధ్యారాణి



:ప్రతిభావంతమైన విద్యార్థులకు ప్రశాంసపత్రాలు అందిస్తున్న మంత్రులు డాక్టర్ డోలా వీరాంజనేయ స్వామి, గుమ్మిడి సంధ్యారాణి..

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టి వారిలో స్ఫూర్తి నింపేందుకు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయ స్వామి తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం ఏర్పాటు చేసిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయ స్వామి, గిరిజన సంక్షేమం మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు నగదు ప్రోత్సాహకాలు అందించటం ఇదే తొలిసారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫలితాలు రావలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అన్నారు. పేద విద్యార్థుల పట్ల ముఖ్యమంత్రి, మరియు మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ లు పత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు, తదిర మౌలిక ఏర్పాట్లు కొరకు రూ. 143 కోట్లు ఖర్చుచేసామన్నారు. నీట్ లో ఉచిత కోచింగ్ సెంటర్లను ఈ ఏడాది నుంచి 10 కి పెంచుతున్నామన్నారు. తద్వారా ఎక్కువ మంది ఐఐటీ, నీట్ తదితర విద్యా సంస్థల్లో ఎక్కువ సీట్లు దక్కే అవకాశం ఉందన్నారు.ప్రతిభ ఎవరి సొంతం కాదని, సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థుల వల్ల ఆయా సంస్థలకు మంచి పేరు వచ్చిందన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సీనియర్ ఇంటర్ లో 94 శాతం మార్కులు రావడం విద్యార్థుల, అధ్యాపకులు కృషికి నిదర్శనమన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు రెండు నెలలకు ఒకసారి కాస్మోటిక్ కిట్స్, నాణ్యమైన బియ్యంతో భోజనం అందిస్తామన్నారు. గురుకులాల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్యుల్ని నియమిస్తామన్నారు. సంరక్షకులు లేని విద్యార్థులకు వేసవి సెలవుల్లోనూ హాస్టళ్లలో వసతి కల్పిస్తున్నామన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపట్ల టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.



## కపిలేశ్వర ఆలయంలో పత్రపుష్పయాగం

**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 12వతేదీ సోమవారం పత్రపుష్పయాగం నిర్వహిస్తున్నారు. లోకక్షేమం కాంక్షిస్తూ ఆలయంలో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారులు, భక్తుల కారణంగా ఏవైనా లోపాలు జరిగిఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పత్రపుష్పయాగం నిర్వహించడంపరిపాటి. ఇందుకు 11వతేదీ ఆదివారం సాయంత్రం అంకురార్పణజరుగుతుంది.

12వతేదీ ఉదయం 7.30గంటల నుండి 9.30గంటల మధ్య కపిలేశ్వరస్వామి, కామాక్షి అమ్మవారి ఉత్స వర్లకు నవకలశ స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పంచామృతాభిషేకం, చెరకురసం, కొబ్బరినీళ్ళు, విబూది, పసుపు,చందనంతో అభిషేకం చేస్తారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పత్రపుష్పయాగ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తారు.

## పాకిస్థాన్ ఉగ్రదాడికి భారత్ దీటుగా సమాధానం :విహెచ్‌పి నేతలు

**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** భారత్‌లో కాశ్మీర్ ఒకభాగమని, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదులు 28మందిని పొట్టనుపెట్టుకోవడం దారుణమని, దానికి ప్రతీకారంగా భారత్ దాడులు ధీటుగా చేసిందని విశ్వహిందూపరిషత్ అధ్యక్షుడు అలోక్‌కుమార్ తెలిపారు. కాశ్మీర్‌ప్రజలు శాంతివాతావరణాన్ని కోరుకున్నారన్నారు. పాకిస్థాన్ దుశ్చర్యలను ప్రధాని మోదీ,హోంమంత్రి అమిత్‌షా ఖండించి, ధీటుగా సమాధానమివ్వడంతో పాకిస్థాన్‌కు భయం పట్టుకుందన్నారు. భారత్ అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. బుధవారం ఉదయం ఆయన విహెచ్‌పి నేతలు రాఘవులు, తనికెళ్ల రవికుమార్, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డితో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయఅధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దాతల ప్రోత్సాహం దిశగా టిటిడి !



**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం దాతలను ప్రోత్సహించే దిశగా కార్యాచరణ సిద్దంచేసింది. భక్తులకు సేవలందించడమేగాక ప్రజలకు అవసరమైన వైద్యం.విద్య పరంగా మెరుగైన సేవలందించేందుకు టిటిడి ఇప్పటికే చొరవచూపుతోంది. ఇందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానం అమలుచేస్తున్న పలు రకాల ట్రస్టులు, పథకాలను దాతల విరాళాలతోనే నిర్వహిస్తున్నారు. ఎస్వీఅన్నప్రసాదం, ఎస్వీప్రాణదానం, విద్యాదానం, గోసంరక్షణట్రస్ట్, వేదపరిరక్షణట్రస్ట్,ఎస్వీసర్వశ్రేయట్రస్ట్, బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని ట్రస్ట్,కాటేజీ దాతల పథకం,ఎస్వీబిసి వంటి అనేక రకాల పథకాలు టిటిడి నిర్వహిస్తోంది.ఈ విభాగాలన్నిటికీ ఒక డిప్యూటీ ఇఒను నియమించి పర్యవేక్షిస్తోంది. వీటిల్లో ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు ఇప్పటికే దేశవిదేశాల్లోని కోటీశ్వరులైన, ధనవంతులైన భక్తులు దాతలుగా వేలకోట్లరూపాయలు విరాళాలుగా ఇచ్చారు. ప్రాణదానం ట్రస్ట్‌కు విరాళాలు అందుతున్నాయి. ఇదివరకు టిటిడి దాతల నుంచి నగదు రూపంలో (డిడిలు, చెక్కులరూపంలో)మాత్రమే విరాళాలు సేకరిస్తోంది. ఇలా పెద్దమొత్తంలో విరాళాలిచ్చిన దాతలకు టిటిడి పలు రకాల ప్రయోజనాలను కల్పిస్తోంది. తిరుమలకు వచ్చిన దాతలకు ఏడాదిలో వసతి, శ్రీవారి దర్శనంలో ప్రత్యేక సౌకర్యాలు కేటాయిస్తుంది. ఇప్పుడు లక్షరూపాయలు విరాళాలిచ్చిన దాతలకు ప్రయోజనాలు వర్తింపజేసేలా చూస్తున్నారు. ఇప్పటికే పలురకాల ట్రస్టులు, పథకాలకు వేలమంది దాతలు ఉన్నారు. ఈ దాతలను మరింతగా ప్రోత్సహించి గోసంరక్షణతోబాటు ప్రాణదానట్రస్టను, ఆరోగ్యవరప్రసాదినిని మరింత బలోపేతం చేసి పటిష్టంగా అమలుచేయడానికి చూస్తున్నారు. దాతలు తమ విరాళాలను ఈ హుండీ ద్వారా,ఆన్‌లైన్‌లో, కియోస్క్ యంత్రాల ద్వారా విరాళాలివ్వడం మరింత సౌలభ్యం చేశారు.

# బిసిల అభ్యున్నతే లక్ష్యంగా చంద్రబాబు పాలన: మంత్రి సవిత



**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి జగన్ ఓర్వలేకపోతున్నాడని, కళ్లల్లో నిప్పులు పోసుకుంటూ రాష్ట్రంపైనా, కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. జగన్ పాపాలు పండే రోజులు దగ్గరపడ్డాయని, త్వరలోనే గాలి జనార్ధన్ రెడ్డి గతే పడుతుందని అన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రారంభించిన కుట్టు శిక్షణ కార్యక్రమంపై తన పత్రికలో జగన్ తప్పుడు రాస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ప్రజామోదం పొందిన కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం మానుకోకుంటే, ప్రజల ఛీత్కారానికి గురై ఉన్న 11 సీట్లు కూడా రావాని అన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ, సామాజిక గుర్తింపుతో పాటు ఆర్థికాభివృద్ధి కల్పించడమే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. అన్న ఎన్టీఆర్ నుంచి నేటి సీఎం చంద్రబాబు వరకు బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. మహిళలను ఆర్థిక భరోసా కల్పించాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. లక్షా రెండు వేల మందికి పైగా మహిళలకు కుట్టు మిషన్ ఉచితంగా అందజేసి, నిష్ణాతులతో 360 గంటల పాటు ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. మూడు లక్షలకు పైగా మహిళలు ఉచిత కుట్టు శిక్షణకు దరఖాస్తు చేసుకున్నారని, వారిలో అర్హులైన లక్షా 2 వేల మందిని లబ్ధిదారులు ఎంపిక చేశామని తెలిపారు. మహిళలకు మంచి చేయడాన్ని జగన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నాడని మండిపడ్డారు. ప్రస్తుతానికి రాష్ట్ర వ్యాప్తంగా 720 శిక్షణా కేంద్రాల్లో మహిళలకు టైలరింగ్ లో శిక్షణ అందజేస్తున్నామన్నారు.

# శరవేగంగా హంద్రీనీవా కాలువ పనులు

### మంత్రి పయ్యావుల కేశవ్




మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, మే 7 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్ద ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు, గ్రామ సభకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే పనులన్నింటిని పరిశీలించడానికి ఈనెల 9వ తేదీన వజ్రకరూరు మండలం కొనకొండ్ల ఛాయపురం మధ్యనున్న కెనాల్ ప్రాంతాన్ని సందర్శించనున్నారన్నారు. కాలువ వెడల్పు పనులు ఎంత మేరకు జరిగింది, పనుల పూర్తికి ఇంకా ఎన్ని రోజులు పడుతుంది అనేదానిపై సమీక్ష నిర్వహించనున్నారన్నారు. ఇప్పటికే దాదాపు 50 60 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. ముఖ్యమంత్రి పదేపదే చెప్తున్నారని, జూలై 10వ తేదీ డెడ్ లైన్ పెట్టారని, పదవ తేదీలోపల పనులు పూర్తి కావాలన్నారు. ఇది చరిత్రలో ఏ ప్రభుత్వంలోనూ జరిగినటువంటి పనులని, గతంలో ఎప్పుడో ముఖ్యమంత్రులు వచ్చి ఎప్పుడో బడ్జెట్ పెట్టి ఆ తర్వాత శంకుస్థాపనలు పెట్టి అనంతరం ఎప్పటికో పనులు ప్రారంభమయ్యేవన్నారు.

# ఆర్టీజీఎస్ లాంటి వ్యస్థలు ప్రభుత్వాలకు అవసరం

### స్విట్జర్లాండ్ రాయబారి మాయా టిస్సాఫీ



**విజయవాడ మే7 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ వ్యవస్థ అద్భుతమని ప్రభుత్వాలకు ఇలాంటి వ్యవస్థల అవసరం ఎంతో ఉందని స్విట్జర్లాండ్ రాయబారి మాయా టిస్సాఫీ అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్‌ను స్విట్జర్లాండ్ రాయబారి ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆర్టీజీస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రఖర్ జైన్ స్వాగతం పలికి వారికి ఆర్టీజీఎస్ పనితీరు గురించి వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలనే సదాశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినూత్న ఆలోచనల నుంచి ఆర్టీజీఎస్ వ్యవస్థ రూపుదిద్దుకోందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఈ సంస్థ ఒక వారధిలా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఫలాలు ప్రజలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చేరేలా ఈ సంస్థ పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ శాఖలు ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేలా ప్రజలకు తక్షణ సేవలు అందించేందుకు కావాల్సిన సాంకేతిక తోడ్పాటును ఈ సంస్థ అందజేస్తుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత మెరుగ్గా అందించడానికి వీలుగా మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందిస్తోందన్నారు. ప్రభుత్వ సేవలకోసం ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా కేవలం తమ సెల్ ఫోన్ లోని వాట్సాప్ ద్వారానే ప్రభుత్వ సేవలు పొందే సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుత 290 వరకు వివిధ రకాల సేవలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కల్పిస్తున్నామని రాబోయే రోజుల్లో వెయ్యి రకాల సేవలు ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తామని వివరించారు. ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అర్జీలు పెట్టుకునే సదుపాయం కూడా కల్పించామన్నారు. ప్రజలకు సేవలు అందించడమే కాకుండా ఆ సేవలపైన ప్రజల్లో సంతృప్తి చెందారా లేదా అనేది కూడా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి వాటికనుగుణంగా ప్రభుత్వ శాఖల పనితీరు మెరుగుపరుస్తున్నామన్నారు.

# నేటి నుండి కోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**రాపూరు (నెల్లూరు), మే 7, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు గురువారం నుండి ప్రారంభమైనున్నాయి. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబందించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయినాయి. భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూలైన్ల ఏర్పాటు, తాగునీటికి ప్రత్యేకంగా కుళాయిలు ఏర్పాటు వంటివి పూర్తి చేశారు. దీంతో పాటు ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ఆలంకరించారు. ఉత్సవాలలో బాగంగా స్వామి,అమ్మవారి ఉత్సవ మూర్తులను గోనుపల్లిలోని స్వామి వారి ఆలయం నుండి పల్లకిలు మోసుకుంటూ గోల్లబోయిన స్వామి వారి ఆలయం వద్దకు తీసుకెల్తారు. అక్కడ స్వామి వారు తోలిదర్శనం గోల్లబోయిన స్వామికి ఇచ్చిన అనంతరం బోయిల గోవింద నామస్మరణల మద్య స్వామి వారు ఉభయదేవేరులతో కోనకు చేరుకుంటారు. కోన ముఖద్వారం వద్ద స్వామి,అమ్మవార్లకు ఆలయ అర్చక స్వాములు ఘన స్వాగతం పలికి స్వామి వారిని ఆలయం వద్దకు తీసుకెల్తారు. మద్యాహ్నం 12.30లకు స్వామి వారి ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం(అభిషేకం), నిర్వహిస్తారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**అనంతసాగరం (నెల్లూరు), మే 7, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సోమశిల జలాశయం నుంచి 2వ పంట రబీకి నీటిని విడుదల చేశారు. తొలుత గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి నార్త్‌ఫీడర్ కెనాల్ ద్వారా 300క్యూసెక్కులు, పెన్నాడెల్టాకు 500ల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2వ పంటకు 3.60లక్షల ఎకరాలకు 44టిఎంసిలు, తెలుగు గంగ ప్రాజెక్ట్ కింద 1.60లక్షల ఎకరాలకు 16టిఎంసిలు నీటిని విడుదల చేశారు. గత ఐదేళ్ళ కాలంలో 2వ పంటకు నీటిని విడుదల చేయడంలో ప్రాంతాల మధ్య, రైతుల మధ్య తరచూ గొడవలు జరిగేవని ఎన్‌డిఎ కూటమి అధికారం చేపట్టిన తర్వాత సమగ్ర సాగునీటి యాజమాన్య వ్యవస్థ నీటి నిల్వ సామర్థ్యం, సరఫరాలో క్రమశిక్షణ పాటించడం వలన జిల్లాలో సోమశిల, కండలేరు జలాశయాల్లో సుమారు 100 టిఎంసిల నీటిని నిల్వ చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు సూచనల మేరకు జిల్లాలో రెండో పంటకు నీటిని విడుదల చేస్తున్నామన్నారు.

# తిరుమల వాసికి పాకిస్థాన్ నుండి బెదిరింపు ఫోన్‌కాల్

### -దీటుగా సమాధానమిచ్చిన వ్యక్తి

**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** ఓ వైపు పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకార చర్యలు తీసుకుంటుండగా ఇదే సమయంలో పాకిస్థాన్ నుండి తిరుమలవాసికి ఓ బెదిరింపు ఫోన్‌కాల్ రావడం మరింత ఉత్కంఠగా మారింది. అంతేగాక పాకిస్థాన్ నుండి వచ్చిన ఫోన్‌కాల్‌లో తిరుమల వాసితో కుటుంబవివరాలు చెప్పడం, బాంబువేసి కుటుంబసభ్యులను పేల్చేస్తామని బెదిరించడం ఇప్పుడు భద్రతను మరింత కట్టుదిట్టంచేసే దిశగా తీసుకెళుతోంది. తిరుమల పోలీసుల ప్రాథమిక వివరాల మేరకు...తిరుమలలో నివాసముంటున్న పగడాల త్రిలోక్‌కుమార్‌కు బుధవారం ఉదయం పాకిస్థాన్ నంబర్ నుండి ఓ ఫోన్‌కాల్ వచ్చింది. ఆ కాల్ రిసీవ్‌చేసుకున్న అతనికి ,అతని కుటుంబసభ్యుల పేర్లు కూడా వరుసగా చెప్పడంమరింత అనుమానం కలిగించింది. జాగ్రత్తగా ఉండండి, మీరేమి చేస్తున్నారో తెలుసునంటూ బెదిరించాడు. అతనికి హిందీ భాష తెలియడంతో కొంతసేపటికి తేరుకుని పాకిస్థానీయుడికి ధీటుగా సమాధానం చెప్పాడు. ఆ తరువాత వెంటనే 100కు ఫోన్‌చేసి పోలీసులకు పాకిస్థాన్ నుండి వచ్చిన ఫోన్‌కాల్, ఫోన్‌నంబర్ ,సంభాషించిన విషయాలు తెలిపాడు. తిరుమల పోలీసు అధికారులు కూడా అఘమేగాలపై త్రిలోక్‌కుమార్‌ను కలసి సమాచారం సేకరించారు. తిరుమలవాసికి ఈ క్లిష్టసమయంలో వచ్చిన సుమారు ఒకనిమిషం సమయం ఫోన్‌కాల్‌తో తిరుపతి, తిరుమల భద్రతను మరింత పటిష్టం చేసుకోవాల్సిన అవసరంఉందనేది పోలీసు ,భద్రత విభాగం ఉన్నతాధికారులు వ్యూహం రచించాల్సి ఉంది.

## ఉగ్రవాదులతో చేతులు కలిపిన పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలి - దేవాదాయ మంత్రి ఆనం

**అనంతసాగరం (నెల్లూరు), మే 7, ప్రభాతవార్త :** ఉగ్రవాదులతో చేతులు కలిపి మన భారతదేశాన్ని దెబ్బతీస్తున్న పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైదని రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సోమశిలలో జలాశయంనుంచి పెన్నా డెల్టాకు నీటిని విడుదల చేసేందుకు వచ్చిన మంత్రి విలేకర్లతో మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచంలో అగ్రదేశాల సరసన నిలుస్తున్న భారతదేశాన్ని దెబ్బతీయాలని పాకిస్తాన్ ఉగ్రవాదులతో చేతులు కలిపి కాశ్మీర్‌లోని పహలా ంగంలో ఉగ్రదాడికి పాల్పడిందన్నారు. ఈ దాడిలో 28మంద్రి ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు తగిన మూల్యం చెల్లించుకునే సమయం ఆసన్నమైందన్నారు. భారతీయులంతా దేశ భద్రత కోసం సంఘటితం కావాలన్నారు. మంగళవారం అర్ధరాత్రి పాకిస్తాన్ భూగంపై ఉన్న ఉగ్రవాదులను ఆపరేషన్ సింధూర్‌పేరుతో భారత సైన్యం అంతమొందించడం భారతదేశాన్ని సగౌరవంగా తలెత్తుకునేలా చేసిందన్నారు. ఉగ్రవాదం అంతమయ్యేవరకు ఇది కొనసాగుతుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదేశమని, ఆర్థికంగా అన్ని రంగాల్లో బలపడుతున్న భారత్‌ను ధైర్యంగా ఎదుర్కోలేక ఉగ్రదాడులను పాకిస్తాన్ ప్రోత్సహిస్తుందన్నారు. దేశ ప్రజలందరూ దేశ రక్షణకోసం భరత ప్రనభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రజలందరూ అండగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు.

# కల్లూరు గ్రామంలో విషాదం - కెనాల్ లో బట్టలు ఉతకడానికి వెళ్లి ముగ్గురు మృతి


**యల్లనూరు, మే 7 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం యల్లనూరు మండలం కల్లూరు గ్రామం వద్ద ఉన్న పులివెందుల బ్రాంచ్ కెనాల్ లో బట్టలు ఉతకడానికి వెళ్లి ప్రమాదవశాత్తు ముగ్గురు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కల్లూరు గ్రామానికి చెందిన నాగలక్షుమ్మ (60) బట్టలు ఉతుకేందుకు కాలువ వద్దకు వెళ్లింది. ఆమెతో పాటు మనవడు జాషువా (7), మనవరాలు లిడియా (9) కాలువ వద్దకు వెళ్లారు. నాగలక్షుమ్మ బట్టలు ఉతుకు తుండగా మనవడు, మనవరాలు కాలువలో ఆడుకునేందుకు దిగి ప్రమాదవశాత్తు మునిగిపోతుండగా వారిని కాపాడేందుకు వెళ్లిన నాగలక్షుమ్మ కూడా కాలువలో మునిగి మృతి చెందింది.

8-5P g7exHMNWJQE.qxd:8-5P g7exHMNWJQE.qxd 08/05/25 12:05 AM Page 1



## వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర భవిష్యత్ తరాలకు అవసరం: మంత్రి పొన్నం ప్రభాకర్

### విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు



పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 7, ప్రభాతవార్త:** పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర ఎంతో గొప్పదని, ఆయన చరిత్ర భవిష్యత్ తరాలకు ఎంతో అవసరమని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. బుధవారం విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఉత్సవ సమితి ట్యాంక్‌బండ్ పైనున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహంవద్ద 332వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై మంత్రి మాట్లాడుతూ కాలజ్ఞాని అయిన వీర బ్రహ్మంగారి చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియచేస్తున్న విశ్వకర్మ ఫౌండేషన్ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఉత్సవ సమితి కన్వీనర్ విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అడ్లూరి రవీంద్రాచారి మాట్లాడుతూ స్వామి వారి ఆరాధన, జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. వీరబ్రహ్మేంద్రస్వామిపై రచించిన భక్తి పాటలతో ట్యాంక్‌బండ్ మారుమ్రోగింది. ఈ మహోత్సవంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి.హనుమంతరావు, తెలంగాణ తొలి స్పీకర్ మధుసూదనాచారి, బిసికమిషన్ చైర్మన్ నిరంజన్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌లు పాల్గొని స్వామివారి విగ్రహానికి పూలమాలలు వేయగా, విశ్వకర్మనాయకులు లాల్‌కోట వెంకటాచారి, మదన్‌మోహన్, కుందారం గణేష్‌చారి, త్రిమూర్తుల గౌరీ శంకర్, విశ్వకర్మ ఫౌండేషన్ సభ్యులు మహారాజ రవీంద్రాచారి, చింతోజు మాదవరావు, రాఘవేందర్, రాగిశోభన్, శ్రీనివాసులు, తోట రామస్వామి, బాలాచారి, శ్రీనివాసాచార్య తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ఎల్ఎస్, సమ్మక్కసారక్క ప్రాజెక్టులకు

# త్వరగా నీటిని కేటాయించండి

### పాలమూరుకు 90 టిఎంసిలు, సమ్మక్కకు 44టిఎంసిలు నీరు ఇవ్వండి

### ఆంధ్రప్రదేశ్ కృష్ణాజలాలను అక్రమంగా తరలించడం నివారించండి

### పోలవరం బ్యాక్‌వాటర్ ముప్పు నివారించండి

### సిడబ్ల్యుసి చైర్మన్ అతుల్‌జైన్‌ను కలిసి విన్నవించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్,మే7,ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్, సమ్మక్క సారలక్క ప్రాజెక్టులకు నీటిని కేటాయించే విషయంలో త్వరగా నీటి కేటాయింపులు చేయాలని తెలంగాణ పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్రజలవనరుల సంఘం కార్యాలయంలో చైర్మన్ అతుల్‌జైన్‌ను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,ఇఎన్‌సి చీఫ్ జి.అనీల్‌కుమార్ కలిసి నీటిపారుదల రంగంకు సంబందించిన అనేక అంశాలపై చర్చించారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 90 టిఎంసి ల నీరు కేటాయించాలని కోరారు. మొదటి దశలో 45 టిఎంసిలు వెంటనే ఇవ్వాలని ఆయన కోరుతూ దానికి అనుగుణంగా మౌళిక వసతుల నిర్మాణాలు కలిగి ఉన్నట్లు డాక్యుమెంట్లు వారికి సమర్పించారు.ములుగు జిల్లా తుపాకుల గూడెంలో సమ్మక్క సారలమ్మకు 6.94 టిఎంసిల నీటి సామర్థ్యంతో బ్యారేజ్ నిర్మించామని అనేక గ్రామాలకు తాగునీటి వసతి కల్పిస్తుందని ఆయన అతుల్ జైన్‌కు వివరించారు.44 టిఎంసిలు ఈ ప్రాజెక్టు నుంచి ఎత్తిపోసేందుకు వీలుగా నీటి కేటాయింపులు చేయాలని సూచించారు. కరువుకు గురికాకుండా వ్యవసాయ పంటలు పండించడానికి వీలవుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అక్రమంగా కృష్ణానది నీటిని తరలిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. టెలిమెట్రిక్ పద్దతిలో నీటిని కొలచి కేటాయింపులకు మించి అక్రమంగా నీటిని వాడుకోవడాన్ని నివారించాలని సూచించారు. కెఆర్ఎంబికి టెలిమెట్రిక్ పరికాల కొనుగోలు తన వాటా నిధులు ఇచ్చామని తెలిపారు. పోలవరం



బుధవారం న్యూఢిల్లీలో కేంద్రజలవనరుల సంఘం కార్యాలయంలో చైర్మన్ అతుల్‌జైన్‌ను కలిసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,అధికారులు

ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా తెలంగాణకు పొంచి ఉన్న ముప్పుపై కూడా ఆయన వివరించారు. కెఆర్ఎంబి చైర్మన్ పోలవరం ప్రాజెక్టు అథారిటి అదనపు బాధ్యతతో ఉన్న మీరు అంతరాష్ట్ర నది జలాల పంపిణీ పారదృకంగా పంపిణీచేయాలని కోరారు. పోలవరం నిర్వాసితులు అత్యధికంగా బ్యాక్ వాటర్ కారణంగా అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కాళేశ్వరం అన్నారం సుందిళ్ళ ప్రాజక్టులు పనికిరావని ఎన్‌డిఎస్‌ఏ తేల్చి చెప్పాయని ప్రత్యామ్నయంగా ముందుకు వెళ్ళే మార్గం నిర్ధేశించలని ఉత్తమ్ కోరారు. కాళేశ్వరం లోపాలపై కూడా ఆయన సిడబ్ల్యుసి చైర్మన్‌తోచర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పొరపాట్లు దిద్దుబాటు చేసి గోదావరి నీటిని వినియోగించుకొనే సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు.



## అయోధ్య, కాశీలో తెలుగు భక్తుల కోసం భూమి కేటాయించాలి

### ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు విజ్ఞప్తి చేసిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 7, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల నుండి అయోధ్య మరియు కాశీకి వచ్చే భక్తులకు వసతి, పార్కింగ్ వంటి నిర్మాణాలకు భూమి కేటాయించాలని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను లక్నోలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అయోధ్య శ్రీరామమందిరంకు, కాశీవిశ్వనాథ ఆలయ దర్శనానికి తెలుగురాష్ట్రాల నుండి వచ్చే భక్తుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోందని, ఈ క్రమంలో భక్తులకు తక్కువ ధరలకు, సురక్షితమైన వసతి, భోజన,పార్కింగ్, శుచిగృహాల వంటివి అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక ఏర్పాట్ల అవసరం ఉంద న్నారు. తెలుగు ప్రజల అవసరాలను గుర్తించి, వారి వసతులకై 200 చదరపు గజాల నుండి ఒక ఎకరం వరకు భూమిని కేటాయించాలని కోరారు. భూమిని కేటాయించిన అనంతరం అవసరమైన నిర్మాణాలను ఎంపీ నిధుల ద్వారా లేదా ఇతర సంబంధిత నిధుల సహాయంతో చేపడతామని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా తెలంగాణ నుంచి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో ఉండటంతో, వారిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రికి వినతి పత్రం అందచేయటం జరిగిందని, దీనిపై ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ ప్రతిపాదనతో భక్తుల యాత్రను మరింత సౌకర్యవంతంగా మార్చడమే కాకుండా, తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సింగరేణిలో అవినీతిపై ఉక్కు పాదం

# అక్రమార్కులను పట్టిస్తే రూ.10 వేల నజరానా

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** అవినీతి, అక్రమార్కులపై ధైర్యంగా సమాచారం ఇవ్వాలని సింగరేణి యాజమాన్యనం విజ్ఞప్తి చేసింది. అటువంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న ఎంతటి వారైనా ఉపేక్షి ంచేది లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్, ఏసీబీకి అందించినట్లయితే వారికి పూర్తి రక్షణ, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపింది. ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషకం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. మెడికల్ బోర్డు ప్రక్రియలో అన్‌ఫిట్ చేయిస్తామని,బదిలీలు జరిపిస్తామని, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని, డిప్యూ టేషన్లు, ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని ఈ నెల 6వ తేదీన అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సింగరేణి ఈ ప్రకటన జారీ చేసింది. అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షి ంచబోదని, కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. అవినీతి చర్యలకు పాల్పడే వారిని, వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది. అదే సమయంలో సింగరేణి కార్మికులు వక్రమార్గాల్లో పయనించి జీవితాన్ని పాడుచేసుకోవద్దని సూచించింది. ఏరియాల్లో, గనుల్లో, డిపార్ట్ మెంట్ ల్లో సింగరేణి ఉద్యోగులు లేదా అధికారులు, లేక బయట వ్యక్తులు ఎవరైనా సరే లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు మరియు ఏసీబీకి అందించాలని పేర్కొంది. గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తుచేసింది. చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది. ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది. సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

## అప్పులు తీర్చేమార్గం లేక నలుగురు రైతుల ఆత్మహత్య

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల తదితర కారణాలతో కష్టించి పండించిన పంటలు దిగుబడులు రాకపోగా, వాటి నిమిత్తం చేసిన అప్పులు తీర్చేమార్గం లేక తీవ్ర మనస్తాపంతో రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాలకు చెందిన నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. తెలంగాణలోని మంచిర్యాల, సిద్దిపేట, నిర్మల్ జిల్లాల్లో ఈ సంఘటనలు చోటుచేసుకున్నాయి.

రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పౌనూర్ గ్రామానికి చెందిన కౌలు రైతు బౌతు శంకర్ (45) ఐదెకరాలు కౌలు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. సాగు నిమిత్తం వివిధ చోట్ల రూ.6 లక్షల అప్పు తీసుకువచ్చారు. అయితే ఇటీవల గాలివానకు పంట మొత్తం నేలవాలింది. దిగుబడి రాదేమోనని, అప్పులు తీర్చలేనేమో నన్న బెంగతో ఇంట్లో గడ్డి మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. అలాగే సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని దుంపలపల్లికి చెందిన అండెం రవీందర్‌రెడ్డి (36) తనకున్న రెండెకరాల్లో వ్యవసాయం చేస్తున్నారు. అందినకాడల్లా అప్పులు తెచ్చి సాగునీటి కోసం పొలంలో మూడు బోరు బావులు తవ్వించినా చుక్కనీరు పడలేదు. బోర్లు వేసినందుకు చేసిన అప్పులు పెరిగిపోయాయి. ఈ అప్పులు ఎలా తీర్చాలో తెలియక మానసికంగా కుంగిపోయి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఇక నిర్మల్ జిల్లా తానూర్ మండలం ఝరి గ్రామానికి చెందిన బొడ్డొల్ల పోతన్న (53) రెండు ఎకరాల భూమిలో వ్యవసాయం చేస్తున్నారు.

సాగుకు రూ.3 లక్షల వరకు అప్పులు కాగా, వాటిని చెల్లించే స్థోమత లేక మనస్తాపానికి గురై మండల శివారు చేనులో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇక ఇదే జిల్లా భైంసా మండలం గుండెగాంకు చెందిన సూర్యవంశీ ప్రసాద్ (48) పంచాయతీ కార్యాలయంలో కారోబార్‌గా పనిచేస్తున్నారు. ప్రసాద్ తన నాలుగెకరాల్లో సోయా సాగు చేశాడు. వర్షాకాలంలో బ్యాక్‌వాటర్ పెరగడంతో సోయాపంట పూర్తిగా మునిగిపోయింది. ఈ యాసంగిలో సాగుచేసిన జొన్న పంటను కోతకోసి ఆరబెట్టగా గాలి దుమారంతో కూడిన వర్షానికి కంకులన్నీ తడిచిపోయాయి. దీంతో సాగుకు చేసిన రూ.6 లక్షల అప్పు ఎలా తీర్చాలో తెలియక మనస్తాపం చెంది చేను వద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

## పెద్ద మొత్తంలో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ పట్టివేత

### ఢిల్లీ టు హైదరాబాద్ దిగుమతి మద్యాన్ని పట్టుకున్న ఎస్‌టిఎఫ్

### రూ. 4 లక్షల విలువచేసే 105 మద్యం బాటిళ్లు స్వాధీనం

**హైదరాబాద్,మే7,ప్రభాతవార్త:** పాత కార్లు ఎక్కడ కనిపించినా తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఎక్కువ ధరలకు అమ్మకాలు జరిపే వ్యాపారాన్ని చేస్తూ..సైడ్ బిజినెస్‌గా కొనుగోలు చేసినటువంటి కార్‌లో ఆయా రాష్ట్రాల్లో తక్కువ ధరలకు లభించే మద్యం బాటిల్లను తీసుకువచ్చి హైదరాబాదులో ఎక్కువ ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నటువంటి ముఠాను బుధవారం ఎస్‌టిఎఫ్ డి టిమ్ సీఐ నాగరాజు బృందం పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే నాగర్ కర్నూలుకు చెందినటువంటి రవీందర్ క్షత్రావత్ అనే వ్యక్తి తరచూ ఢిల్లీ ఇతర రాష్ట్రాలకు వెళ్తూ పాత కార్లను కొనుగోలు చేసి తీసుకువచ్చి హైదరాబాదులో ఎక్కువ ధరలకు అమ్మకాలు జరిపే వ్యాపారం నిర్వహిస్తాడు. ఢిల్లీ ప్రాంతాల్లో కొనుగోలు చేసిన కారులో తక్కువ ధరలు కలిగిన మద్యం బాటిల్లను కారు వెనుక డిక్కీలో వేసుకుని హైదరాబాద్‌కు తీసుకొని వస్తాడు. ఢిల్లీ నుంచి తీసుకొచ్చినటువంటి మద్యం బాటిలను తన మిత్రుడైన నాగిరెడ్డి నాగర్ కర్నూల్ చెందినటువంటి వ్యక్తి కర్మన్ఘాట్ హస్తినాపురంలో అని సంతోష్ మాత కాలనీలో నివాసముంటున్న హౌస్ నెంబర్ 8792/41 మద్యం బాటిల్లను అందజేస్తాడు. ఢిల్లీ నుంచి తీసుకొచ్చినటువంటి మద్యం బాటిలను అమ్మకాలు జరిపిన లాభాల్లో ఇద్దరూ పంచుకుంటారు.ఈ సమాచారం సేకరించిన ఎస్‌టిఎఫ్ డి టీం సిఐ నాగరాజుతో పాటు ఇతర సిబ్బంది కలిసి నాగిరెడ్డి ఇంటిలో దాడులు నిర్వహించారు.ఈ దాడిలో ఢిల్లీకి చెందినటువంటి 105 మద్యం బాటిల్లు లభ్యమయ్యాయని సీఐ తెలిపారు. పట్టుకున్న మద్యం బాటిళ్లలో బ్లాక్ లేబుల్ 24 రెడ్ లేబుల్ 36 శివాజీ రీగల్ 31 సిగ్నేచర్ 4 రాయల్ గ్రీన్ నాలుగు రాయల్ చాలెంజ్ ఆరు బాటిల్లు ఉన్నట్లు ఆయన తెలిపారు.

పట్టుకున్న మద్యం బాటిల్ల విలువ రూ.4 లక్షల మేర ఉంటుందని అంచనా వేశారు. మద్యం బాటిల్లను పట్టుకున్నటువంటి ఎస్‌టిఎఫ్ డీ టీంను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షాన్ వాజ్ ఖాసిం,ఎస్ టి ఎఫ్ డి టీం లీడర్ యాదవులు అభినందించారు.



బుధవారం ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న హరీష్‌రావు

## పాలన చేత కాకపోతే పదవి నుంచి దిగిపో

### సిఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీష్‌రావు హితవు

**సిద్దిపేట రూరల్, మే 7, ప్రభాతవార్త:** పాలన చేత కాకపోతే పదవి నుంచి దిగిపో అని సిఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సూచించారు. సిద్దిపేట జిల్లా ఇర్కోడ్‌లోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వర్షానికి తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు వడ్లను కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేసే వారే దిక్కులేరన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి అప్పులు పుట్టడం లేదని వ్యాఖ్యాలు చేయడం సిఎంగా ఫెయిల్ అయ్యారని తెలిపారు.హైదరాబాద్‌లో కూర్చొని రోజు అందాల పోటీలపై సిఎం రేవంత్‌రెడ్డి సమీక్షలు నిర్వహిస్తున్నారు కానీ రైతుల తిప్పలు పట్టించుకోవడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి చిల్లర మాటలు తగ్గించి రైతులకు మేలు చేయాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి 43 సార్లు విమానం ఎక్కి దిగడం తప్ప ఢిల్లీకి వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. మంత్రులు గాలిమోటర్ల ప్రయాణాలు తప్ప ఒరగబెట్టిందేమిలేదన్నారు. ప్రభుత్వం రైతుల నుంచి తరుగు పేరిట 5 కేజీల వడ్లు కట్ చేస్తున్నారని తెలిపారు. వర్షానికి తడిసి మొలకెత్తిన ధాన్యం కొనుగోలు చేయడం లేదని వెంటనే మొలకెత్తిన ధాన్యాన్ని సైతం కొనుగోలుచేసి రైతులకు మద్దతు ధర చెల్లించాలన్నారు. పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని, కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ప్రతిరైతు ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఆయన వెంట మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కులగణనతోనే బిసిల జీవితాల్లో వెలుగులు: ఆర్.కృష్ణయ్య



బుధవారం జరిగిన సదస్సులో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మే 7,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన నిర్వహిస్తే దేశంలోని బిసిల జీవితాల్లో వెలుగులు నిండుతాయని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు బుధవారం హైదరాబాద్ లక్డికపుల్‌లో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభారణం కృష్ణమోహన్ అధ్యక్షతన ప్రధాని మోడీకి కృతజ్ఞత సదస్సు ఏర్పాటు చేశారు. దీనికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య , రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిరంజీవులు ముఖ్య అధితులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ 40ఏళ్ల పోరాట ఫలితంగానే ఈ చరిత్రాత్మక నిర్ణయమన్నారు. కాంగ్రెస్ పార్టీనాయకులు తమ ఒత్తిడి వల్ల కేంద్రం నిర్ణయం తీసుకుందని మాట్లాడుతున్నారని మరి 60యేళ్ల వారి పాలనలో ఎందుకు కులగణన చేయలేదని ప్రశ్నించారు. త్వరలో కేంద్రంలో ప్రత్యేక బీసీమంత్రిత్వశాఖ ఏర్పడనుందని, రాష్ట్రంనుండి బిసి సంఘాల నాయకులతో మోడీని కలిసి ఆయనను ఆత్మీయంగా సన్మానిం చుకుంటామని కృష్ణయ్య స్పష్టం చేశారు. రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు మాట్లాడుతూ గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా త్వరితగతిన కులగణన చేపట్టాలన్నారు. ఓబీసీ లెక్కలతో పాటు ఓసీల లెక్కలు కూడా తీయాలని అప్పడే ఈడబ్ల్యూఎస్‌రిజర్వేషన్ల పునఃసమీక్ష చేసే అవకాశం ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం, నీలం వెంకటేష్, జిల్లపల్లి అంజి, రామకృష్ణ, సతీష్, బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, చేనేత కులాల ఐక్య వేదిక రఘురాంనేత, బలిజసంఘం వెన్నె ఈశ్వరప్ప,యాదవసంఘం రాములుయాదవ్, వీరభద్రీయసంఘం కె.వీరస్వామి పాల్గొన్నారు.

## నేటి నుంచి 14 వరకు ప్రత్యేక సోదాలు

### ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టర్ షానవాజ్ ఖాసిం

**హైదరాబాద్, మే 7,ప్రభాతవార్త:** యువత,ప్రజలకు ప్రాణాంతంగా మారిన గంజాయి, డ్రగ్స్‌ను పూర్తిస్థాయిలో అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ కీలక భూమిక పోషించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టర్ షానవాజ్ ఖాసిం అన్నారు. బుధవారం ఎస్‌టిఎఫ్ టీమ్‌ల సమావేశ అనంతరం ఆయన మాట్లాడుతూ గురువారం (8వతేదీ)నుంచి 14 వరకు తెలంగాణలో దాడులు నిర్వహించాలని డెరెక్టర్ ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్‌తోపాటు ఆల్ప్రోజోలం, డైజోపామ్ రవాణ, అమ్మకాలు, వినియోగం, దిగుమతుల పై నిఘా పెట్టిపట్టుకోవాలని డైరెక్టర్ సూచించారు.ఈ స్పెషల్ డ్రైవ్‌లో యంత్రాంగం పనితీరే ప్రమాణికంగా నిలుస్తుందని డైరెక్టర్ అభిప్రాయ పడ్డారు.గతసంవత్సరం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధ్వర్యంలో జనవరి, జూన్, సెప్టెంబర్ నెలల్లో ఎన్‌డీపీఎస్‌పై స్పెషల్ డ్రైవ్‌నిర్వహించామని,ఈ మూడు స్పెషల్ డ్రైవ్‌లో 383కేసులు నమోదు అయ్యాయని, 644నిందితులను అరెస్టుచేసి 2639 కేజీల గంజాయి, 99.23గ్రాముల ఎండిఎంఎ, 6.33 కేజీలఆల్ప్రోజోలంను స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

## చేయి పార్టీ చేతులెత్తేసింది: తెలంగాణ బిజెపి

**హైదరాబాద్, మే 7 ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న చేయి పార్టీ చేతులెత్తేసింది అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఉద్దేశించి బిజెపి తెలంగాణ ట్వీట్ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు సమ్మెకు పిలుపునివ్వడం పట్ల ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై విపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బిజెపి తెలంగాణ ట్విట్టర్ వేదికగా పోస్ట్ పెట్టింది. ఇందులో అణాపైసా అప్పు పుడ్తలేదన్ను కోసినా ఎక్కువ ఆదాయం రాదు అంటూ చెయి పార్టీ చేతులెత్తేసింది అని కాంగ్రెస్ నాయకుల ఫోటోలను షేర్ చేసింది. అభయ హస్తమని నమ్మించి ప్రజల నెత్తిన భస్మాసుర హస్తాన్ని పెట్టిందని, మార్పు అంటూ ఊదరగొట్టి ఉద్యోగుల కడుపు మాడ్చిందని ఆరోపించింది. అంతేగాక తెలంగాణ ప్రగతికి పాటు పడతామని దోచుకోవడానికి, దండుకోవడానికి మార్గాలు వెతుక్కున్నదని సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇచ్చిన హామీలు గుర్తుచేస్తే అధికార అహంతో మండిపడుతున్నదని, చేసిన వాగ్దానాల గురించి ప్రశ్నిస్తే పదవి ఉన్నదనే పొగరుతో అణిచివేస్తున్నదని ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఇక పదేళ్ల పాపిష్టి పాలన తెలంగాణను ఆగం చేస్తే కాంగ్రెస్ దుష్ట పాలన తెలంగాణను పీడిస్తున్నదని బిజెపి ట్విట్టర్‌లో పేర్కొంది.

## ఆర్టీసి బస్సులో ప్రయాణించిన మంత్రి పొన్నం

### మహిళలకు ఉచిత ప్రయాణంపై ఆరా

**కొండపాక, మే 7, ప్రభాతవార్త:** రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ బుధవారం సిద్దిపేట జిల్లా రాజీవ్ రహదారిపై దుద్దెడ శివారులో ఉన్న టోల్‌గేట్ దగ్గర తన వాహనం దిగి కరీంనగర్ డిపోకు చెందిన ఆర్టీసి బస్సులో ప్రయాణికులతో కలిసి జిల్లా కలెక్టరేట్ వరకు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో ముచ్చటించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఆర్టీసిలో అందుతున్న ఉచిత ప్రయాణంపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఆర్టీసి బస్సులల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగు తుందన్నారు. ఆర్టీసికి ప్రతినెల ప్రభుత్వం రూ.330 కోట్లు చెల్లిస్తుందన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసిని నిర్వీర్యం చేస్తే కాంగ్రెస్ సర్కారు నిలబెట్టుకుంటూ వస్తుందన్నారు. ఆర్టీసిలో కొత్త బస్సులు కొనుగోలు చేశామని దేశానికే తెలంగాణ ఆర్టీసి రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. ఆర్టీసి వాళ్లకు



కూడా కొన్ని ఇబ్బందులున్నయన్నారు. బిటెక్ చదు వుతున్న విద్యార్థులతో మాట్లాడారు. కొంత మంది బస్సులో సీట్లు దొరకక నిలబడ్డ మహిళలు బస్సుల్లో సీట్లు దొరకడం లేదనగా స్పందించిన మంత్రి మహిళా సంఘాల అధ్వర్యంలో మరిన్ని కొత్త బస్సులు కొంటున్నామని, మరి కొన్ని కొత్త నౌకర్లు కూడా ఇస్తున్నామని ప్రయాణికులతో అన్నారు. పది సంవత్సరాలు ఆర్టీసి నష్టల బాటలో ఉందని అది రిపేర్ చేయాలంటే కొంత టైం పడుతుందని అన్నారు,

## శాతవాహన వర్సిటీ ప్రొ.సుజాతపై చర్యలు తీసుకోవాలి

### బిజెపి ఎమ్మెల్యేలు రాజాసింగ్, పాయల్ శంకర్, పాల్వాయి హరీష్, ధన్‌పాల్ సూర్యనారాయణ

**హైదరాబాద్, మే 7 ప్రభాతవార్త:** ఆపరేషన్ సింధూర్‌ను ఎగతాళి చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత చేసిన వ్యాఖ్యలను బిజెపి ఎమ్మెల్యేలు రాజాసింగ్, పాయల్ శంకర్, పాల్వాయి హరీష్, ధన్‌పాల్ సూర్యనారాయణలు తీవ్రంగా ఖండిస్తున్నాను. పహల్గాం ఉగ్రదాడిలో 26 మందిని పొట్టన పెట్టుకున్న టెర్రరిస్టులకు గట్టిగా బుద్ధి చెప్పేందుకు భారత సైన్యం అత్యంత సాహసోపేతంగా ఆపరేషన్ సింధూర్ పేరిట దాయాది దేశంలోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేస్తే, దానిని తప్పుబట్టేవిధంగా ప్రొఫెసర్ సుజాత వ్యవహరించడం దుర్మార్గం. ఇది ముమ్మాటికి దేశద్రోహమే అవుతుందన్నారు. రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యురాలైన సుజాత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. అంతేకాదు, తక్షణమే ఆమెను సస్పెండ్ చేసి, రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు.

8-5pg10.qxd:8-5pg10.qxd 08/05/25 10:38 PM Page 1



# టెన్షన్‌గా ప్లే ఆఫ్ రేస్

## మారుతున్న సమీకరణాలు

## ఆ నాలుగు జట్లకే అవకాశాలు

## పాయింట్ల పట్టికలో అనూహ్య పరిణామాలు



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 18 లీగ్ మ్యాచ్‌లు ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ మెగా క్రికెట్ టోర్నీలో ఇప్పటికే 57 మ్యాచ్ లు పూర్తయ్యాయి. లీగ్ దశలో ఇంకా 14 మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. మరోవైపు ప్లే ఆఫ్ రేస్ జట్లలో టెన్షన్ పుట్టిస్తున్నాయి. ప్లే ఆఫ్ రేస్‌కు చేరుకునేందుకు టీములు పట్టుదలతో సతాత చూపిస్తుండటంతో ఐపీఎల్ లీగ్ దశ మ్యాచ్‌లు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో 56 మ్యాచ్‌ల తర్వాత, గుజరాత్ టైటాన్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండవ స్థానంలో ఉండగా, పంజాబ్‌కింగ్స్, ముంబై ఇండియన్స్ వరుసగా3,4 స్థానాల్లో ఉన్నాయి. మిగిలిన మూడు జట్లు, లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ కూడా ప్లే ఆఫ్ రేసులో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో క్రికెట్ దిగ్గజాలు ప్లే ఆఫ్ రేస్‌లో ఏ ఏ జట్లు చేరుకునేఅవకాశాలు ఉన్నాయనేదానిపై తర్జన భర్జనలు పడుతున్నారు. ఈ ఏడు జట్లలో ఈసారి ప్లేఆఫ్స్‌లో ఆడే 4 జట్లను అంచనా వేస్తున్నారు. ఈ అంచనాల ప్రకారం ఈసారి గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్‌కు చేరుకోవడం ఖాయం. మంచి ప్రదర్శన ఇస్తున్న శుభ్‌మాన్ గిల్ జట్టు మిగతా అన్ని జట్లను అధిగమించి ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటుందని లెక్కలుకడుతున్నారు. అదేవిధంగా,అక్షర్ పటేల్ నేతృత్వంలోని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కూడాతదుపరిస్థాయికి చేరుకుంటుందని అభిప్రాయపడుతు న్నారు. ఇదే సమయంలో ఈసారి ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు బాగారాణించింది. అందువల్ల లీగ్ దశ ముగిసే సమయానికి ప్లే ఆఫ్స్‌కు కూడా చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక శ్రేయాస్ అయ్యర్ నాయకత్వంలోని పంజాబ్ కింగ్స్ జట్టు మంచి ప్రదర్శన చేస్తోంది. అందువల్ల, ఈసారి పంజాబ్‌ను ప్లే ఆఫ్ రౌండ్‌లో కూడా చూడవచ్చని స్పష్టం చేస్తున్నారు. అదేవిధంగా ముంబై ఇండియన్స్ కూడా నాల్గవ జట్టుగా ప్లే ఆఫ్ రౌండ్‌లో కనిపిస్తుంది. హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ జట్టు వరుసగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. అందువల్ల, మిగిలిన మ్యాచ్‌లలో మంచి ప్రదర్శనతో ముంబై ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. అయితే పాయింట్ల ఇంత వరకూ టాప్‌లో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ పరిస్థితి పట్టికలో రెండో స్థానంలోకి దిగజారింది. మిగిలిన జుట్లు పట్టుదలను ప్రదర్శించి పాయింట్ల పట్టికలో పై పైకి చేరుకుంటుండటంతో రాయల్ ఛాలెజర్స్ ప్లే ఆఫ్ రేస్‌లో ఎంత వరకూ నిలబడగలుగుతుందనేదానిపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి.

# మహిళల ట్రై సిరీస్ ఫైనల్‌కు భారత్

## దక్షిణాఫ్రికాపై 23 పరుగుల తేడాతో గెలుపు?



**న్యూఢిల్లీ:** వన్డే ట్రై సిరీస్లో భారత మహిళల జట్టు ఫైనల్ కు దూసుకెళ్లింది. ఈ సిరీస్‌లో మూడో విజయాన్ని అందుకొని ఫైనల్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకుంది. శ్రీలంక వేదికగా బుధవారం దక్షిణాఫ్రికా మహిళలతో హోరాహోరీగా సాగిన మ్యాచ్ లో 23 పరుగుల తేడాతో విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ జెమీమా రోడ్రిగ్స్ (101 బంతుల్లో 123 పరుగులు, 15 ఫోర్లు, సిక్సర్) మెరుపు సెంచరీకి తోడు బౌలర్లు సమిష్టిగా రాణించడంతో అలవోకంగా గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 337 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 314 పరుగులకు పరిమితమైంది. 338 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన సౌతాఫ్రికాకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. లారా గూడాల్ ను 4 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అమన్ జ్యోత్ కౌర్ ఔట్ చేసింది. ఈ దశలో బ్రిట్స్, స్మిత్ రెండో వికెట్ కు 63 పరుగులు జోడించి ఇన్నింగ్స్ ను చక్కదిద్దారు. ఇండియా విజయం ఖాయమన్న దశలో సఫారీ కెప్టెన్ చార్లీ ట్రయాన్ మెరుపులు మెరిపించి కౌర్ సేనను భయపెట్టింది. 43 బంతుల్లోనే 67 పరుగులు చేసి మ్యాచ్ చివరి వరకు పోరాడింది. అయితే కొట్టాల్సిన లక్ష్యం ఎక్కువగా ఉండడంతో విజయానికి 23 పరుగుల దూరంలో ఆగిపోయింది. అంతకు ముందు మొదట బ్యాటింగ్ చేసిన భారత మహిళలు 337 పరుగుల భారీ స్కోర్ చేశారు. ప్రారంభంలోనే రెండు వికెట్లు కోల్పోయినా స్మృతి మంధాన, హర్మన్ ప్రీత్ కౌర్ దూకుడుగా బ్యాటింగ్ చేశారు. స్మృతి హాఫ్ సెంచరీ ఔటైన తర్వాత రోడ్రిగ్స్, దీప్తి శర్మ (93) సౌతాఫ్రికా బౌలర్లను దంచి కొట్టారు. దీప్తి 7 పరుగులతో సెంచరీని కోల్పోయింది. ఐదో వికెట్ కు 122 పరుగులు జోడించి జట్టు స్కోర్ ను 337 పరుగులకు చేర్చించారు.

# ఖేలో ఇండియాలో.. మెరిసిన తెలంగాణ

## ఈతలో 3 బంగారు పతకాలు



న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025 స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ ఈతగాళ్ళు అద్భుతమైన ముద్ర వేశారు. వివిధ విభాగాలలో మూడు బంగారు పతకాలను సాధించారు. పోటీల రెండో రోజున తెలంగాణకు స్విమ్మింగ్‌లో మూడు స్వర్ణాలు సహా సైక్లింగ్‌లో కాంస్యం దక్కింది. బీహార్‌లోని గయా వేదికగా జరుగుతున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ ప్లేయర్లు తమ సత్తా చాటి పసిడి పతకాలతో అదరగొట్టారు. పురుషుల 400 మీటర్ల వ్యక్తిగత మెడ్లె ఈవెంట్‌లో రాష్ట్ర యువ స్విమ్మర్ వర్షిత్ ధూలిపూడి 4:38:39 సెకన్ల టైమింగ్‌తో స్వర్ణం కైవసం చేసుకున్నాడు. పురుషుల 100మీటర్ల బ్యాక్ స్ట్రోక్ ఈవెంట్‌లో మైలారి సుహాస్ ప్రీతమ్ 58.73 సెకన్ల టైమింగ్‌తో పసిడి దక్కించుకున్నాడు. ఇక మహిళల 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో సాగి శ్రీనిత్య 1:06:36 సెకన్ల టైమింగ్‌తో స్వర్ణం ఖాతాలో వేసుకుంది. 1కిలోమీటర్ ట్రాక్ సైక్లింగ్ ఈవెంట్‌లో సాయిచరణ్ యాదవ్ (1:09:56సెకన్ల టైమింగ్) మూడో స్థానంతో కాంస్యం కైవసం చేసుకున్నాడు. మొత్తంగా నాలుగు పతకాలతో తెలంగాణ ప్రస్తుతం నాలుగో స్థానంలో కొనసాగుతున్నది. ఇక రాజస్థాన్‌కు చెందిన మయాంక్ చౌదరి తన రెండవ బంగారు పతకాన్ని సాధించాడు. బాలుర 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో టైటిల్‌ను గెలుచుకున్నాడు. అంతకు ముందు రోజు అగ్రస్థానంలో నిలిచిన రాజస్థాన్ మిక్స్‌డ్ జట్టులో అతను కూడా ఉన్నాడు.
మయాంక్ 239.2 పాయింట్లు సాధించి చండీగఢ్‌కు చెందిన ధైర్య ప్రషార్ (235.3) కంటే సులభంగా గెలిచాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన యుగ్ ప్రతాప్ సింగ్ రాథోడ్ 214.8 స్కోరుతో కాంస్యం గెలుచుకున్నాడు. కాగా బాలికల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ల ఈవెంట్‌లో మహారాష్ట్రకు చెందిన ప్రాచి గైక్వాడ్ కర్ణాటకకు చెందిన తిలోత్తమ సేన్‌ను ఓడించింది. తన రెండవ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో పాల్గొన్న ప్రాచి, మునుపటి ఎడిషన్‌లో తాను కాంస్యం గెలిచిన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. తిలోత్తమ 455.6 పాయింట్లతో పోలిస్తే మహారాష్ట్ర అమ్మాయి 458.4 పాయింట్లు సాధించింది.

## బిడబ్ల్యుఎఫ్ ర్యాంకింగ్స్‌లో..

# సింధుకు 16వ స్థానం

### 10వ స్థానంలో నిలిచిన ట్రీసా-గాయత్రి

### పడిపోయిన లక్ష్యసేన్, సాత్విక్-చిరాగ్ జోడీ



**న్యూఢిల్లీ:** బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బిడబ్ల్యుఎఫ్) ర్యాంకింగ్స్‌లో భారత్ జోడీ సాత్విక్-చిరాగ్ 18వ స్థానానికి పడిపోయింది. అదే సమయంలో పివి సింధు 16వ స్థానానికి ఎగబాకింది. మహిళల డబుల్స్‌లో ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ స్విస్ ఓపెన్ తర్వాత ఆటకు దూరంగా ఉన్నప్పటికీ 10వ స్థానంలో నిలిచారు. గాయాల కారణంగా ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ తర్వాత ఆటకు దూరంగా ఉన్న సాత్విక్-సాయిరాజ్ రాంకిరెడ్డి మరియు చిరాగ్ శెట్టి తాజాగా విడుదల చేసిన బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ ర్యాంకింగ్స్‌లో పెద్ద దెబ్బ తిన్నారు. పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్‌లో మాజీ ప్రపంచ నంబర్ 1 సాత్విక్ చిరాగ్ 11వ స్థానం నుండి 18వ స్థానానికి పడిపోయాడు. ఇటీవల జరిగిన సుదిర్మాన్ కప్‌లో భారతదేశం తరపున నాకౌట్ దశకు చేరుకోలేకపోయిన ఏకైక పురుషుల జంట హరిహరన్ అంసకరుణన్ మరియు రూబన్ కుమార్ రెతినసబాపతి 41వ స్థానానికి చేరుకున్నారు. ఇక మహిళల సింగిల్స్‌లో, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత, మాజీ ప్రపంచ ఛాంపియన్ పివి సింధు 18వ స్థానం నుండి 16వ స్థానానికి ఎగబాకింది. 29 ఏళ్ల సింధు సుదిర్మాన్ కప్‌లో తన రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. మరోపక్క ఫామ్‌ను కనుగొనడంలో ఇబ్బంది పడుతోంది. ఇక ఇతర భారత్ క్రీడాకారులు మాల్వికా బన్సోద్ (23వ స్థానం), రక్షి త శ్రీ (41వ స్థానం), అనుపమ ఉపాధ్యాయ (42వ స్థానం) మరియు ఆకర్షి కశ్యప్ (47వ స్థానం) టాప్ 50లో ఉన్నారు. కాగా మహిళల డబుల్స్‌లో, ట్రీసా జాలీ మరియు గాయత్రి గోపీచంద్ స్విస్ ఓపెన్ తర్వాత ఆటకు దూరంగా ఉన్నప్పటికీ 10వ స్థానంలో నిలిచారు. పురుషుల సింగిల్స్‌లో, కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణ పతక విజేత లక్ష్య సేన్ 18వ స్థానం నుండి 19వ స్థానానికి పడిపోయాడు, ఆసియా క్రీడల కాంస్య పతక విజేత హెచ్‌ఎస్ ప్రణయ్ 30వ స్థానం నుండి 35వ స్థానానికి పడిపోయాడు. ప్రియషు రాజవత్ 36వ స్థానం నుండి 33వ స్థానానికి ఎగబాకాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత అగ్రశ్రేణి జోడీ ధ్రువ్ కపిల, తనీషా క్రాస్టో 18వ స్థానం నుంచి 19వ స్థానానికి పడిపోయారు.

# చెస్ ఛాంపియన్‌షిప్ బరిలో గ్రాండ్ మాస్టర్ నిహాల్



**న్యూఢిల్లీ:** యుఎఇలోని అల్ ఐన్‌లో జరిగే ఆసియా కాంటినెంటల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ నిహాల్ సరిన్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనున్నాడు. తొమ్మిది రౌండ్ల ఈవెంట్‌లో టాప్ సీడ్ అయిన ఫామ్‌లో ఉన్న సరిన్, ఈ ఏడాది అక్టోబర్‌లో న్యూఢిల్లీలో జరగనున్న తదుపరి ప్రపంచ చెస్ కప్‌లో బెర్తుతో పాటు, అగ్ర బహుమతి కోసం పోటీపడతాడు. తదుపరి ప్రపంచ చెస్ కప్ కోసం టాప్ 10 స్థానాలు రిజర్వ్ చేయబడిన ఈ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో 18 మంది భారత గ్రాండ్‌మాస్టర్లు పాల్గొంటారు. ఇటీవలే తాష్కెంట్ ఓపెన్ గెలిచిన సరిన్, ఇప్పుడు భారతదేశం నుండి తదుపరి 2700 ఇఎల్‌ఓ రేటింగ్ ప్లేయర్‌గా అవతరించడానికి సమీపానికి చేరుకున్నాడు. అతడు ప్రతిష్టాత్మక మార్కుకు కేవలం ఏడు పాయింట్ల దూరంలో ఉన్నాడు. ఇరాన్‌కు చెందిన అమీన్ తబతాబాయి, ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నోడిర్‌బెక్ యాకుబ్బోవ్ వంటి అనేక మంది ఆసియా దిగ్గజాలు ఉండటంతో ఈ ప్రయాణం ఆటుపోట్లుగా ఉడే అవకాశాలు ఉన్నాయి. ఇక భారత్‌కు చెందిన మరో నాల్గవ సీడ్ మురళీ కార్తికేయన్, లియోన్ ల్యూక్ మెండోంకా, ప్రస్తుత ప్రపంచ జూనియర్ ఛాంపియన్ వి. ప్రణవ్ పోడియం ఫినిషింగ్ కోసం ఇతర ప్రధాన పోటీదారులుగా ఉండే అవకాశం ఉంది.

# వాణిజ్యం

# 18 ఎయిర్‌పోర్టులు మూసివేత



**ముంబై, మే 7:** పహల్‌గామ్ ఉగ్ర దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్ ఉగ్ర స్థావరాలపై భారత ఆర్మీ విరుచుకుపడింది. పాకిస్థాన్‌లోని తొమ్మిది స్థావరాలపై మెరుపు దాడులు చేసింది భారత సైన్యం. అయితే అంతర్జాతీయ సరిహద్దుకు దగ్గర్లోని ఉగ్రవాదుల స్థావరాలను మాత్రమే భారత్ టార్గెట్ చేసింది. అంతర్జాతీయ సరిహద్దుకు 100కి.మీ దూరంలోని బహవల్‌పూర్‌లో ఉన్న జైష్ ఏ మొహమ్మద్ ప్రధాన కార్యాలయం మురిడ్కే, సాంబా ఎదురుగా సరిహద్దుకు 30 కి.మీ దూరంలో ఉన్న లష్కరే క్యాంప్‌పై దాడి చేసింది. అయితే ఆపరేషన్ సిందూర్‌లో 80 మందికి పైగా ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఆపరేషన్ సింధూర్ కింద భారతదేశం పాకిస్తాన్‌లోని జైష్‌ఎ మొహమ్మద్, లష్కరేఎతోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసు కుంది. ఆపరేషన్ సింధూర్‌తో అప్రమత్తమైన పాక్ సరి హద్దుల్లో కాల్పులకు పాల్పడింది. దీంతో అప్రమత్తమైన భారత ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేసింది. కేవలం శ్రీనగర్ మాత్రమే కాదు..సరిహద్దులకు సమీపంలో ఉన్న జమ్మూ, అమృత్సర్, లేహ్, చండీగఢ్, ధర్మశాల ఎయిర్‌పోర్టులను కూడా తాత్కాలికంగా మూసివేశారు. ఈ విమానాశ్రయాల ద్వారా వెళ్లే విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. పాకిస్తాన్‌పై భారతదేశం వైమానిక దాడి చేసిన నేపథ్యంలో ఎయిర్ ఇండియా తన ప్రయాణీకులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. పాకిస్తాన్ పిఓకె లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం దాడుల తర్వాత ఎయిర్ ఇండియా, ఇండిగో ఎయిర్‌లైన్స్, స్పైస్ జెట్ ప్రయాణీకులకు ముఖ్య ప్రకటన చేశాయి.. సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా ఎయిర్‌లైన్స్ ప్రయాణీకులు విమానాశ్రయానికి చేరుకోవటానికి ముందుగానే ఈ ప్రకటన గమనించాలని అభ్యర్థించింది. ఈ మేరకు బికనీర్, శ్రీనగర్, జమ్మూ, అమృత్సర్,లేహ్, చండీగఢ్, ధర్మశాల సహా అనేక నగరాలకు విమానాలు రద్దుచేసినట్టుగా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ప్రకటించారు.

# వివాదంలో యూనియన్ బ్యాంకు

**ముంబై, మే 7:** ప్రభుత్వ రంగ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా వివాదంలో చిక్కుకుంది. మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు కెవి సుబ్రమణియన్ రాసిన పుస్తకాన్ని 2,00,000 కాపీలను కొనుగోలు చేసేందుకు సుమారు రూ.7.25 కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఒక కథనం పేర్కొంది. వారం రోజుల క్రితమే భారత ప్రభుత్వం అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సుబ్రమణియన్‌ను అర్థాంతరంగా తొలగించిన విషయం విదితమే. అందుకు ప్రభుత్వం కారణాలను కూడా వివరించలేదు. సుబ్రమణియన్ పదవీకాలం ముగిసేందుకు ఇంకా ఆరు నెలలు ఉండగానే ఈ నిర్ణయం తీసుకుంది. ఇలాంటి సమయంలో యూనియన్ బ్యాంకు సుబ్రమణియన్ రాసిన పుస్తకం కొనుగోలు వ్యవహారం వివాదంగా మారింది. గతేడాది ఆగస్టులో కెవి సుబ్రమణియన్ 'ఇండియా@100' పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని కస్టమర్లు, స్థానిక పాఠశాలలు, కాలేజీలు, లైబ్రరీలకు పంపిణీ చేసేందుకు కొనుగోలుచేసింది.దీనికోసం 1,89,450 పేపర్‌బ్యాక్ కాపీలను రూ.350 ధరతో, 10,422 హార్డ్‌కవర్ కాపీలను రూ.597తో ఆర్డర్ చేసింది. దీని కోసం రూ.7.25 కోట్లు ఖర్చు చేసింది. అయితే ఏ ఎంగ్లీష్ పుస్తకమైనా 10వేల కాపీలు అమ్ముడు పోవడం అరుదు.

కానీ యూనియన్ బ్యాంకు ఏకంగా 2 లక్షల కాపీలను కొనడం, ఈ పుస్తకం విడుదలకు ముందే ప్రచురించిన రూపా పబ్లికేషన్స్‌కు 50శాతం మొత్తం బ్యాంకు చెల్లించడం వివాదంగా మారింది. యూనియన్ బ్యాంకుకు చెందిన 18 జోనల్ ఆఫీసుల నుంచి 10వేల చొప్పున కాపీలు ఆర్డర్ చేయడం అనేక సందేహాలను రేకెత్తిస్తోంది.

# ఇంట్రాడేలో సెన్సెక్స్, నిఫ్టీలు పైపైకి

**ముంబై, మే 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఓ వైపు పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరిట నిర్వహించిన దాడులు మన మార్కెట్లపై పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. భారత్ కేవలం ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకోవడంతో పాటు ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల్లో పాక్ ఈ సమస్యను మరింత జఠిలం చేయక పోవచ్చున్న అంచనాలు ఇందుకు తోడయ్యాయి. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, డాలర్ బలహీనడడం అమెరికా, చైనాలో వృద్ధి నెమ్మదించడం, క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం వంటివి మన మార్కెట్లకు పాజిటివ్ అంశాలుగా మారాయి. ఈ కారణంగానే భారత్ పాక్ ఉద్రిక్తతలు పెద్దగా ప్రభావం చూపలేదు. ఆరంభంలో ఓ నష్టాలు చవిచూసినప్పటికీ.. తర్వాత స్వల్ప శ్రేణిలో కదలాడిన చివరికి లాభాల్లో ముగిశాయి. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ దాడులకు పాల్పడిందన్న వార్తల నేపథ్యంలో సెన్సెక్స్ ఉదయం 79,948.80 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 80,844.63 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 105.71 పాయింట్ల నష్టంతో 80,746.78 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 34 పాయింట్ల లాభంతో 24,414.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 41 పైసలు క్షీణించి 84.81గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్, అదానీపోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఐటీసీ, రిలయన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు ధర 3,383 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



**పాక్ స్టాక్ మార్కెట్ కుదేల్:** మరోవైపు మన భద్రతా బలగాలు చేపట్టిన దాడుల కారణంగా పాక్ స్టాక్ మార్కెట్ కుదేలైంది. పాకిస్థాన్ స్టాక్ మార్కెట్ ఇండెక్స్ కరాచీ 100 ఆరంభంలో దాదాపు 6 శాతం నష్టంతో 6,272 పాయింట్లు పతనమైంది. తర్వాత కోలుకుంది. మన మార్కెట్లు ముగిసే సమయానికి 3470 పాయింట్ల నష్టంతో (3.09 శాతం) 110,063 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం భారత్ నుంచి ఎప్పుడైనా ప్రతిఘటన ఎదురుకావొచ్చన్న అంచనాలతో ఇప్పటికే ఆ సూచి దాదాపు 3.7 శాతం మేర నష్టపోయింది. తాజా దాడితో మరో మాస్టర్ స్ట్రోక్ తగిలింది.

# ప్రభుత్వ రుణం దిగిరావాలి..



**న్యూఢిల్లీ, మే 7:** పెరిగిన ప్రభుత్వ రుణం మోస్తరు స్థాయికి దిగిరావాల్సి ఉందని కేంద్ర ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అజయ్‌దత్ అన్నారు. తద్వారా వడ్డీ చెల్లింపులు తగ్గుతాయని, అప్పుడే రేటింగ్ అప్‌గ్రేడ్ అవుతుందన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. అనిశ్చితులు పెరిగిపోతున్న నేపథ్యంలో భారత్ ఏదో ఒక నిర్దిష్టమైన మార్గానికి పరిమితం కాకూడదన్నారు. 'మారుతున్న పరిణామాలకు మనం చురుగ్గా స్పందించాలి. నేడు భారత ఆర్థికవ్యవస్థ 4 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి సమీపించింది. మిగిలిన ప్రపంచవ్యాప్తంగా ఏం జరుగుతుంద న్నది తెలుసుకునేంత సామర్థ్యం మనకు ఉంది. ఈ దిశగా మనదైన మార్గాన్ని గుర్తించాలి' అని వివరించారు. ప్రభుత్వ రుణం ప్రస్తుత స్థాయి ల నుంచి కచ్చితంగా దిగిరావాలంటూ, అందుకు ద్రవ్య స్థిరీకరణను మార్గంగా పేర్కొన్నారు. దేశ జిడిపిలో పన్నుల వాటా దశాబ్దం క్రితం 16.5 శాతంగా ఉంటే, అది ప్రస్తుతం 18 శాతానికి చేరినట్లు అజయ్‌సేత్ తెలిపారు. ప్రస్తుత ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని చూస్తే, మరో 5-6యేళ్లలో 20 శాతానికి పన్నుల వాటా చేరుకోగలదన్నారు. వ్యయాల గురించి మాట్లాడుతూ, మూలధన వ్యయాలకు అనుకూలంగా తగిన సర్దుబాట్లు జరుగుతున్నట్లు చెప్పారు.

# ఐఫోన్లన్నీ ఇక భారత్‌లోనే తయారీ

**న్యూఢిల్లీ, మే 7:** ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌లో ఉత్పత్తి చేయడం ప్రతి కంపెనీకి ఆర్థికంగా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా చెప్పారు. తాము అమెరికాలో విక్రయించబోయే అధిక శాతం ఐఫోన్లు భారత్‌లో తయారైనవే ఉంటాయంటూ టెక్ దిగ్గజం ఆపిల్ ప్రకటించడం ఇందుకు నిదర్శనమని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో తమ మొబైల్ ఫోన్లు అన్నింటినీ భారత్‌లోనే తయారు చేయాలని, సోర్సింగ్ చేయాలని ఆపిల్ నిర్ణయించుకుంది. కాబట్టి భారత్‌లో ఇన్వెస్ట్ చేశారంటే విశ్వసనీయతను, సహజత్వాన్ని అఫోర్డబిలిటీని ఎంచుకున్నట్లే' అని భారత్ టెలికం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం దన్నుతో దేశీయంగా టెలికం పరికరాల మార్కెట్ అనేక రెట్లు వృద్ధి చెందిందని ఆయన తెలిపారు. రూ.4వేల కోట్ల పెట్టుబడులనేవి రూ.80వేల కోట్ల విక్రయాలకు, రూ.16వేల కోట్లు విలువ చేసే ఎగుమతులతో పాటు 25వేల ఉద్యోగాల కల్పనకు దోహదపడినట్లు సింధియా చెప్పారు. జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయించే మెజారిటీ ఐఫోన్లు భారత్‌లో తయారైనవే ఉంటాయని టెక్ దిగ్గజం ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ ఇదివరకే ప్రకటించారు. ఐప్యాడ్, మ్యాక్, ఆపిల్ వాచ్, ఎయిర్‌పాడ్స్ మొదలైనవి వియత్నాంలో తయారైనవి ఉంటాయని పేర్కొన్నారు. ఇతరత్రా దేశాల్లో విక్రయించే ఉత్పత్తులు మాత్రమే అత్యధికంగా చైనాలో తయారవుతాయని పేర్కొన్నారు. చైనా నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై అమెరికా భారీగా టారిఫ్‌లు ప్రకటించిన నేపథ్యంలో కుక్ వ్యాఖ్యలు ఇటీవల ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కొంత మినహాయింపులున్నా, వివిధ టారిఫ్‌లను కలిపితే చైనానుంచి ఎగుమతి చేసే తమఉత్పత్తులపై ఏకంగా 145 శాతం సుంకాలు వర్తిస్తాయని కుక్ తెలిపారు.



# ఆ పోస్టులు అస్సలు నమ్మవద్దు..

**న్యూఢిల్లీ, మే 7:** ఇటీవల సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. ఏటీఎంలో బ్యాంకు డెబిట్ కార్డును పెట్టే ముందు రద్దు చేయి బటన్‌ను రెండు సార్లు నొక్కితే మోసాల బారిన పడకుండా ఉండొచ్చని దాని సారాంశం. ఏటీఎంలో లావాదేవీలు నిర్వహించే ముందు మెషీన్‌లోని రద్దు చేయి అనే బటన్ రెండు సార్లు నొక్కితే మంచిదని ఇటీవల సోషల్ మీడియలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. అది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసినట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో చాలా మంది వినియోగదారులు దాన్ని నిజమనుకుంటున్నారు. ఏటీఎం వద్దకు వెళ్లినప్పుడు అలాగే చేస్తున్నారు. అసలు ఇది నిజమేనా అనే సందేహాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా పోస్టు నేపథ్యంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూర్ (పీఐబీ) రంగంలోకి దిగింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టును పరిశీలించింది. అనంతరం అది నకిలీ పోస్టుగా తేల్చింది. ఏటీఎం మెషీన్‌లో అలా చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని వెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆ పోస్టు చేయలేదని కూడా తేల్చి చెప్పింది. సైబర్‌నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఏటీఎంవద్ద అపరిచితులను నమ్మవద్దని హెచ్చరించింది. ఆధునిక కాలంలో పెరిగిన సాంకేతికతతో బ్యాంకు లావాదేవీలు చాలా సులువుగా జరుగుతున్నాయి. గతంలో డబ్బులను తీసుకోవాలంటే ఉదయాన్నే బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ లైన్‌లో నిలబడి మన వంతు వచ్చాక డబ్బులను తీసుకునేవాళ్లం. ఈ పని చేయడానికి దాదాపు ఒకపూట సమయం పట్టేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రతిఊరిలోనూ ఏటీఎంలువచ్చేశాయి. ఏ సమయంలోనైనా అక్కడకు వెళ్లి చాలా సులువుగా డబ్బులు తీసుకోవచ్చు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14